
నవనిధులు



మైథిలీ వెంకటేశ్వరరావు

నవనిధులు

మైథిలీ వెంకటేశ్వరరావు

ధర : 216/-

పేజ్ మేకింగ్ :
సరస్వతి గ్రాఫిక్స్
విజయవాడ

ప్రథమ ముద్రణ :
జనవరి 2016

ముద్రణ :
శ్రీలేఖ పవర్ ఆఫ్‌సెట్
విజయవాడ

ముఖచిత్రం :
రమణ

పబ్లిషర్స్ :
సరస్వతి పబ్లికేషన్
కాజా వెంకటేశ్వరరావు వీధి,
అరండల్ పేట, విజయవాడ - 2



ఈ శ్రీలక్ష్మీనవనిధుల గ్రంథం ఉండాల్సిన ప్రదేశాలు

- ★ ప్రతి గృహమునందూ.
- ★ భక్తుల వద్దా.
- ★ పూజాసామాగ్రి దుకాణాల్లోనూ.
- ★ ప్రతి గ్రంథాలయంలోనూ.
- ★ ఈ గ్రంథం మీ వద్ద ఉంటే మీ పెద్దవారు మీ పక్క నున్నట్లే. అనేక వందల సందేహాలకి, నిగూఢ మైన రహస్యాలను సహితం తెలియ చెప్పే సత్ గ్రంథం.
- ★ మీ ఆత్మీయులకీ, మీ ఎదుగుదలకీ, ఊతం ఇచ్చినవారికీ, మీకు అత్యంత ఇష్టమైనవారికీ ఇచ్చి ఆశీర్వాదాన్ని పొందండి.

నవనిధుల్లో పుణ్యం వల్ల కలిగేవి, శాంతం వల్ల కలిగేవి, ధర్మం వల్ల కలిగేవి

పద్మ నిధి

మహా పద్మనిది   నీల నిధి

నవనిధుల్లోని ఈ మూడు నిధులే సుఖాలు.. సౌఖ్యాలు... కీర్తి... ఆరోగ్యం.. పరమానందమును తన కుటుంబసభ్యులకి, తన రక్త సంబంధీకులకి, స్నేహితులకి ఇస్తాయి. రెండు చేతులతో దండం పెట్టాలనిపించే గౌరవాన్ని తెచ్చిపెడతాయి.

కష్టాలు, దుఃఖాలు, సమస్యలు, వ్యధలు, నష్టాలను తెచ్చే నిధులు....

కుంద నిది   శంఖ నిధి

ముకుందనిది   మిశ్ర నిధి

మకర నిధి   కచ్ఛప నిధి

అధర్మం.. అన్యాయం.. అక్రమం.. నీచం.. స్నేహంలో ద్రోహం.. నమ్మినవారిని మోసం చెయ్యటం వల్ల... అధిక వడ్డీల వల్ల వచ్చేవే పై నిధులు.

ఆ నిధులన్నీ వేశ్యల పాలు.. విలాసాల పాలు... వైద్యశాలల పాలు... అపాత్రుని పాలు. నిలువెత్తు సంపదలున్నా, అనుక్షణం వెలితి.. దిగులు.. నిరాశ... నిస్సహాయత.. తగాదాలు.. గొడవలు..

కోట్లు కరిగించినా పోని దరిద్రాలు. ఆ ఆరునిధులను వదిలించు కోవటమెలా.... అదే ఈ 'శ్రీ లక్ష్మీ నవనిధులు'.


శ్రీమహావిష్ణువు లక్ష్మీదేవికి చెప్పిన పురాణ ఇతిహాసాలలో ఉన్న
దివ్యరహస్యాలు. స్వయంగా వైకుంఠవాసుడు గరుత్మంతుడి ద్వారా
లోకానికి అందచేసిన అమృతరహస్యాలు.

(సుఖాలనీ, కీర్తినీ ఇచ్చే ధనం ఏది...!?
దుఃఖాలనీ, కష్టాలనీ, నష్టాలనీ ఇచ్చే ధనం ఏది...!??
శ్రీ మహావిష్ణువు గరుత్మంతునికి చెప్పిన దివ్య రహస్యాలు)



విషయానుక్రమణిక





సిద్ధ మంత్రం

"శ్రీరామ జయరామ జయజయ రామ"

13 అక్షరాల సిద్ధమంత్రం ఇది. రోజు 13 సార్లు జపిస్తే ఎంతటి కష్టమైనా తొలగిపోతుంది. నవ సిద్ధులు కలుగుతాయి. స్థిరత్వము, ధృడత్వము, ధైర్యం, ధనం కలుగుతాయి. శోకం సమసిపోతుంది. ఈ సిద్ధ మంత్రం పఠిస్తున్నంత సమయం ఆంజనేయుడు అక్కడే వుండి, తన్మయత్వంతో విని వాని సమస్యలు తీర్చి సుఖాలను కలిగిస్తాడు. ఈ మంత్ర జపమంటే ఆంజనేయస్వామి ఉపాసనే.

నవనిధుల్లో ఏవి మహాసుఖాలనిస్తాయి

శ్రీమహావిష్ణువు నవనిధుల గూర్చి చెప్పాడు. అందులో పద్మనిధి, మహాపద్మనిధి, నీలనిధి నవనిధులలోనివి. ఈ మూడు నిధులు గలవారికి సాత్వికుల లక్షణాలుంటాయి. అతిథులకూ, అభాగ్యులకూ, దైవ యజ్ఞ కార్యాల వంటి వాటికి తమ సంపదలను వారు ఖర్చు చేస్తుంటారు. అలాంటి మహానిధులను పొందిన వారి జన్మ ధన్యం. వారికీ, వారిని నమ్ముకున్న వారికీ మహాసౌఖ్యములు వరిస్తాయని అష్టాదశపురాణాల్లో నవనిధుల గురించి శ్రీమహావిష్ణువు గరుడునికి చెబుతూ ఆ మూడు నిధుల గూర్చి చెప్పాడు. అలాంటి వానికి మెడ మీద రేఖ లేదా కనుకొనల్లో ఎరుపు జీర గల స్త్రీ భార్య అవుతుంది. ఆ లక్షణాలు గల స్త్రీ ఉండెడి గృహం నిత్య మంగళదాయకమవుతుంది. ధనం ద్వారా నష్టం.. దుఃఖములను తెచ్చే మరో ఆరు నిధుల గురించి కూడా చెప్పాడు... అవి కుందనిధి, ముకుందనిధి, మకరనిధి, శంఖనిధి, మిశ్రనిధి, కచ్ఛపనిధి.

ఒక తరం వారికి మాత్రమే నిలచే సంపద కుందనిధి

కుంద అనగా నందనిధి అనే సంపద రాజస, తామసమనే గుణాల వల్ల కలుగుతుంది. అతికోపం, అతిశాంతం ద్వారా కూడా సంపదలు సంక్రమిస్తాయి కానీ సుఖాన్ని ఇవ్వవు. పొగిడి వినయంగా ఉండే వారిని మాత్రమే దగ్గరికి రానివ్వటం ఇంకా వీరికి అనేకమంది స్త్రీలతో సాంగత్యం వుంటుంది. శాశ్వత మిత్రులుండరు. నిన్న స్నేహం ఈ రోజు వుండదు. అలాంటి వారి వద్ద వున్న సంపద ముందు చెప్పిన కుంద సంపదై వుంటుంది. మనం చూస్తూ ఉంటాము... కొంత మందికి చాలా ధనం ఉంటుంది. వారికి సుఖం ఉండదు. అదే కుంద సంపద. నవనిధుల్లో రాకూడని సంపద. అది కేవలం ఈ తరం

వారికి మాత్రమే ఉపయోగపడుతుంది. సముద్రుడు చెప్పిన సాముద్రిక లక్షణమైన మీన రేఖ చేతిలో వున్నా అధిక సుఖ ధనవంతుడి లక్షణం వున్నా వ్యక్తిగత అలక్షణముల వల్ల సంపద నిలువదు. అలాంటి లక్షణాలు గలవార్ని చేసుకున్నందుకు ఆ స్త్రీ అనుభవించాల్సిందే. ఆ లక్షణాలు పోవటానికి నాగేంద్ర స్వామి ఆలయంలో నిద్రచెయ్యటం.. ఆ ఆలయంలో చాపలు దానం ఇవ్వటం ద్వారా దోషం సమసిపోతుంది. కుందనిధి సంపద పద్మనిధి సంపద అవుతుంది.

మూడు తరాల వరకు నిలచే సంపద నీలనిధి

సూత మహర్షి శౌనకాది మునులకు చెప్పిన దివ్య రహస్యమిది. మనుజుడు వృక్షాలను పెంచటం ద్వారా, పంచటం ద్వారా, చెరువులను నిర్మించటం ద్వారా, వారి వారి వృత్తుల ద్వారా సంపాయించిన ధనంతో పై దివ్య కార్యాలు చేస్తే అట్టివారి సంపద మూడు తరాల వరకూ వుంటుంది. శ్రీమహావిష్ణువు చెప్పిన నవనిధుల్లో మూడు తరాలకి నిలిచే నీలనిధి సంపద లక్షణాలు అవే. సాముద్రిక లక్షణాల్లో చెప్పినట్లుగా పులి లేదా సింహపు తొడలు గలవాడు మహాస్థిరసంపదవంతుడిగా వున్నట్టు అటువంటి లక్షణాలు గలవారి సంపద స్థిరంగా వుంటుంది. పైకార్యాలు చేస్తే సాముద్రిక శాస్త్రంలో చెప్పిన ఆ గీతలతో పనిలేకుండా కుబేరుణ్ని చేస్తుంది. ఏ దుష్టశక్తులూ ఆ సంపదలకీ, సుఖాలకీ భంగాలు కలిగించకుండా ఉండటానికి ప్రతి శుక్రవారం గుమ్మానికి అటూ ఇటూ ఆవనూనెతో దీపం వెలిగించాలి. అలా చేస్తే నీలనిధి మీ గృహమునందు సుశాశ్వతమవుతుంది.

తాతముత్తాతల సంపదలు కరిగిపోతున్నాయా...
ముకుందనిధి ముప్ప తిప్పలు పెడుతోందా...

మహా గర్వాది అధికార అహంకారాలతో వుండేవారికి వచ్చే ధనం, వచ్చిన ధనం తాత్కాలికం. ముకుంద నిధి అది. భోగాలూ, భాగ్యాలూ వానికీ, వాని వారికీ కొదవ వుండదు. అతని ధనమంతా పక్కనున్న వారికీ, వేశ్యలకీ పంచుతుంటాడు. అవి ముకుంద నిధి తాలూకు లక్షణాలు. ఆ లక్షణాలు గల వాని వద్ద ధనం ఎప్పుడు వుంటుందో, ఎప్పుడు పోతుందో చెప్పలేము. అలాంటి వార్ని నమ్ముకున్న వారి స్థితి కూడా అదే అని ఐశ్వర్యవంతుల గూర్చి చెబుతూ శ్రీమహావిష్ణువు ముకుంద నిధి లక్షణాలు గలవాని గురించి శెలవిచ్చాడు. ముకుంద నిధి లక్షణాలు గలవానికి సాముద్రిక శాస్త్రం ప్రకారం చేతిలో శంఖ, చక్ర, భద్ర, శిబిక, గజ, పద్మాకార చిహ్నాలున్నా ప్రయోజనం శూన్యం. తాతముత్తాతలు ఇచ్చిన ధనాన్ని పై విధంగా చేస్తున్న లక్షణాలు కానవస్తే గృహస్థురాలు ప్రతి శుక్రవారం పదకొండు తులసిమొక్కలను పదకొండుమందికి దేవాలయంలో పంచితే దోషాలు పోతాయి. ముకుంద నిధి మహాపద్మనిధిగా మారి ప్రశాంతతనూ, సుఖాలనూ ఇస్తుంది.

ధనముంటుంది ... కానీ అవసరానికి ఉపయోగపడదు. అదే మకరనిధి

సముద్రం మీద ప్రయాణం చేస్తున్నప్పుడు చుట్టూ నీరే. కానీ త్రాగటానికి ఎలా ఉపయోగడవో. పనికిరావో.. అలాగే తామసగుణాలతో మహాగొడవలతో, తగాదాలతో నిరంతం అనేకావేశకోపాలతో సంపాదించే ధనం కూడా అటువంటిదే. ఉదాహరణకి (అధిక వడ్డీలతో సంపాదించేది) వారికి మాత్రం పనికిరాదు. బాగా ధనవంతుడన్న పేరు మాత్రం ఉంటుంది. ధనం కూడా నిలిచే వుంటుంది. తింటానికి రాత వుండదు. దానికి కారణం గరుడుడు కశ్యపునికి చెప్పిన నవనిధుల్లో ఒకటైన మకరనిధి వల్ల. ధనం అనగా లక్ష్మి ఎప్పుడూ తనకై తాను చంచలవ్వదు. సంపాదించే పద్ధతిని బట్టి లక్ష్మిరావటం, పోవటం జరుగుతుంది. ఆ ధనం నవనిధుల్లో ఒకటిగా మారి సుఖాలని గానీ, శోకాన్ని గానీ ఇస్తుంది. తొడలపై ఎక్కువ రోమాలుంటే ధనం నిలవనట్టుగా పై లక్షణాలుంటే వారి ధనం కూడా నిలువదు. నిలిచినా మకరనిధిగా మారుతుంది.

మహాభోగాలని పొందకుండా చేసే శంఖనిధి, మిశ్రనిధి

శ్రీమహావిష్ణువు ఈశ్వర కుబేరాదులకు, గంధర్వ యక్షులకు భోగాలనిచ్చే, సంపదలనిచ్చే లక్షణాలు గలవాని గూర్చి చెబుతాడు. అంతా తానే.... తన భోగాలు, తన భాగ్యాలు, తన సుఖాలు, సంపాదించే ధనంలో తొంభై శాతం తనకే ఖర్చుపెట్టుకుంటాడు. దానికి కారణం స్వార్థం. తన సుఖమే చూసుకునే లక్షణాలు కలవాడవ్వటంతో తన దగ్గరికి వచ్చే ధనం శంఖనిధి అవుతుంది. ఆ శంఖనిధి లక్షణం ప్రకారం వాని ధనం వానికే. వాని భార్య, పిల్లలు ఏడ్వాల్సిందే. అట్టి వానికి ధనం, ఆరోగ్యం మితం మాత్రమే. అలాగే కొంతమంది మంచి పనులు చేస్తుంటారు. దానాలు చేస్తుంటారు. అందరితో సఖ్యతగా ఉంటారు. అన్నీ మంచి లక్షణాలే ఉంటాయి. ఉన్నట్లుండి అడ్డమైపోతుంటారు. ఇతనేనే ఇలా మాట్లాడుతుంది, చేస్తుందని ముక్కున వేలేసుకుంటారు. అటువంటి వారి వద్దకొచ్చే ధనం మిశ్రనిధి అవుతుంది. అంటే ప్రతి నిముషం వచ్చే ధనం వల్ల... అనగా ధర్మఅధర్మాల కారణంగానే. ధనాన్ని సంపాదించేదాన్ని బట్టి వచ్చే ధనానికి నవనిధుల్లో సుఖం, లేదా శోకం ఇచ్చే ధన లక్షణం వుంటుంది.

నిజమైన మైత్రి నీలనిధే

స్నేహం చెయ్యటం కాదు నిలబెట్టుకోవాలి. స్నేహంలో ధనమివ్వరాదు. జూదమాడరాదు. ఒకరి భార్యతో మరొకరి భార్యకి మిత పరిచయం మాత్రమే వుండాలి. చెట్ల పండ్లని కోసుకోవాలి గానీ చెట్టునే పెకిలించి తిందామన్న ఆలోచన గలవానితో స్నేహం చేయరాదు. ఎందుకంటే పెకిలించాలన్న ఆలోచన గలవానికి పెకిలించడానికి చెట్టుకీ, స్నేహానికీ పెద్ద తేడా వుండదు. ఒకరికి కీడు చేసేవాడు, అధర్మపరుడూ మీకూ కీడు చేస్తాడన్నది అక్షరసత్యం. అలాంటి వారితో స్నేహం చేసి స్నేహంలో మోసం ఉంది...

స్నేహితుడు మోసం చేశాడంటే తగదు. చెడు సావాసానికి శిక్ష అనుభవించాల్సిందే. మిత్రునికి ద్రోహం చేసిన వాడు భార్యాపిల్లలకి కూడా ద్రోహం చేస్తాడు. అధర్మంగా సంపాదించిన ధనాన్ని ఇవ్వటం ద్వారా. ఒక్కమాటలో చెప్పాలంటే మిత్రుడు శత్రువయ్యింది... నష్టపరిచింది మనమిచ్చిన చనువు వల్లనే. మంచి స్నేహం అనుభూతి ఎలా వుంటుందంటే అప్పుడే కాచిన నెయ్యి, ద్రాక్షపండ్లు, మంచి వయసులో వున్న స్త్రీని పొందితే కలిగే మహా ప్రాణశక్తి అనుభూతి కన్నా ఎక్కువే. అదే స్త్రీకి సాటి స్నేహితురాలు సాంగత్యంలో భర్త దగ్గర వున్న ధైర్యం, గౌరవం, ప్రేమ, భద్రత కలగలసి వుండేలా వుండాలి. అలాంటి స్నేహం దొరికిన వారికి, పొందిన వారు నవనిధుల్లో ముఖ్యమైన నీలనిధిని పొందినట్లే.

ఇలా చెయ్యటం వల్ల నవనిధుల్లోని చివరిదైన కచ్ఛప నిధి తొలగుతుంది

బాగా నీళ్ళని త్రాగటం, విపరీతంగా తినటం, ఉదయపు కార్యక్రమాన్ని తొందరగా పూర్తి చేయటం, పగలు నిద్ర, రాత్రి మెలుకువగా వుండటం. దరిద్రులతో గోష్ఠి, దరిద్రులతో అనగా సంపదలేని దరిద్రుడికన్నా అవలక్షణాలతో ఉన్న దరిద్రుడితో గోష్ఠి అత్యంత హానికరం. ఇందులో ఒక్కటి ఉన్నా చాలు మీ శరీరం రోగాలు పాలు అవ్వటానికి. నవనిధుల్లో సుఖాలనిచ్చే సంపదలున్నా, నవరత్నాల్లో మహాశక్తినీ, కోరికలనీ ఇచ్చే సంపదలు.. ఇంకా చెప్పాలంటే దుర్లభమైన రత్నం అనగా ఆకాశంలో వుండేది... ఇంద్రుని వజ్రాయుధ లక్షణాలు కల నిర్దుష్టమనే వజ్రం వున్నా ప్రయోజనం లేదు. ఉన్న ప్రతి నిముషం వెలితిగా, ఏదో పోయినట్టు అసలు ఆనందమనేదే తెలియకుండా వుండటం... నిర్లిప్తంగా వుండటం అంటే అన్నీ ఉన్నా ఏం సుఖమియ్యని నవనిధుల్లో ఒకటయిన కచ్ఛప నిధి వంటిదే. అలాంటి వారు ఉదయపు ఆహారాన్ని పూర్తిగా వదలి పాలనీ, ఏకపండునీ తీసుకుంటూ తొమ్మిది రోజుల పాటు నవగ్రహ ప్రదక్షిణలు చేస్తే కొన్నైనా కష్టాలు పోయి సుఖాలు వస్తాయి. అప్పుడు ఆ సుఖాలకి అర్థం తెలుస్తుంది.

అలా చెయ్యటం వల్ల గయలో క్షేత్రపాలకుడైన గరుత్మంతుడిని పూజిస్తే గ్రహదోషాలన్నీ పోయినట్టు నవగ్రహ దోషాలు, నవ అరిష్టాలు, నవ దిష్టిలు పోతాయి.

మహాకార్యసిద్ధీ, పద్మనిధి కోసం

భగవంతుని కోసం సమర్పించే జలం తీర్థమవుతుంది. తీర్థం స్వీకరించటం ద్వారా మనః శ్శాంతి, శక్తి, ఉత్సాహం కలుగుతాయి. అయితే ఆ జలం ఎలాంటి జలం అయి వుండాలి? సూర్యోదయం అవుతున్న సమయంలో సూర్యకిరణాలు నదీ, తాటకముల జలం మీద పడతాయి. శుచియై ఆ సమయంలో ఆ జలాన్ని పాత్రలో పట్టి స్వామికి అర్పించేదే పవిత్ర తీర్థమవుతుంది. అట్టి జలం తీర్థం కొరకు కావచ్చు, అభిషేకం కొరకు కావచ్చు.. ఉపయోగించటం వల్ల మహాకార్యసిద్ధి కలుగుతుంది. అట్టి జలాభిషేకానికీ, తీర్థానికీ గయలో వినాయకుణ్ని, శివుణ్ని పూజిస్తే విఘ్నాలు ఎలా తొలగిపోతాయో అలా విఘ్నాలు తొలగి పద్మనిధితో పాటు కార్యసిద్ధి కలుగుతుంది.



కష్టాల కుందనిధి, కచ్ఛప నిధులను పోగొట్టే ఐశ్వర్య స్నానం

సకల విజయాలకీ, విఘ్నాలకీ వినాయకుడే కారణం. వినాయకుని ప్రీతి కలగని వానికి శోకం, నిద్రలో చెడు స్వప్నాలు, అతి ఆందోళన, ఎదుటివారి నుంచి కష్టపెట్టే మాటలు వస్తుంటాయి. రావాల్సిన ధనం రాదు. ఇవ్వాల్సిన వారు ఊరుకోరు. సంతానానికి సంబంధాలు రావు. అలాంటి వారు పచ్చ ఆవాలను వేడి చేసి పొడి చేసి నేతితో శరీరంమంతా నలుగులా పెట్టుకోవాలి. తలకి కుంకుడుకాయ రసాన్ని పట్టించి పవిత్ర నదీ జలాన్ని గృహంలోని నీటిలో కలుపుకుని తలారా స్నానం చేయాలి. వినాయకుడి ఆలయంలో ప్రదక్షిణలు చేసి, గుంజీళ్ళు తీసి బియ్యంతో చేసిన నైవేద్యాన్ని స్వామికి నివేదించాలి. తర్వాత పదిమందికీ పంచితే వినాయకునికి ప్రసన్నత కలిగి శుభాలు చేకూరుతాయి. అలాగే ఆ సాయంత్రం వినాయకుడి తల్లి, తండ్రి గల శివాలయానికి వెళ్ళి దర్శించి ప్రార్థిస్తే సమస్యలు తీరిపోతాయి. అలాగే సుబ్రహ్మణ్యస్వామికి మంగళవారం గంధంతో అభిషేకం చేయించాలి. ఈ విధిని చెప్పింది యజ్ఞవల్క్య మహర్షి. ఈ విధంగా చేయటం వల్ల దోషాల నిధులు తొలగిపోతాయి.

నీల, పద్మనిధుల సంపదలు తుడిచిపెట్టుకు పోయే దోషం

అయాచితంగా వచ్చిన ధనం వల్ల సంపద పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుంది. కళ్ళు తెరిచేసరికి అంతా అయిపోతుంది. గయ క్షేత్రం గురించి అందరికీ తెలిసే వుంటుంది. గయ అనే రాక్షసుడు లోకాలని నాశనం చెయ్యటానికి పూనుకోగా శ్రీమహావిష్ణువు గదాధరుడై వచ్చి ఆ రాక్షసుడిని సంహరించాడు. అయితే గయాసురుని తపఃశ్శక్తి వల్ల ఆ ప్రాంతమంతా పవిత్రమై వుంది. మరింత పవిత్రం చేయటానికి అతని దేహంలోకి త్రిమూర్తులు ప్రవేశించి మరింత పవిత్రం చేశారు. గయుని దేహాన్ని పవిత్ర పుణ్యక్షేత్రంగా మార్చారు.

అనేక ఫలవృక్షాదులనీ, తియ్యటి నీటి గల బావులనూ, భక్ష్యభోజ్యాలనూ, ఫలాదులనూ ఇచ్చే ప్రకృతిని సృష్టించారు. చిన్న నీటి చెలియనుండి సముద్రాల దాకా వచ్చి ఆ పవిత్ర క్షేత్రం గయలో స్నానమాచరించి వెళ్ళసాగాయి. దాంతో దేనికీ కొదవన్నది లేకుండా పోయింది. దాంతో అక్కడి వారు పూర్తిగా బద్ధకస్థులయిపోయారు. సుఖాలనే పొందసాగారు. కర్తవ్యాలన్నింటినీ విస్మరించారు. దాంతో శ్రీమహావిష్ణువు కోపించి ఇక మీ వారికి సుఖాలుండవని శపించాడు. దాంతో వారు కాళ్ళా, వేళ్ళ పడి ప్రార్థించగా మీ కర్మలని మీరు చేయండి. రోజు వారి విద్యుత్ ధర్మాన్ని అనగా పనిని చేస్తేనే సుఖాలను పొందుతారు. అయాచితంగా వున్న దాన్ని, వచ్చిన దాన్ని అనుభవిస్తే ఇలాంటి కష్టాలే వస్తాయి. అప్పట్నించి వారు తమ విద్యుత్తు ధర్మాన్ని సక్రమంగా తగు సమయాల్లో చేస్తూ వారి కష్టాలని పోగొట్టుకున్నారు. కాన ఆయాచితంగా... ఆకస్మిక ధనం, తేలిక ధనం వచ్చింది కదా అని... జరుగుతుంది కదా అని మీ

విద్యుత్తు ధర్మాన్ని విస్మరిస్తే ఎప్పటికైనా గయలో వారికి వచ్చిన మహా తీవ్రమైన కష్టాలు తప్పవు. భగవంతుడు మహాకష్టాలను అనగా కచ్ఛపనిధి కష్టాలను పెట్టాలనుకున్నప్పుడు ఆయాచిత ధనాన్ని ఇస్తాడు. అప్పుడు ఏమరుపాటుగా లేకపోతే కష్టాలు తప్పవు. పూర్వమున్న మహా సంపదలు తుడిచి పెట్టుకుపోతాయి. అలా పాలమ్మిన చోట కట్టెలమ్మిన వారు, ఇబ్బందులు పడుతున్నవారు, ఆర్థిక శక్తి, సమయం చూసుకుని గయా క్షేత్రాన్ని దర్శించి తగు కర్మలు చేస్తే పూర్వ సంపదలు నీల, పద్మనిధులు వచ్చి చేరతాయి.

కుంద నిధి ఉంటే లక్ష్మీ పుత్రుడు కాదు

కబీరుదాసు రామకీర్తనలు పాడుకుంటూ దేశ సంచారం చేస్తున్నాడు.. ఒక ఊరిలో పెద్ద భవంతి. ఆ భవంతి పైన అన్నీ జెండాలే. కబీరుదాసుకి ఆయన పక్కనున్న వ్యక్తి చెప్పాడు.... 'ఆయనకి ముఖ్యమైన వారు ఎవరో చెప్పారుట... ఓ కోటి సంపాదించిన తర్వాత ఓ జెండా ఎగరెయ్యండి అని' . ఆయన ఆ అలవాటు ప్రకారంగా ఎగరవేయటం వల్ల భవంతి పైన అన్నీ జెండాలే. కబీరుదాసు చిరునవ్వుతో చిద్విలాసంగా పరికించి 'శ్రీరామ' అనుకుంటూ ముందుకు కదిలాడు.

తన భవంతి ముందుగా వెళ్తూ కబీరుదాసు ఆగకుండా వెళ్ళినందుకు ఆ భవంతి యజమానికి కోపం వచ్చి తన సేవకుల చేత రప్పించాడు. చూశారా.. ఎంత ధనం సంపాదించానో.. ఎక్కెడెక్కడ నాకేమీ ఉన్నాయో లెక్కకట్టటానికి రోజులు పడుతుందన్నాడు. దానికి కబీరుదాసు నవ్వి...."శ్రీమహావిష్ణువు లక్ష్మీదేవికి, గరుత్మంతునికీ చెప్పిన నవనిధుల్లోని మూడింటిలో ఒక్కటి కూడా నీ వద్ద లేదన్నాడు'.

దానికి ఆ భవంతి యజమానికి కోపం వచ్చింది... అవి ఏమిటో చెప్పమన్నాడు. కబీరుదాసు శాంతంగా తన కంబళి కుట్టుకునే సూది ఇచ్చి.... 'మళ్ళీ వస్తాను.. వచ్చినప్పుడు ఆ సూది ఇవ్వు అప్పుడు చెబుతా'నన్నాడు. కొన్ని నెలల తర్వాత కబీరుదాసు వచ్చాడు. యజమాని కోసం సేవకులను అడిగాడు. చాలా సేపు కూర్చోపెట్టి ఎప్పటికో ఆయన వద్దకు తీసుకెళ్ళారు.

యజమాని మంచం మీద చీకటి గదిలో అనారోగ్యంతో పడి వున్నాడు. చూడగానే నమస్కరించటానికి కూడా నోరు రాలేదు. 'నా సూది ఏదన్నాడు...' కబీరుదాసు. దానికి యజమాని ముక్కుతూ మూలుగుతూ ఎన్నోసార్లు అయినవాళ్ళకీ, పనివాళ్ళకీ చెప్పాడు... కబీరుకి సూది తెచ్చి ఇమ్మని.. ఎవ్వరూ వినలేదు. యజమాని కళ్ళమ్మట నీళ్ళు పెట్టుకున్నాడు. అప్పుడు కబీరు... "ఏవి నాయనా నీ నిధులు... ఎంత ధనమున్నా కారు చీకటిలో... కుక్కి మంచంలో ఉన్న నిన్ను పలకరించే దిక్కు లేదు... తీసుకున్న సూది తిరిగి ఇవ్వలేకపోయావు. ఒంట్లో ఓపిక అయిపోగానే అందరికీ నువ్వు చేసిన పనులు గుర్తుకు వచ్చాయి.

దానికి ఫలితమే ఈ స్థితి. కనీసం నీవు సంపాదించిన ధనం వల్ల పొందిన ఈ నలిగిన దుస్తులను కూడా నీవు తీసుకెళ్ళలేవు. ధనమున్నప్పుడు ధర్మం ఉండాలి.. అహం పనికి రాదు. భార్యనీ, బిడ్డలనీ,

సేవకులనీ, తత్ సంబంధీకులనీ ప్రేమించి గౌరవించాలి. మిత్రులని ఆదుకోవాలి. నీవు ఎవరి వల్ల ధనం సంపాదించావో వారందరినీ చూడాలి.. అప్పుడే కీర్తి, సుఖం... ధనం..... పోయేటప్పుడు నీ వెంట వచ్చేది ధనం కాదు... కీర్తి, మంచితనం, నీవు చేసుకున్న పుణ్యం. అది తెలుసుకుంటే అప్పుడూ, ఇప్పుడూ, ఆపైనా సుఖం ముంటుంది' అన్నాడు. కాన ధనం ఉన్నంత మాత్రాన లక్ష్మీపుత్రుడు కాదు. వయసులో ధన అహం వుంటే అధర్మ సంపాదన వుంటే.. పొందితే అది వృద్ధాప్యంలో మహాశాపంగా కష్టాలని తెచ్చే మిశ్ర నిధిగా మారి తీరుతుంది.

దురదృష్టమని నిరుత్సాహపడద్దు.... నీలనిధి ముందుంది

నాకు తెలిసిన వారి అమ్మాయి క్యాంపస్‌లో అందరికీ ఉద్యోగాలొచ్చాయి. అమ్మాయి బ్యాచ్‌లో తనొక్కదానికే రాలేదు. దాంతో బాగా డిప్రెషన్‌లోకి వెళ్ళింది. నేను ఒక్కటే చెప్పాను. చాలా చిన్న గాథ. శ్రీరామాయణం చదవమన్నాను. సముద్రంలో వారధి నిర్మిస్తున్నారు. అంతా తలో బండరాయి మీద 'రామ' అని రాసి వేయసాగారు. లంకా నగరం ఒడ్డు సమీపించింది. వారధి పూర్తయ్యింది. కానీ ఒక్క వానరం చేతిలో రాయి మిగిలిపోయింది. దాని అవసరం లేదని చెప్పారు. దాంతో ఆ రాయి మహా దుః ఖానికి లోనయ్యింది. ఎన్నో లక్షల రాళ్ళకి దక్కిన అదృష్టం తనకి మాత్రం దక్కలేదు. అదీ తనకొక్కదానికే. శ్రీరాముడు దానితో ప్రేమగా చెప్పాడు. దిగులు పడకు.. ద్వాపర యుగంలో గోవర్ధన గిరిగా పుడతావు. నా చేతి వేలి మీద ఏడు రోజులు వుంటావు అని– అవి సత్య ద్వాపర యుగాలు కాబట్టి ఆలస్యమయింది. కానీ ఇది కలకాలం. ఏదైనా వేగంగానే జరుగుతుంది. అంతెందుకు మీకు రాలేదు. అంతకు మించినది మీకు రాసి పెట్టి ఉన్నాడేమో? కాన అవకాశం అయిపోతే అంతకు మించింది మీకోసం ఎదురు చూస్తుండి ఉంటుంది అని అలోచించండి. నిరుత్సాహం ఎప్పుడూ అధోగతే. ఉత్సాహం... నమ్మకం క్షణంలో పోయే వాడ్ని కూడా బ్రతికిస్తుంది.

పక్షపాతం ఎక్కడ చూపించాలో అక్కడ చూపించాలి లేదంటే శంఖ నిధే

అత్తాకోడళ్ళందరికీ తెలిసిన చిన్న పిట్ట కథ వుంది. ధాన్యం విసిరేపని, ఒడ్లు దంచే పనులు చేయాల్సి వుంటే అత్తగారు కూతురి మీద ప్రేమతో కూర్చుని విసిరే ధాన్యం పని అప్పచెప్పి, కోడలి మీద కోపంతో ఒడ్లు దంచేపనిని అప్పచెప్పింది. కూర్చుని చేసే పని కావటంతో ఒళ్ళు ఎక్కువై ఎంత కాలమైనా కూతురికి పెళ్ళి కుదరటం లేదు. కోడలేమో ఛెంగు ఛెంగుమంటూ మొగుడితో షికార్లు చేస్తోంది.. రెండు బాధలు. ఒకటి కూతురి దుఃఖం.. రెండోది కోడలు కొడుకుతో సుఖపడటం. ఆ బాధ వ్యధగా మారి కచ్ఛపనిధి తాలూకు అనారోగ్యం కలిగింది.

చాలా రోజుల తర్వాత కోడలు చెప్పింది.. నీ అతి ప్రేమ వల్ల కూతురు ఎక్కడ కందిపోతుందోనని కూర్చునే పనిని చెప్పబట్టే ఒళ్ళు పెరిగి లావుగా తయారయ్యింది. ఒడ్లు దంచటం వల్ల నేను చక్కగా అందంగా తయారయ్యాను. ఇకనైనా పక్షపాతం మానుకోండి. లేకపోతే అది పక్షవాతంలా నిస్తేజం చేస్తుంది.

దేవదానవ క్షీరసాగర మధనంలో అమృతం ఉద్భవించింది. శ్రీమహావిష్ణువు మోహినీ రూపంలో వ్యవహరించి దేవతలకు అమృతాన్ని అందించాడు. అది పక్షపాతమే అయినా అది ధర్మం కోసం. అమాయకులైన, ధర్మపరులైన దేవతలనెందరినో రాక్షసుల బారి నుండి కాపాడటానికి చేసిన చర్య అది. పక్షపాతాన్ని ధర్మం కోసం చూపించండి. లేదంటే నష్టపోయేది మనమే.

పురాణాలను దూషిస్తే మకరనిధే

కొంతమంది నోటి నుంచి ఈ మాట వింటుంటాము... అమ్మ నాన్నలు చిన్నతనం నుంచి శ్రీరామాయణ భారత భాగవతాలను నూరిపోసేది మన మంచికే. మన ఉన్నతికే. ఓ పెద్దాయన రామాయణం చదువుతున్నాడు.. పక్కనున్న ఆయన 'దేనికండి.. ఎన్నిసార్లు చదివినా దశరథుడు పుత్రకామేష్టి యాగం చెయ్యటం, రాముడు అడవులకు వెళ్ళడం, సీతమ్మను రావణాసురుడు తీసుకెళ్ళడం, రామరావణ యుద్ధం.. అయోధ్య తిరిగి వచ్చి పట్టాభిషేకం.. అంతేగా' అన్నాడు.

దానికి ఆయన నవ్వి ఊరుకున్నాడు... ఇంతలో వెళ్ళాల్సిన రైలు వచ్చింది. అది ఎక్కువ సేపు అక్కడ ఆగదు కాబట్టి గబగబ సర్దుకుని రామాయణం చదువుతున్న ఆయనకన్నా ముందుగా ఎక్కేశాడు. రైలు కదలటానికి కూత వేసింది. అతను హఠాత్తుగా కంగారుపడ్డాడు. ఏమయిందని అడిగితే 'నా భార్య... నా భార్య...' అన్నాడు. పెద్దాయన ఆయన భుజం తట్టి 'అందుకే నాయనా.. పురాణాలు చదవమని చెప్పేది. రామాయణం చదివితే గంగానది దాటేటప్పుడు గుహుడు ఏర్పరచిన పడవలోకి భార్యని ముందు ఎక్కించి ఆ తర్వాత శ్రీరాముడు లక్ష్మణ సమేతంగా ఎక్కాడు. ఆ పురాణాలు చదివి ఉంటే భార్యని ముందు ఎక్కించి ఆ తర్వాత నువ్వు ఎక్కాలనే ఇంగితం తెలిసుండేది.' ఆయన మాటలకు విసుక్కుంటూ భార్య కోసం చూస్తే ఆమె పక్క పెట్టెలో ఉండటం గమనించి తేలిగ్గా ఊపిరి పీల్చుకుని 'ఏం మీ రామాయణం చదవకపోతే ఏమయ్యింది. నా భార్య పక్క పెట్టెలోనే ఎక్కింది' అన్నాడు. దానికి పెద్దాయన ఏం మాట్లాడలేదు. చాలా దూరం ప్రయాణించాక ఓ మజిలీలో దిగాల్సి వచ్చింది. ఈలోగా రైలు కదిలింది. మళ్ళీ తోపులాట. పెద్దాయన చూస్తూనే వున్నాడు. ఈసారి అతను భార్యని ముందు వెళ్ళి ఎక్కమన్నాడు.

ఆమె ఈ తోపులాటలో ఎక్కలేక అవస్థపడి నలిగిపోయింది. పెద్దాయ గట్టిగా అరిచాడు... నువ్వు ఎక్కుతూ ఆమెని ఎక్కించమని. దాంతో ఎలాగోలా జనాన్ని అదుపు చేసి భార్యని వెనకగా ఉంచుకుని

ఎక్కాడు. ఎక్కాక 'స్వామీ.. ఇందాక ముందు ఎక్కించమన్నారు. ఇప్పుడేమో ఇలా..' అని తన అనుమానాన్ని వ్యక్తపరిచాడు. ఆయన సన్నగా నవ్వి... 'నాయనా శ్రీమహాభారతం చదివితే పాండవులు వనవాసమప్పుడు అడ్డు వచ్చిన కంపలనీ, పొరలనీ చీల్చి దారి చేసి తాముముందు నడుస్తూ భార్యని తమ వెనుక ఉంచి భార్యకి ఎటువంటి బాధ తెలియనీయకుడా గమ్యానికి చేర్చారు.'

అంతట అతడు... 'మరి శ్రీభాగవతంలో ఏముందో చెప్పండి...' అని అడిగాడు. దానికి ఆయన శాంతంగా 'శ్రీభాగవతం చదివితే ఏది ఎప్పుడు చెయ్యాలో, ఎలా చెయ్యాలో తెలుస్తుంది నాయనా... ధనం సంగతి అటుంచి మకరనిధి తొలిగి భార్యాభర్తలు మధ్య అవగాహన పెరుగుతుంది' అన్నాడు.

దాంతో ఆ భార్యభర్తలిద్దరూ మనఃస్ఫూర్తిగా ఆయనకి దండం పెట్టారు.

రెండు ఏనుగుల మధ్య తలపెట్టద్దు నీలనిధి మీ స్వంతమవుతుంది

ధనం.. స్త్రీ.. ఈ రెండు విషయాల్లో ఎంత ప్రాణమిత్రుల మధ్యనైనా, ఎంత రక్తసంబంధీకుల మధ్యనైనా గొడవలొస్తాయి. అంత పెద్ద కురుక్షేత్రం జరిగినా మిగిలింది కౌరవపక్షంలో వికర్ణుడు. కారణం అధర్మాన్ని ప్రోత్సహించలేదు. దూరంగా ఉన్నాడు.. కాన చెడ్డవారితో తిరగద్దు. తిరగాల్సిన పరిస్థితి వస్తే వారి స్వభావాలనీ, ప్రవర్తననీ అలవర్చుకోవద్దు. అలా అలవర్చుకుంటే పోయేది మీ సర్వనిధులే. అప్పుడే ధర్మహాని జరుగుతుంది. అధర్మం చెలరేగుతుంది. అధర్మం వైపు వున్నా దూరంగా ఉండాలి. అప్పుడే వికర్ణుడిలా సుఖాలనిచ్చే నీలనిధి అందుతుంది.

మహాదానాలు చేసినా మహాపద్మనిధి ఫలం రాదు

దానం, యజ్ఞం, యాగం, క్రతువూ... ఏం చేసినా పుణ్యం కోసమే. పుణ్యమంటే ధనం... కీర్తి, సుఖం.. వైభోగం. కొంతమందికి ఎన్ని దానాలు చేసినా సుఖముండదు. ఏదో ఒక సమస్య. ఏదీ కలిసి రాదు. పూర్వము ఓ మహారాణి నవనిధులతో మహా తేజస్సుతో వెలిగిపోతుండేది. నవనిధుల్లో ఏది వుండాలో, ఏది ఉండకూడదో అమె వద్ద ఉండేవి. దాంతో ఆమె ఆనందానికి అంతే లేకుండాపోయింది. మళ్ళీ జన్మ ఎత్తింది. ఈసారి భయంకరమైన దారిద్ర్యం. తిండి కోసం ఏదైనా సరే అంగీకరించేది. పూర్వజన్మ సుకృతం వల్ల ఆమెని ఓ స్వామీజీ కలిశాడు. 'ఏంటి స్వామీ నాకీ భీకర దరిద్రమని' అడిగింది. స్వామి నవ్వి 'తల్లీ.. పూర్వ జన్మలో నీవు తోటకూర కాడలు దానాలు చేశావు అందుకే....' అన్నాడు. 'అదేంటి స్వామి' అని ప్రశ్నించగా... 'పూర్వ జన్మకు ముందు నీవు ఓ పేదదానివి. భర్త తెచ్చిన నాలుగు తోటకూరల్లో ఓ తోటకూర కాడని దానం చేశావు. ఆ దానం వల్ల పోయిన జన్మలో మహారాణివయ్యావు. ఆ మహా వైభోగానికి కారణమేంటని అడిగి ఓ మహాత్ముని వల్ల తోటకూర కాడ దానం గూర్చి తెలుసుకున్నావు. దాంతో నీవు నీ రాజ్యంలో ప్రతి పంట తోటకూర వెయ్యాలని ఆజ్ఞాపించావు. దానాలు,

ధర్మాలు అన్నీ తోటకూరకాడలతోనే. చివరకు గతించి ఈ జన్మ ఎత్తావు. దాంతో ఆమె అర్థం కాక తెల్లపోయింది. మంచిదేగా స్వామీ నేనే చేసింది.. అని అడగగగా ఆయన నవ్వి 'తల్లీ.. తోటకూర దానం మంచిదే.. కానీ పండగ రోజు, పబ్బం రోజు తోటకూర తీసుకెళ్ళి కనిపించిన ఆవుకల్లా మీలాంటి వారంతా పెడితే పాపం కాక పుణ్యం వస్తుందా...? ఏం మిగతా రోజుల్లో ఆవుకి, విప్రులకి దానం ఇవ్వకూడదా? అందరూ ఒకేసారి ఇస్తే ఆ జీవుల పరిస్థితి ఏంటి?

వాటి బాధేంటి? కాన దానం మీకోసమే కాదు.. అవతల వారి కోసం కూడా చెయ్యాలి. అదే పుణ్యం... పరమార్థం. కాన పండగలు పబ్బాలకి ఒకే రోజు అంతా దానం చెయ్యటం కన్నా మామూలు రోజులో కూడా ఆకలినీ, అవసరాన్నీ గుర్తించి చేస్తే పుణ్యం. నవనిధుల్లో ముఖ్యమైనవి లభించే ప్రాప్తం కలుగుతుంది. ఆ జన్మలో నీకుటుంబం కోసం ఉంచుకున్న నాలుగు తోటకూర కాడల్లోంచి దానం చేశావు. విప్రుడి ఆకలిని తీర్చావు. దాని ఫలం వల్లే రాణివై గతజన్మ పుణ్యం తెలుసుకుని తోటకూర కాడలని ప్రజల మీద కుక్కావు. అది పాపం. దాని పాపమే ఇది... కాన పండగలకీ, పబ్బాలకీ మాత్రమే కాదు దానాలు.. ధర్మాలు.

సకల పూజల్లో పసుపు గణపతిని చేసి పూజించేది...... పద్మనిధి కోసమే

త్రిపురాసులనే రాక్షసులు మూడు నగరాలను నిర్మించుకుని లోకాలను పీడించేవారు. వాళ్ళ సంహారార్థం ఆ నగరాలను కదలనీయకుండా పట్టుకోమని ఈశ్వరుడు నందీశ్వరునికి చెప్పాడు. త్రిపురాసుర సంహార సమయంలో ఈశ్వరుని ప్రతాపానికి ఆ నగరాలు అల్లల్లాడిపోయాయి. ఆ సమయంలో నందికొమ్ము ఒకటి విరిగిపోయింది. నందీశ్వరుడు బాధపడుతుంటే వినాయకుడు వెళ్ళి నందికి కొమ్ము తెచ్చి ఇచ్చాడు. అప్పుడు పరమేశ్వరుడు నందిని లాలించి ఏ పూజ చేసినా, ఏ యాగాలు చేసినా, ఏ శుభకార్యం చేసినా ముందుగా నీ కొమ్ముపడిన చోట ఉద్భవించిన పసుపు కొమ్ముని చూర్ణం చేసి పసుపు వినాయకుడ్ని చేసి ఆపై పూజిస్తారని వరం ఇచ్చాడు. అందుకే వివాహమప్పుడు భర్తతో మహాపద్మనిధిని అనుభవించటం కోసం, పంచుకోవటం కోసం పసుపు గణపతిని పూజిస్తారు.

ఏ కార్యం చేసినా పద్మనిధి కలిసిరాకపోతుంటే

దేవాలయంలోని ఇష్టదైవానికి మిరియాలు వేసిన పొంగలిని సమర్పించాలి. దేవాలయంలోని వారిచేత చేయించి నైవేద్యంగా స్వామికి సమర్పించి ప్రసాదంగా పంచితే కార్యం కలిసి వస్తుంది. భవిష్యోత్తర పురాణానికి వెళితే శీల అనే పుణ్యవతి ఎంత కష్టం చేసినా ఆమెకి కార్యములు కలిసి రాకపోతుంటే

గౌతముడను మహర్షిని వేడుకున్నది. ఆయన చెప్పిన విధంగా ఎనిమిది శనివారాలు ఇష్టదైవమైన విష్ణు ఆలయంలో మిరియాలతో చేసిన పొంగలిని సమర్పించి, పలువురికీ ప్రసాదంగా పంచి కార్యసిద్ధిని పొందింది. దాంతో పద్మనిధిని పొంది గృహంలో శుభకార్యం జరిగింది.


రహస్యాలు చెప్పకూడదు.... మకరనిధే అందుతుంది

తప్పులు చేయటం మానవ సహజం. సరిదిద్దుకోవాల్సినది కూడా మనమే. ఓసారి శ్రీమహావిష్ణువుని నారదుడు అడిగాడు. 'ఇన్ని కోట్లమందికి ఆహారం అందిస్తున్నావు. ఆయుష్షును పెంచుతున్నావు. నీవు గొప్ప వాడివి' అన్నాడు. దానికి శ్రీమహావిష్ణువు "నారదా... ఆయుష్షు ఎవ్వరికీ ఇంత అని వుండదు. బ్రహ్మదేవుడు ఇచ్చేది శ్వాసలు.. ఆవేశంతో, స్వార్థంతో, ఈర్ష్యతో తనకితానే శ్వాసలను విపరీతంగా వాడేసుకుని ఆయుష్షును తగ్గించుకుంటున్నాడు. కోపంతో, స్వార్థంతో, మోసంతో ఉన్నప్పుడు శ్వాసలు ఎక్కువ ఖర్చు అవుతాయి. ఇక ఆహారమంటావా? అదిచ్చేది ఈశ్వరుడు" అన్నాడు. "అయితే స్వామీ.. అదిగో భూలోకం.. ఆ రైతున్నాడు. వానికి ఆహారం జీవితాంతం ఎలా వస్తుందని బ్రహ్మ రాశారు.. ఈశ్వరుడు ఇస్తున్నాడు" అని అడిగాడు.

దానికి శ్రీమహావిష్ణువు "అదిగో ఎడ్లబండి వుందిగా అదే వాని కుటుంబానికి జీవితాంతం ఆహారం" అన్నాడు. నారదుడు నమస్కరించి భూలోకానికి వెళ్ళి రైతు చేత ఎడ్లనీ, బండినీ అమ్మించాడు. బ్రహ్మరాత, ఈశ్వరుని ప్రసాదం, శ్రీమహావిష్ణువు వాక్కు ఏమవుతుందో చూద్దామనుకున్నాడు. శ్రీమహావిష్ణువు సహితం 'అరే ఎంతపనయ్యింది. తొందరపడి రహస్యం చెప్పినందుకు నాకు తప్పవు కదా మకరనిధి తిప్పలని' అనుకుని మారువేషంలో భూలోకానికి వచ్చి వారికి ఇంకో ఎడ్లబండి వచ్చేలా చేశాడు. కాన కొన్ని రహస్యాలు మనం చెప్పటం వల్ల సమస్యలను మనమే కొని తెచ్చుకుంటాము. అలా కొని తెచ్చుకున్న సమస్యలు పోవటానికి లవంగం, పటికబెల్లం ముక్క, యాలకలు.. ఈ మూడింటిని ఈశ్వరునికి గృహంలో నైవద్యంగా పెట్టి తీసుకుంటే సమస్యలు స్థిమితపడతాయి. ఇలా నాలుగు సోమవారములు చెయ్యాలి. ఆ సోమవారాలు శివాలయానికి కూడా వెళ్ళి స్వామి దర్శనం చేసుకోవాలి.

కుంకుమ పూజ సౌభాగ్య నిధి ప్రదాయిని

శ్రీచక్రానికి కుంకుమపూజ చేయటం ద్వారా, ధరించటం ద్వారా సకల దరిద్రాలు పోతాయి. అందుకే మన పెద్దలు కుంకుమ ధరించమని చెప్పేది. శ్రీశైలము వంటి దివ్యధామం వెళ్ళినప్పుడు భ్రమరాంబికకు శ్రీచక్ర కుంకుమార్చన చేయించటం ద్వారా సకల అరిష్టాలు తొలగిపోతాయి. భ్రమరాంబికను దర్శించిన తరువాత గుడివెనుక శివలింగం వద్ద చెవి ఆన్చి చూడండి. భ్రమరీ శబ్దం విన్పిస్తుంది. శరరీంలోని అన్ని దోషాలు పోతాయి.



శాస్త్రాలను కించపరచవద్దు... కుందనిధి వచ్చి చేరుతుంది

జ్యోతిష్య శాస్త్ర మహాపండితుడు మిహిరుడు. రాజుకి పందితో ప్రమాదం వుండటం వల్ల తన రాజును వేటకు వెళ్లవద్దనీ, ప్రమాదం కలుగుతుందనీ చెప్పాడు. మీరెంత? మీ జ్యోతిష్యమెంత? అని రాజు వానిని తూలనాడి వేటకు వెళ్ళాడు. వరాహ దాడితో విగతుడవుతాడు రాజు. అంత గొప్పది శాస్త్రం. దాన్ని గూర్చి చులకనగా మాట్లాడితే మహాగండం వస్తుంది. దాని వల్లే ... ఆ శాస్త్ర పరిజ్ఞానం వల్లే మిహిరుడు వరాహమిహిరుడయ్యాడు. కాబట్టి శాస్త్ర దూషణ, మహాత్ముల గూర్చిన దూషణ మహా గండాలని తెచ్చి పెడుతుంది. అలాగే కొంతమంది భగవంతుని బొమ్మలతో ఉంగరాలు మొదలగు ఆభరణాలని చేయించుకుంటారు. గుడి కనపడగానే ఉంగరం పెదాల వద్దకు తెచ్చి ఆనిచ్చి ధ్యానిస్తుంటారు. అది మహా దోషం. భగవంతుని రూపాన్ని ఎంగిలి చేసినట్టే. భగవత్ దోషమవుతుంది ఆ చర్య. దాని వల్ల కష్టాలని తెచ్చే మకరనిధి వస్తుంది.

కచ్ఛప, మకర, కుంద నిధులని మహాపద్మనిధిగా మార్చండి

లక్ష్మి అంటే అందురూ ధనమనుకుంటారు. లక్ష్మి అంటే పరమానందం. ఒకరి దగ్గర ధనం వుంటుంది. తింటానికి అక్కరకు రాదు. అపారమైన నగలు కానీ అడ్డంగా పెరిగిపోయి పెట్టుకున్న నగలని చూస్తే చికాకనిపిస్తుంది. మరొకరి దగ్గర లక్షలు పోసినా పోని అనారోగ్యం వుంటుంది. ఇంకొకరి దగ్గర అపార సంపద.. ఏం లాభం. వాడికి, వాడి భార్యాపిల్లలకి కూడా తినే రాత వుండదు. నిత్యం గొడవలే. బంధువులతోటి, స్నేహితులతోటి అందరితో గొడవలు. ఎందుకా డబ్బు? తగలెయ్యటానికి కూడా పనికి రాదు. ఆరోగ్యంతో, ప్రశాంతత ఎక్కువ తక్కువ లేకుండా వచ్చే ధనం అపార స్వర్గసుఖాలనిస్తుంది. కొంతమందికి పాపం చేయటం ద్వారా కూడా ధనం వస్తుంది. ధనం పవిత్రమవ్వాలంటే దానాలు చెయ్యాలి. సహాయం చెయ్యాలి. అప్పుడే ఉన్న ధనం పవిత్రమౌతుంది. శక్తివంతమవుతుంది. సుఖాల నిచ్చేది అవుతుంది. పవిత్రమైన ధనం కాకపోతే వచ్చేవి కష్టాలే. పవిత్రం కాని ధనం పాపపు ధనం. దానం ద్వారా మాత్రమే మిగిలిన ధనం పవిత్రమవుతుంది.

ధర్మపరుల వద్ద (నీలనిధి, పద్మనిధి), అధర్మపరుల వద్ద (మిశ్ర నిధి, కుందనిధి)..... ఇద్దరి వద్ద వుండే నవనిధులు

భృగుమహర్షి, ఖ్యాతిలకి సంతానం లేకపోవటంతో ఆదిశక్తిని అపార తపఃస్సుతో మెప్పించారు. సకల అష్టైశ్వర్యాలు తన చుట్టూ వుంచుకున్న పుత్రిక జన్మిస్తుందని పరాశక్తి వరం ఇచ్చింది. అలా పుట్టిన పాపకు భృగుమహర్షి లక్ష్మి అని నామకరణం చేశాడు. గారాబం... దానికి తోడు ఆమె అనుగ్రహిస్తే

ఎవ్వరికైనా అపార సంపదలు. రాక్షసులూ, దేవతలూ అని లేకుండా ఎవరు స్తుతించినా, ఎవరు ప్రార్థించినా ధనమివ్వసాగింది. దాంతో శ్రీమహావిష్ణువుకి ఇచ్చి వివాహం చేశాడు. అయినా లక్ష్మిలో మార్పు రాలేదు. అసలు శ్రీమహావిష్ణువుకి అంత వైభోగం తన వల్లేనని అనుకునేది. అది గమనించిన శ్రీమహావిష్ణువు.. 'లక్ష్మి నీవు దుర్మార్గులకి ఇచ్చే ధనం వల్ల ధర్మహాని జరుగుతుంది. వారి స్తోత్రాలకి ప్రసన్నురాలవు కావద్దని' హితవు పలికాడు. అయినా మౌనంగా వూరుకున్నదే కానీ తన తీరు మారలేదు. దాంతో ఇక లాభం లేక క్షీరసాగర మథనంలో జన్మించు... అప్పుడయినా మారతావేమో అని అన్నాడు. సరేనంది. క్షీరసాగర మథనంలో జన్మించింది. శ్రీమహావిష్ణువు వివాహం చేసుకున్నాడు. ధర్మపరులు స్తుతించినా, నీచ అధర్మపరులు స్తుతించినా ఆమె ధనమివ్వసాగింది. ఎవరు స్తుతించినా, పూజించినా తనా, పరా, ధర్మ, అధర్మముల తేడా లేకుండా ఇచ్చేయటంతో 'కొంతమంది మారరు' అనుకున్నాడు శ్రీమహావిష్ణువు. అప్పుడే నవనిధులని సృష్టించాడు. ధనం ఎవరికైనా వస్తుంది. అయితే వచ్చే ధనాన్ని పుణ్యాల బట్టి, ధర్మాన్ని బట్టి సుఖాలనిచ్చేదిగా.. అధర్మాలని బట్టి, నీచాలని బట్టి దుఃఖములను ఇచ్చేదిగా మార్చాడు. ధనం ఉండటం ముఖ్యం కాదు. సఖాలనిచ్చేదా....? దుఃఖాలనిచ్చేదా? అది ముఖ్యం.

కష్టాలని తెచ్చే ఆరు నవనిధుల దోషాలు పోవటానికి...

ఇది కలియుగం. కీడు చేసేవాళ్ళే ఎక్కువ. ధర్మంగా వుండే వాళ్ళ మీదే వారి శక్తియుక్తులనీ, ద్వేషాలనీ చూపిస్తుంటారు. అలాంటి వారు దుర్మార్గులపై విజయం కోసం శ్రీవిష్ణుపంజర స్తోత్రం అనగా రక్షించునది అని భావం.. అలా రక్షించేదీ... శక్తినిచ్చేది అయిన శ్రీవిష్ణుపంజర స్తోత్రాన్ని తొలుత శ్రీమహావిష్ణువు శత్రువుపై విజయం కొరకు కాత్యాయినీ దేవికి బోధించాడు. ఆ మహాశక్తి విష్ణుపంజర స్తోత్రాన్ని పఠించి శక్తులని ద్విగుణీకృతం చేసుకుని రక్తబీజుడను రాక్షసుడిని నాశనం చేసింది. అంత శక్తివంతమైనది ఈ స్తోత్రం. ఈ స్తోత్రం వామన పురాణం లేక గరుడ పురాణంలో ఉన్న ప్రకారంగా పఠించాలి. తప్పక విజయం సిద్ధిస్తుంది. భగవంతుడి స్తోత్రాలు పఠించటం వల్ల అనగా ఆ అక్షర క్రమాలను పలకటం వల్ల శరీరంలో ఉన్న శక్తి ద్విగుణీకృతమవుతుంది. స్తోత్రాల్లో శక్తే కాదు. ఎక్కువ రహస్యాలు దాగి వున్నాయి. హనుమాన్ చాలీసాలో చంద్రుడికీ, సూర్యుడికీ మధ్య ఎంత దూరం వుందో కూడా వుంది. అలాగే పలకటం ద్వారా మనకి ఎంతో ఆరోగ్యం కలిగేలా అక్షరబద్ధం చేశారు. అది మన ఋషులు మనకిచ్చిన అపూర్వ నవనిధుల్లో ఒకటి.

రామాయణ భారత భాగవతములు చదవటం ఎంతటి పుణ్యం

శ్రీరామాయణం... భర్త, భార్య, అన్నదమ్ములు, స్నేహితులు ఎలా వుండాలో చెబుతుంది. గృహస్థ ధర్మం, రాజ ధర్మం, సేవా ధర్మం ఎలా వుండాలో, వారితో ఎలా నడుచుకోవాలో చెబుతోంది.

అదే శ్రీమహాభారతం.. ఎలా నడిస్తే ఎంత నాశనం అవుతామో చెబుతోంది. చెడు సావాసం వల్ల

కలిగే నష్టాలు, దైవ దూషణ చేస్తే ఎటువంటి మహానాశనం కలుగుతుందో, స్త్రీ వ్యామోహం.... జూదం వంటి వాటి వల్ల కలిగే నష్టాలు.. ఇలా ఎన్నో. మనుజుడు ఏం చెయ్యాలో, ఏం చెయ్యకూడదో చెప్పేదే శ్రీమహాభారతము.

శ్రీభాగవతం... ధర్మం ద్వారా మోక్షం, శాంతి, సౌఖ్యం, పరమానందం ఎలా కలుగుతాయో తెలియ చెప్పేది శ్రీభాగవంతం.

ఈ మూడింటిని ప్రతివారు జీవితంలో ఒక్కసారి.. ఎంత ముందుగా చదివితే అంత ముందు. అంతటి కీర్తి, వైభోగం, సుఖాలు, సౌఖ్యాలు కలుగుతాయి. వృద్ధాప్యంలో.. వయసు అయిపోయిన తరువాత చదివితే చేతులు కాలాక ఆకులు పట్టుకున్న రీతే అవుతుంది.

నవనిధులతో పాటు శ్రీమహావిష్ణువు చెప్పిన ఆయుష్షును పెంచే మూలమంత్రం

గరుత్మంతడు కశ్యప మహర్షికి చెప్పిన దివ్యమంత్రం. అమృతమైనది. దరిద్రాలనీ, దోషాలనీ, పాపాలనీ పోగొడుతుంది. ముక్కోటి దేవతలు జపించే మంత్రమిది.

'ఓం జుం సః'

మూడు సంధ్యల్లో నూట ఎనిమిదిసార్లు ఎవరైతే పఠిస్తారో వారికి ఆయుష్షు, విజయం, సుఖం తథ్యం. చతుర్భుజుడైన అమృతేశ్వరుడూ, అమృతాదేవిలనూ మనసులో ముద్రించుకుని పఠిస్తే అనగా అభయ వరద ముద్రలతో సదా చిరునవ్వుతో ఉండే అమృతేశ్వరుడూ, ఓ చేతిలో కలశం మరో చేతిలో కమలం ధరించి వుండే అమృతభాషిణి సాధకుని కోరికలను తీర్చుతారు. ఈ మూలమంత్రం గరుడ పురాణంలో శ్రీమహావిష్ణువు గరుత్మంతునికి చెప్పాడు.

జీవితం ఎవర్నీ వదిలిపెట్టదు.. వెనకడుగు వేస్తే కుందనిధే

చక్రవర్తినిగానీ, రాజునిగానీ, ధనమున్న వాడిని గానీ, లేనివాడిని గానీ... ఎవర్నీ వదలదు. అలాంటి సమయంలో దీనావస్థలోకి వెళితే అంతే సంగతులు. సమస్యలని దూరం నుంచి కాదు దగ్గర్నించు కాదు లోపలికి వెళ్ళి చూడండి. అప్పుడే పరిష్కారం దొరుకుతుంది. అసలు చెప్పాలంటే సమస్య లేక కష్టం వచ్చిందంటే గెలవమని. ఆ గెలుపే మిమ్మల్ని అత్యున్నతస్థానానికి తీసుకెళ్తుంది. మహాకురుక్షేత్ర యుద్ధ సమయంలో శ్రీభగవద్గీత వాసుదేవుని ముఖతః వచ్చింది. అంపశయ్య మీద వున్న భీష్ముడు శ్రీవిష్ణుసహస్రనామాల్ని చెప్పాడు. క్షీరసాగర మథనంలో గరళం పుట్టి ఆపై అమృతం జన్మించింది. కాలిలో ముల్లు గుచ్చుకుంటే తీసి ఎలా పడేస్తామో అలా బాధ కలుగకుండా, నొప్పి తెలయకుండా సమస్య అనే ముల్లును తీసి జీవితంలో ముందుకి వెళ్ళండి. నేను చెబుతున్నాననుకోవద్దు. నేను చూశాను.

తల్లికి, తండ్రికి క్యాన్సర్, తమ్ముడు లేవలేడు. కానీ ఒక్కడే చిరునవ్వుతో ప్రశాంతంగా మొత్తం కుటుంబాన్ని ఎన్నో సంవత్సరాలుగా లాక్కొస్తున్నాడు. అతనికి వివాహం అయి నాలుగేళ్ళు అయింది. అయినా ఇప్పటికీ ముఖంపై చిరునవ్వు చెదరలేదు. అంతకు మించిన సమస్యలా మనకున్నవి. నెలలో పదిహేను రోజులు తల్లి, తండ్రి, తమ్ముడి కోసం ఇప్పటికీ వైద్యశాలలకి తిరుగుతూనే వున్నాడు. కాన సమస్య వుంటే 'రా' అని ఆహ్వానించి ఎదుర్కోవటమే. పారిపోతే... భయపడితే... మిగిలేది శూన్యమే. నవనిధుల్లో రాకూడని కుంద నిధి వచ్చి చేరుతుంది.

ముకుంద నిధి నీలనిధిగా మారాలంటే

ఆర్థిక పరిస్థితిగాడి తప్పితే... అవమానం. వెరసి బాధ, దుఃఖం. ఆ బాధలోంచి పదే పదే తన చేతకాని తనమనే భావన. ఆ బాధలో నమ్మిన వాళ్ళందరూ తనని మోసం చేశారనీ, పాపిష్ఠి ధనం కోసం అంతా చేశారని ఎవర్ని ఏం అనాలో కూడా అర్థంకాక కృంగిపోతాడు. ఆ తర్వాత అంతా పతనమే. అలాంటి సమయంలో అతన్ని మళ్ళీ యోధుడిగా, యోధురాలిగా చేసే శక్తి ఒక్క స్నేహితుడికీ, స్నేహితురాలికి మాత్రమే వుంటుంది. అలాంటి వ్యక్తి దగ్గరికి వెళ్ళండి. రోజు ఉదయాన్నే అయిదు గంటలకి గృహానికి దగ్గరగా వున్న శివాలయానికి తీసుకెళ్ళండి. గుప్పెడు నీటిని శివుని మీద అభిషేకంగా పోయించండి. ఆపై దూరంగా వున్న శివాలయానికి తీసుకెళ్ళండి. దర్శనం అయిన తరువాత ధ్యానంలో ఉండి ఓంకారాన్ని పదకొండుసార్లు జపించమనండి. ఆ తర్వాత కొండపై వున్న శివాలయానికీ, ఆపై అరణ్యంలో ఉన్న శివాలయానికి తీసుకెళ్ళి శివునికి అభిషేకం చేయించండి. ఈ విధంగా పదహారు రోజుల పాటు కేటాయించమని చెప్పండి. పూర్తిగా ఓడిపోయిన అతను ఎలా గెలిచి చూపిస్తాడో. అంతటి సేవ చేసినందుకు మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళ్తాడో చూడండి. ఇందులో నేను చెప్పనదాంట్లో.. ఎంతో నిగూఢమైన అర్థం దాగి వుంది. ఉదయం లేవటం వల్ల ప్రాణశక్తి పెరుగుతుంది. అయిదు గంటల తర్వాత ఓంకారం జపించటం వల్ల శరీరంలోని ప్రతి అవయవం శక్తివంతమవుతుంది. కొండపైనున్న ఆలయానికి వెళ్ళటం వల్ల సకల సమస్యలకీ, పగలకీ, ఆర్థిక సమస్యలకీ అసలు సిసలు పరిష్కారం లభిస్తుంది. మిశ్రనిధి తాలూకు దోషాలు పోయి నీలనిధి వస్తుంది.

నమ్మక ద్రోహం నష్టం
నాలుగు తరాల వరకూ కుంద, కచ్ఛప నిధులే

పురాణాల్లో, ఇతిహాసాల్లో, ప్రబంధాల్లో చరిత్రలో ఎక్కడైనా చూసుకోండి... నమ్మక ద్రోహం వల్లే మహా మహులు నేలరాలారు. ఆ నమ్మక ద్రోహులు మన చుట్టూనే వుంటారు. మద్యం కోసం, మాంసం కోసం, స్త్రీ కోసం, సమాచారాన్ని అందిస్తుంటారు. పైగా వాళ్ళు మీ వద్ద కొంగల్లా వుంటారు. ఒంటి

కాలి మీద నుల్చుని జపం చేస్తున్నట్టు మీ జపం చేస్తూ చేపని పట్టినట్టు పట్టేస్తుంటారు. అంతెందుకు ప్లాసీ యుద్ధం తెలుసుగా.. కేవలం నమ్మక ద్రోహం వల్ల, తన మూడు వేల మంది సైనికులను యుద్ధం చేయకుండా ఆపాడు. కేవలం ఆ నమ్మక ద్రోహం వల్ల భారతదేశ స్వాతంత్రం కోసం నాలుగు వందల సంవత్సరాలు తర తరాల పోరాటం జరపాల్సి వచ్చింది. నమ్మక ద్రోహం అంత నష్టం తెస్తుంది. మన నవనిధులే కాదు... మీ తర్వాత తరం వారి నవనిధులని హరించేది నమ్మక ద్రోహం. నమ్మకద్రోహం జరిగితే క్షమించద్దు. అది మహాపాపం. క్షమించినా పాపమే.

శత్రువుకి భయం పెట్టాలి..కుందనిధి, కచ్ఛప నిధులు వస్తాయని తెలిసేలా వుండాలి

పాండవులను దారుణంగా వంచించి అడవుల పాలు చేశాడు దుర్యోధనుడు. పాండు పుత్రులు తమకి జరిగిన దానికి క్రుంగిపోలేదు.. దుర్యోధనుడు తను చేసిన పనిని సకల రాజన్యులకి తెలియచేసి తనెంత వీరుడో, తను తులుచుకుంటూ ఏం చేయగలడో చెప్పి భయకంపితులని చేశాడు. దుర్యోధనుడి పేరు చెబితే వణికిపోయేలా చేశాడు. అప్పుడు కూడా ధర్మరాజు కృంగిపోలేదు. తన సామార్థ్యాన్ని చాటాడు. ప్రతిసారి భీముడి గురించి ప్రస్థావించేవాడు. తన పాండిత్యాన్ని, అపార తెలివితేటలని చెప్పేవాడు. నకుల సహదేవులు గురించి, శ్రీకృష్ణ భగవానుని గురించి చెప్పేవాడు. ఎందుకో తెలుసా? నా వెనుకంత పరాక్రమం వుందని. దుర్యోధనుడి సంగతి అటుంచి మిగతా రాజులు తమని తేలికగా భావించి దాడి చేస్తారని చెప్పాడు. భయం పెట్టాడు. నియంత్రించాడు.

పగతో, ద్వేషంతో కృంగిపోలేదు. సరళంగా, చాకచక్యంగాను తమ బలాన్ని అవతల వారికి తెలియచేసాడు. తన జోలికి వస్తే ఏం జరుగుతుందో ప్రతిసారీ చెప్పాడు. అదే పద్ధతిలో వెళితే మీరు మళ్ళీ నిలవగలరు. అంతేగాని అలవిగాని సమస్యల్లో వున్నానని, ఆధ్యాత్మిక బోధనలు వింటూ ధర్మం, న్యాయం గురించి మైమరిచి వింటూ పాపాత్ములు చివరికి ఎలా నాశనమయ్యారో తెలుసుకుని తనకి చేసిన వారు కూడా అలాగే పోతారని అనుకుంటే అంతకన్నా నాశనం ఇంకొకటి ఉండదు. ఓడిపోయినప్పుడు వెళ్ళాల్సింది ఆధ్యాత్మిక చింతనవైపు, వ్యసనాలవైపు కాదు. ధీరత్వము పరాక్రమంతో ఉండాలి. భయభీతులని వదిలేసి సింహం గుహలోకి వెళ్ళగలమని తెలియచెబితే భగవంతుని నవనిధుల్లో మహా సుఖాలనీ, కీర్తినీ, ధనాన్ని ఇచ్చే పద్మనిధి మీ వశం అవుతుంది.

వజ్రం... పద్మనిధిని ఇస్తుంది. కచ్ఛపనిధిని తెస్తుంది.

సత్యయుగానికి ముందు బలాసురుడనే రాక్షసుడు సకల లోకాలని జయించాడు. ఇంద్రపదవినే అధిష్టించాడు. అతన్ని ఎలా అయినా భంగపరచాలని ఇచ్చిన మాట తప్పని నియమం గల ఆ రాక్షసుని వద్దకు వెళ్ళి చేయి చాపారు దేవతలు. ఏం కావాలని అడగగా 'నీవు యజ్ఞానికి బలిపశువుగా రావాలని'

కోరారు. సరేనన్నాడు బలాసురుడు. ఆయన బలిదానం వల్ల వాని శరీరం మొత్తం రత్నమయమైపోయింది. దేవతలంతా వాని శరీరాన్ని వేగంగా స్వర్గానికి తీసుకెళుతుండగా బలాసురుని శరీరం ముక్కలై భూమిపై వివిధ ప్రదేశాలలో పడింది. అలా పడిన ప్రదేశాల్లో రత్నాల గనులు ఏర్పడ్డాయి.

బలాసురుని ఎముకలు పడిన ప్రదేశాల్లో ఏర్పడినవే వజ్రాలు. ఇక వజ్రాన్ని ధరించే వారు సరైన వజ్రాన్ని మాత్రమే ధరించాలి. వజ్రం రంగుని బట్టి ఆయా దేవత అందులో నివసిస్తుంది. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే సరైన రత్నం పెట్టుకోకపోతే ఏ విధంగా దుష్పరిణామాలు వస్తాయో, అలాగే పెట్టుకోమని చెప్పిన వారికి కూడా దుష్ఫలితాలు వస్తాయి. మీ వంశ పెద్దలనడగండి. వారు వంశాచారం ప్రకారం ఏ రంగు వజ్రాలని ధరించాలో చెబుతారు. ఈ పుస్తక రచయితగా నేనయితే కుంకుమ రంగు గానీ, అరిటాకు అనగా ఆకుపచ్చరంగు వజ్రాన్ని ధరించాలి. కొన్ని వజ్రాల్లో నీటిచుక్కల వంటి ఆకారాలు వుంటాయి. అవి పెట్టుకుంటే కుబేరుడైనా దరిద్రుడవుతాడు. వజ్రం అలంకారం, భోగం మాత్రమే కాదు. మీ కోరికని బట్టి వజ్రాన్ని ధరించాలి. ధనం కోసం, స్త్రీ కోసం, పదవి కోసం, ఆరోగ్యం కోసం... ఇలా ప్రతి వారి కోరికకి ఒక్కో లక్షణం గల వజ్రాన్ని ధరించవల్సి వుంటుంది. సరైన వజ్రం నీటిలో వేస్తే మునగదని శాస్త్ర వచనం.

శాంతం వల్లే మహాపద్మనిధి లభిస్తుంది

ఓసారి గౌతమబుద్ధుడి వద్దకి ఓ స్త్రీ వచ్చి 'నా మొగుడు నా మాట వినటం లేదు... ఏదన్నా మంత్రం చెప్పమని' కోరింది. 'రేపు' చెప్తానన్నాడు. ఆ రేపు... నుంచి ప్రతి నిత్యం 'రేపు.. రేపు' అనటంతో ఓ రోజు కోపంతో తిట్టింది. దానికాయన 'అలాగే' అన్నాడు. అలా కొన్ని రోజులు చేసి ఇక లాభం లేదని పెద్దకుండతో నీళ్ళు తెచ్చి ఎత్తి కొట్టింది. గౌతముబుద్ధుడు... అలాగే అన్నాడు. మాట్లాడు అని అరిచింది. దానికి గౌతమ బుద్ధుడు "రోజూ మెరుపులే వచ్చేవి..... ఈ రోజు మెరుపులతో పాటు వర్షం కూడా కురిపించావ్" అన్నాడు శాంతంగా. అప్పుడు గానీ అర్థం కాలేదు ఆమెకి తన కోపమే తన భర్తతో గొడవలకి కారణమని. ఎవరన్నా కోపంగా వుంటే 'అలాగా' అన్నట్టు చూడండి. అప్పటికప్పుడు పద్మనిధిని పొందిన సుఖం కలుగుతుంది.

సకల భూమండలాన్నీ ఏలే
మూడు పద్మనిధులని పొందే పురుష, స్త్రీ లక్షణాలు

సముద్రడిచే వ్రాయబడినది కాబట్టి సాముద్రిక శాస్త్రమైంది. అందగత్తె, అదృష్టవంతురాలు, మహాశాసనాలు చేయగలిగే స్త్రీ లక్షణాల గురించి శ్రీమహావిష్ణువుకి సముద్రుడు చెప్పాడు. ఆ స్త్రీ లక్షణాలు... రెండు పాదాలు నున్నగా, సమానతలాలతో, ముచ్చటైన వేళ్ళతో, రాగిరంగుతో మెరిసే గోళ్ళతో, ఉన్నత

అగ్రభాగాలతో ఉన్న స్త్రీ మహారాజ్ఞి అవ్వటం ఖాయం. చక్కని చీలమండలు.. పద్మపత్ర వంటి కాళ్ళు, చెమట పట్టని అరిచేతులు, మస్తకంపై మూడు రేఖలు. శుభలక్ష్మికి ఇట్టి లక్షణములు ఉంటాయని సముద్రుడు సూతమహర్షితో చెప్పాడు.

అట్టి స్త్రీని చేసుకోవటానికి పురుషునికి కూడా అంతకు మించిన లక్షణాలు ఉండాలి. అరికాళ్ళు, అరిచేతులు సన్నగా ఉంటూ కాళ్ళు, చేతులు పుష్టిగా ఉండాలి. అరికాళ్ళలో అంకుశ చిహ్నాలుండాలి. కాలి వేళ్ళు ఒకదానితో ఒకటి తగులుతుండాలి. వక్షస్థలం ఉన్నతంగా విశాలంగా ఉండే ఆజానుబాహుడు అయి వుండాలి. అట్టి లక్షణాలు గలవానికి అలాంటి స్త్రీ లభ్యమవుతుంది.

మంచి ముత్యం... మూడు నిధుల సుఖాలనీ అందిస్తుంది

దానవరాజు బలాసురుని ముఖం నుంచి రాలిపడిన దంతాలు సముద్రంలో పడి ముత్యాలుగా మారాయి. ముత్యం జంతువుల నుంచి, మేఘాల నుంచి, వెదురు నుంచి, శంఖం నుంచి... ముత్యపు చిప్పల నుంచి వస్తుంది. ప్రశస్తమైన వెదురు నుంచి వచ్చే ముత్యం మహాత్ములకి మాత్రమే లభ్యమవుతుంది. అలాగే మేఘాల నుండి పుట్టే ముత్యం మానవులకి అందదు. అవి దేవతలకి మాత్రమే అందుతాయి. నలకూబరుడనే రాజు వద్ద మేఘమణి అనే ముత్యం వుండేది. దాని వల్ల సహస్ర యోజనాల వరకూ ఎవ్వరికీ ఎలాంటి హాని జరుగదు. అందుకే ప్రపంచంలో చూడండి... కొన్ని ప్రాంతాలు సస్యశ్యామలంగా వుంటాయి. దానికి కారణం అద్భుతమైన వస్తువులు ఆ ప్రాంతంలో ఉండటమే. ముత్యం నున్నగా, గుండ్రంగా, నిర్మలంగా, తేజోమయంగా ఉంటుంది. అటువంటి ముత్యం శక్తి వల్ల ఐశ్వర్యం, ఆనందం కలుగుతాయి. పూర్వజన్మ, ఈ జన్మ సుకృతం వల్ల ఓ మంచి ముత్యం మన వద్దకి చేరితే సుఖాలకీ, కీర్తికీ కొదువ వుండదు. సుఖాలనిచ్చే మూడు నిధులూ వెతుక్కుంటూ వస్తాయి. ఆరు నిధులు దూరంగా జరిగిపోతాయి.

కలియుగంలో అతి మంచితనం పనికి రాదు
పద్మ, మహాపద్మ, నీల నిధులు దూరమవుతాయి

ధర్మపరులకే కష్టాలు, నష్టాలు. పాపాలు చేస్తున్న వారికన్నీ సుఖాలు. అందరికీ కలిగే భావన ఇదే. నిజమే. మీరేం చేస్తున్నారు. ధర్మం మంచిదే. ఖచ్చితంగా రక్షిస్తుంది. ముందు నష్టపోతున్నారు. అవతల వారికి మీరు ధర్మపరులనే చులకన. దానితో మీమీద స్వారీ చేస్తారు. మిమ్మల్నేమన్నా మీరు తప్పుడు మార్గాల్లో వెళ్ళరు అని వారికి అర్థమయితే అర్ధరాత్రి అందమైన స్త్రీ నీచుడికి ఒంటరిగా దొరికినట్లే. చిన్న ఉదాహరణ చెబుతాను. ఓ పులిని అహింసను మాని ధర్మమార్గంలోకి వెళ్ళేలా చేస్తాడు ఓ సాధువు.

కొన్నాళ్ళకి వస్తే దాని వంటి నిండా దెబ్బలు. 'ఇవి ఎలా ఏర్పడ్డాయి' అడిగితే 'నేను ఏం చెయ్యనని ధర్మ మార్గంలో వున్నానని చెప్పాను. ఇదిగో ఇలా అయ్యింది' అన్నాడు. స్వామీజీ మందలింపుగా నవ్వి... 'అహింస చెయ్యద్దన్నాను గానీ నీ జోలికొస్తే ఏం జరుగుతుందో చూపించద్దన్నానా...నీవు ఏం చేస్తావో, ఏం చెయ్యగలవో వారికి తెలిసేలా గాండ్రించాలిగా' అని 'అయ్యిందేదో అయ్యింది... నీవు పాపం చెయ్యద్దు. పగ కోరుకోవద్దు. నీ శక్తి చూపించవద్దు. కానీ ఏం చెయ్యగలవో అవతల వారికి తెలియచేయి. ఆ భయమే నీ వైపుకి వారిని రానీయదు. నీకు నష్టం కలిగించదు. స్నేహితులైన నీ పులులతో కలిసి కనిపించు. మధ్య మధ్యలో గాండ్రించు. కోపంగా కనిపించు. తలుచుకుంటే నువ్వు ఏం చెయ్యగలవో అన్నీ అవతల వారికి తెలియచెయ్య'మని చెప్పాడు.

ఆ తర్వాత పులి సంగతి వదిలేస్తే మీకు అర్థమయి వుంటుంది. మీరు అలా చెయ్యమని చెప్పటం లేదు. మీ బలగం, మీ శక్తి, మీ వేగం అవతల వారికి... ముఖ్యంగా మీ చుట్టూ వున్న వారికి తెలియచేస్తే భీకర నష్టాలు మీకు, మీ వారికీ రావు. ఒక్కటే గుర్తు పెట్టుకోండి. చదరంగంలో అవతల వారు వేసే ప్రతి ఎత్తుకీ సమాధానం చెప్పకపోతో... ఎత్తు వేయకపోతే అవతల వున్న చవటే గెలుస్తాడు. మన ముతక సామెత కూడా వుంది. వేసిందానికల్లా ఊరుకుంటే ఎర్రి.. గెలిచాడని.

మహాపద్మనిధి ద్వారా పొందే స్వర్గం అంటే ఇదే

చక్కటి సుందరుడు.. చాలినంత కన్నా ఒక్క రూక ఎక్కువే సంపాదించేవాడు... అట్టి వాడు పురుషుడు. పురుషుని కన్నా రెండింతల ఆలోచన, నాలుగు రెట్ల బుద్ధి, ఆరు రెట్ల ఓపిక అలాగే ఎనిమిది రెట్లు భర్త దగ్గర మాత్రమే కామవాంఛ కలిగినదీ, సముచిత అలంకరణలు చేసుకునేదీ, ఆరోగ్యంతో ఉన్నదీ, ఒకరి ఎదుట చేయి చాపి అడిగే మనసు లేనిదీ అయిన స్త్రీ... వీరిరువురికీ కలిగిన సంతానం. అదే అసలు సిసలు సంసారమనే స్వర్గం. అదే పరమ భాగ్యం. అది చేసుకోవటం, నిర్మించుకోవటం మన చేతుల్లోనే వుంది.

ఒకే ఒక్క వాక్యంలో చెప్పాలంటే ధనం సంపాదించాలి. అది పాము తలపై వున్న మణిని పొంది సంపాదించాలనే తృష్ణ పురుషునికి ఉండకూడదు. భర్తని అన్ని విధాలుగా సంతృప్తి పరిచి తన కుటుంబ అవసరాలకి మించి ఒక్కరూక ఎక్కువ సంపాదించినా చాలు అనుకునే భార్య అయి వుండాలి. నువ్వేం చేస్తావో నాకు అనవసరం. నా వంటిపై నగలుండాలి. ఆపై నీ ఇష్టమొచ్చినట్లు ప్రవర్తించమంటే అది నరకమే. ఆ ఇరువురి ప్రవర్తనే గృహాన్ని నరకం చేస్తుంది. నవనిధుల్లో రాకూడని కచ్ఛపనిధి వచ్చి తీరుతుంది. ముందు చెప్పినట్టు భర్త, భార్య నడుచుకుంటే అట్టి సంసారం మొదట శ్రీమహావిష్ణువు చెప్పిన సుఖాలూ, కీర్తి, ధనం కలిగిన నవనిధులలోని మూడు ముచ్చటైన శుభ నిధులున్న గృహం.

మీరు ఓడిపోతున్నారంటే? నవనిధులలో ముఖ్యమైన నిధులు చేజారిపోతుంటే...

◆ మీ పక్కవాళ్ళే మీ ఆలోచనలను అవతల వారికి చేరవేస్తున్నారని.

◆ మీ ప్రతి కదలిక అవతల వారు గుర్తిస్తున్నారని తెలుసుకుంటానికి మీ పక్కనున్న విశ్వాసఘాతక కుక్కలని వాడుతున్నారని తెలియకపోవటం.

◆ విలువైన సమాచారాన్ని మీరే ఆవేశంగా చెప్పటం వల్ల.

◆ ఆడవారి నోట్లో నువ్వు గింజ నానకపోయినా నష్టం లేదు. మగాడి నోట్లో నవ్వు గింజ నానకపోతే చుట్టూ వున్న వారి సంగతేమో గాని మీ కుటుంబసభ్యులకి పిసిరంత బంగారం కూడా మిగలదు.

◆ శ్రావణ శుక్రవారం నాడు మీ స్థితి చూసి శ్రీలక్ష్మి కూడా బాధపడేలా చేసుకోకండి.

◆ మీ విలువైన సమాచారం అవతలి వారి భుక్తికి ఉపయోగపడేలా అమాయకంగా చెప్పేయద్దు.

◆ స్త్రీ మానం, మగవాడి ఆర్జన పరమపవిత్రం.. రహస్యం.

పిల్లి, ఎలుకలని చూసి పట్టుదలను నేర్చుకోవాలి అప్పుడే ఏ నిధినైనా పొందగలరు

చాలా మంది ఊరికే నిరుత్సాహపడతారు. భగవంతుడు ప్రకృతిలో జీవులని పుట్టించింది చంపి తినటం కోసం, ఆనందించటం కోసం, భయపడటం కోసమే కాదు.. వాటిని చూసి నేర్చుకుంటారని. పిల్లి ఎలుకని తినాలని అనుకుంటే రెండు రోజులైనా అలాగే ఆకలితో వుండి కాపు కాస్తుంది. తన ప్రాణం పణంగా పెట్టి వేచి చూస్తుంది. ఎలుక దొరకాలి లేదా బోనులో పడాలి. ఏదో ఒకటి అవ్వాలి... అదీ పట్టుదలంటే...

ఉపమానం ఎలా ఉన్నా మీరు తలపెట్టిన కార్యంలో అంత పట్టుదల ఉండాలి. అప్పుడే సుఖాలనిచ్చే నిధులు దరిచేరి పరమ సుఖం లభిస్తుంది.

తలలు పైకెత్తి మీవైపు చూసేలా చేసుకోకండి...లేదంటే నీలనిధి కరిగిపోతుంది

గొడవలు.. పగలు. ఇవి మీకుంటే వాటి వల్ల మొత్తం చుట్టూ అందరూ తలలు పైకెత్తి మీకేసి చూసి మాట్లాడతారు. వినయం, మర్యాదా ఉండదు. 'యుద్ధం వద్దని మన మధ్య పరులు దూరి తల ఎత్తి మాట్లాడతారని చెప్పినా నీ పుత్రుడు వినలేదు.. తప్పలేదు.. నా ప్రాణాల కోసం దుర్యోధనుడి తొడలు విరగగొట్టానని' భీముడు గాంధారీదేవికి చెప్పాడు. 'మనిషి అనేవాడు రక్తం త్రాగుతాడా? కానీ నేను త్రాగాను.. నేను అనుభవించిన స్థితులు అలాంటివి... అని' బాధపడతాడు. కాన గొడవలు, పగలు చివరి పశ్చాత్తాపాన్నే మిగులుస్తాయి తప్పులను, ఒప్పులను పక్కన పెడితే.



'తెలీదు' అన్న వాక్యం మహా నష్టం అది కచ్ఛపనిధి పొందిన దానికన్నా దారుణం

- పాన్ నెంబర్ తప్పు రాయకూడదని తెలీదు.... వేలల్లో ఫైన్
- ఖాళీ చెక్కు ఇవ్వకూడదని తెలీదు...
  సంవత్సరాల తరబడి కోర్టు చుట్టూ....?
- ఐడెంటిటీ కార్డ్ జేబులో పెట్టుకోవాలని తెలీదు.
  సిగ్గుతో తలొంచుకుని బ్రతిమిలాడుకోవాలి.
- పక్కవాడి స్త్రీ గురించి నీచంగా మాట్లాడుతుంటే
  రేపు మీ ఇంట్లో వాళ్ళని వేరే వాళ్ళ ముందు తిట్టించుకోవాల్సి వస్తుంది.
- అమ్మాయిలతో అసభ్య సంభాషణం
  అంత నేరమని తెలీదు. సిగ్గుతో తలవంచుకోవాలి.
- వాడు చెడ్డవాడని తెలుసు. కానీ అలాంటి వాడితో స్నేహం చెయ్యకూడదని తెలీదు. ఎంత పలుకుబడి వున్నా అవమానం నుంచి అంత తేలిగ్గా బైటపడలేరు. నీకు గౌరవం దక్కదు.. రూపాయి కూడా పుట్టదు. నీకు సంబంధం లేని వారి దగ్గర చేతులు కట్టుకోవాల్సి వస్తుంది.
- రౌడీలు, గుండాలు, అవినీతి పరులతో తిరిగితే
  చేతులు కట్టుకుని బూతుల తిట్టించుకోవాల్సి వస్తుంది.
- ధనం ఇంత పవర్ ఫుల్ అని తెలీదు.
  తెలిసేటప్పటికి కుటుంబంతో కలిసి సినిమాకి వెళ్ళాలన్నా కూడా ఆలోచించే పరిస్థితి వస్తుంది.

ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వున్నాయి. కాన తెలీదు అన్న పదం మీ నోట్లోంచి వచ్చిందంటే దానికి దేవుడు కూడా ఏం చెయ్యలేడు. పద్మనిధికి, నీల నిధికి, కచ్ఛప మిశ్ర నిధులకి తేడా తెలీకపోతే ఎంత భీకర నష్టమో అంతకు మించినది 'తెలీదు' అన్న పదం.

చర్యకు ప్రతిచర్య ఉండాలి లేదంటే మహాపద్మనిధి కరిగిపోతుంది

లేకపోతే ధర్మం, న్యాయం అని కూర్చుంటే ఏదో సామెత చెప్పినట్టు వేసిన దానికల్లా ఊరుకుంటూ వెర్రివాడు గెలిచినట్లు అవుతుంది. ఎదుటివాడు మంచి ఇస్తే మంచి, చెడు ఇస్తే చెడు ఖచ్చితంగా మీ నుంచి వస్తుందని తెలియాలి. అప్పుడే మీరు నిద్రలు లేని రాత్రులు లేకుండా గడపగలుగుతారు. మరీ ధర్మం, నీతి ఎక్కువైతే అర్ధరాత్రి అందాలరాశి దొరికినట్టే అందరికీ. అన్ని రకాలుగా అభాసుపాలవ్వాల్సి

వుంటుంది. మీకు చెడు చేస్తే పది సంవత్సరాలు తర్వాతైనా చివరి క్షణం వరకూ వదలడన్న అభిప్రాయం చుట్టూ వున్న వారికి తెలియకపోతే అర్థరూపాయి గాళ్ళంతా రాజకీయాలు మొదలు పెడతారు. అప్పుడు అపూర్వమైన మీ నవనిధుల సుఖాలు, సౌఖ్యాలన్నీ దూరమవుతాయి. ఒకటే గుర్తుపెట్టుకోండి. బంగారంలా వుండాలి. నిలవాలి. బంగారం ఎన్ని దెబ్బలు తిన్నా చెదురుతుందా... లేక విలువ తగ్గుతుందా...? అలా బంగారంలాగా వుండాలి. దెబ్బలు తిని బంగారంలా రాటు తేలకుండా జ్ఞానంతో బంగారంలా నిలవండి.

కీర్తి, ధనం రెండూ పద్మ, మహాపద్మనిధుల వంటివి

వాటితో పాటే ఈర్ష్య, ద్వేషం, కసి, కోపం.. అన్నీ తెస్తాయి. ధర్మరాజు రాజసూయ యాగంలో వచ్చిన ధనం లెక్క చూసి దుర్యోధనుడికి కళ్లు కుట్టాయి. గొడవ పడాలని పడ్డాడు. ఆపై దుర్యోధనుడు నేలరాలటం తర్వాత విషయం. దుర్యోధనుడికి ధనానికి సంబంధించిన పనని అప్పగించటం ఎందుకు. ఆయనకా ఆలోచనను తేవటం ఎందుకు. అవసరమా? ఆడపిల్లను చూసి నేర్చుకోండి. ఎంత తెలిసున్నా, ఎంత చనువున్నా ఒంటరిగా వుండటానికి, వెళ్ళడానికి ఒప్పుకోదు. జాగ్రత్త పడుతుంది. మగవారికి ధనం విషయంలో ఆ జాగ్రత్త కూడా ఉండకపోతే ఎలా? దాన్ని వదిలేయండి. పాండవులు అన్నీ పోగొట్టుకుని అరణ్యవాసం చెయ్యాల్సి వచ్చింది. అందుకే కీర్తి, ధనం వచ్చినప్పుడు, వస్తున్నప్పుడు రెండు జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకటి చుట్టూ ఉన్న వారి విషయాలలో, అయిన వారి విషయంలో ఎంతో వినయమైన దూరం. రెండవది ధనం, కీర్తి కన్నా ముఖ్యమైనది ఆరోగ్యం. కీర్తి, ధనం అనారోగ్యాన్ని తెస్తాయి. అంటే సమస్యలు. సమస్యల గురించి ఆరోగ్యం పోగొట్టుకుంటే ఆ రెండూ వాటి లక్షణాల ప్రకారం గెలిచినట్లే. రెండు సంపాదించిన వాడు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

ధనముంటే లక్ష్మీ పుత్రుడు,
మరి నవనిధులను పొందిన అదృష్టవంతుడు

ధనం ఇచ్చే సమస్త సుఖాలని ముందుగా తాను పొందగలిగి ఆపై భార్యకి ఇచ్చి ఆపై పిల్లలకి ఇచ్చి, ఆపై రక్త సంబంధీకులకిచ్చి ఆపై మిత్రులకి, హితులకి ఇచ్చి, ఆపై సజ్జనులకు ఇచ్చే శక్తిగలవాడే, పొందిన వాడే సుఖాలనిచ్చే నవనిధులలో మూడు నిధుల నాయకుడు. ధనం ఉన్నంత మాత్రాన శ్రీలక్ష్మీ పుత్రుడు కాదు.

అలాంటి వారినే లక్ష్మీదేవి ఆశీర్వదిస్తుంది...
పద్మనిధి, నీలనిధులను కలిపి అందిస్తుంది.

బాగా ధనవంతుడైన ఒక స్నేహితుడికి సన్మానం జరుగతోంది. అదే వ్యక్తి యొక్క పేద స్నేహితుడు పీకల్లోతు కష్టాల్లో వున్నాడు. ఒకే సమయం... ఎవరి దగ్గరికి వెళ్తాడు? చెప్పటం మాత్రం పేద స్నేహితుడనే అంటారు. కానీ వాస్తవానికి ధనవంతుడైన స్నేహితుడి వద్దకే వెళ్తారు. కానీ అది తాత్కాలిక ఆనందమే.

మనిషి ప్రవర్తన బట్టి, స్థితిని బట్టి, బుద్ధిని బట్టి ఎలా సంబంధం వస్తుందో ధనం కూడా అంతే. శ్రీకృష్ణ భగవానుడు భార్యతో పాచికలు ఆడుతున్నా ఆ సుఖం వదిలేసి ద్రౌపది రక్షణ కొరకై వెళ్ళాడు. శ్రీమహావిష్ణువు భార్యతో శృంగార భావనతో ఉన్నా శ్రీని, శంఖ చక్ర గదాదులను వదిలేసి గజేంద్రుడ్ని రక్షించటానికి వెళ్ళాడు. అందుకే లోకానికి నాయకుడయ్యాడు. అలా స్నేహధర్మం చేస్తేనే ఎంతటి సుఖాలైనా కాళ్ళ దగ్గరకి వస్తాయి.

ఆరు నవనిధులలో లేని దోషం రానివ్వకండి

ఒక్కోసారి వంశంలో ఎవరో ఒకరు మహా పాపం చెయ్యటం వల్ల అలా తరతరాలుగా పూడ్చలేని నష్టం జరుగుతుంది. ఆ పాపం పూర్తిగా నశిస్తేనే ఆపై వారికి అనర్థాలు జరగవు. అలాంటి వంశపారంపర్య దోషాలు, భయాలు ఉన్న వారు వివాహం, విద్య పూర్తయ్యాక చెయ్యటం, ఉమ్మడి కుటుంబాల్లో ఇవ్వటం, నెలకి ఒక్కసారైనా అన్నదానం చేసే ధర్మ సంస్థలకి, పేదింటి ఆడపిల్ల వివాహంలో ధన రూపేణా సాయం చెయ్యటం.... వంటి వాటిని ఆర్థిక స్తోమత బట్టి చేయటం ద్వారా పాపం తగ్గి నష్టం జరగకుండా వుంటుంది. ఆరు నవనిధులలో లేని దురదృష్టం తప్పుతుంది.

సూర్యోదయానికి ముందే ఈ మూడూ చేసెయ్యాలి అప్పుడే పద్మ, మహాపద్మనిధులు తరలి వస్తాయి

తెల్లవారుజామున లేచి దైవపూజ చేయమని మన పెద్దలు చెప్పిన దాంట్లో ఆరోగ్యనిధి ఎంతో ఉంది. ప్రతి పనికి సమయాన్ని మన శరీరాన్ని బట్టి భగవంతుడు నిర్ణయించాడు. రాత్రి పని చేయటం, పగలు నిద్రపోవటం ఎంతో అనర్థం. ఓ కోటి రూపాయలు పెట్టినా శరీరం బాగుపడదు. సూర్యోదయానికి ముందే మూడు మన శరీరంలోంచి వెళ్ళిపోవాలి..... అవి మలము, మూత్రం, చెమట. మొదటి రెండూ అయ్యాక స్నాన యోగాభ్యాసం చేయాలి... అదీ కనీసం పదిహేను నిమిషాల పాటు చెయ్యాలి. శరీరంలోని వెనుక భాగం, వెన్నుపూస, మెడ అలా ప్రతి అవయవం తడవాలి. స్నానం చేస్తే శరీరం చెమట పట్టాలి. దానిని స్నానమంటారు. స్నానం అయ్యాక ముందుగా విశుద్ధి చక్రం అనగా గెడ్డం క్రింద .... అనగా మెడ తుడుచుకుని ఆపై శరీరాన్ని తుడుచుకోవాలి. అపై దైవ పూజ.. బాగా గమనించండి.. శరీర స్నానం ద్వారా యోగాభ్యాసం అయింది.. పూజ ద్వారా ధ్యానం అయింది. అంత ఆరోగ్య లక్ష్మి దాగి వుంది ఈ ఆచరణలో. మహానిధులు లభ్యమయ్యేది మన శరీర శుభ్రత, శక్తులు ఉన్నప్పుడే. అది లేకపోతే కోట్ల ధనమున్నా గడ్డి తినాలి. అందాల భార్య ఉన్నా డబ్బుతో శిలాజిత్తు కొని వేసుకున్నా ప్రయోజనం శూన్యం.

భగవంతునికి పెట్టే నైవేద్యాలలో ఎండు మిరపకాయలను వాడవద్దు.. ధనం ఖర్చవుతుంది... నీలనిధి దూరమవుతుంది

ఎదుటవారికి మనమేం ఇస్తే అదే మనకు తిరిగి వస్తుంది. కొద్దిగా అటూ ఇటూగా... కొంచెం ముందు, కొంచెం వెనుక...... అంతే.



ఉపవాసం ముందు రోజు నుంచే ప్రారంభించాలి

ఉపవాసం చేసే వారు ఉదాహరణకి ఏకాదశి ఉదయం నుంచి ఉపవాస దీక్షతో వుంటారు. అది తగదు. ముందు రెండు రోజుల నుంచే శరీరానికి ఆహారం తక్కువ తీసుకోవటం అలవాటు చేయండి. ఉపవాసం రోజు కఠిన ఉపవాసం వుంటే అప్పుడు శరీరం తట్టుకుంటుంది. సూర్యోదయానికి ముందే అన్ని రకాల కూరగాయలతో అన్నం వండుకుని దీక్షని విరమించండి. అలా చెయ్యటం వల్ల మీనుంచి ఆరోగ్యనిధి బైటికెళ్ళదు. కచ్ఛపనిధి వంటి అనారోగ్యం దగ్గరికి రాదు.

అమృత సమయాలలో ఆహారాన్ని తీసుకోండి

ఉదయం ఏడు, ఎనిమిది మధ్య అల్పాహారం తీసుకోవాలి. భోజనం పన్నెండు, వంటి గంట మధ్య.. సాయంత్రం సూర్యోదయానికి ముందు అనగా అయిదు, ఆరు గంటల మధ్యలో సాయంత్ర భోజనాన్ని ముగించాలి. రాత్రి ఆకలేస్తే ద్రవపదార్థాలను స్వీకరించాలి. అనగా భూమి మీద దొరికే అమృతం మజ్జిగను తీసుకోవాలి. చరక మహర్షి చెప్పిన అమృత సమయాలివి. ఈ క్రమపద్ధతిని పాటిస్తే సుఖాలనిచ్చే మహాపద్మనిధి మీ వద్దకు ప్రీతితో వచ్చి చేరుతుంది.

సమస్యల వల్ల ఆరోగ్యలక్ష్మిని దూరం చేసుకోకండి నీలనిధి ఉన్నా ప్రయోజనం ఉండదు

నిద్ర. నిద్ర తక్కువైనా, ఎక్కువైనా ఆరోగ్యలక్ష్మి దూరమవుతుంది. ఎంత ధనం ఉన్నా నరకమే. ధనం పోతే మళ్ళీ సంపాదించుకోవచ్చు. కచ్ఛపనిధిని మహా పద్మనిధిగా కూడా మార్చుకోవచ్చు. కానీ ఆరోగ్యలక్ష్మి దూరమైతే మహాతపస్సు, జ్ఞానము, సాధన వుంటేనే తిరిగి వస్తుంది. అంత తపస్సు చేయాలి ఆరోగ్య లక్ష్మిని ప్రసన్నం చేసుకోవటానికి. నిద్ర పట్టకపోతే గోరువెచ్చని పాలల్లో చిటికెడు ప్రశస్తమైన పసుపు వేసుకుని తాగండి. నిద్ర దరిచేరుతుంది. ఇంకా రాకపోతే పతంజలి మహర్షి చెప్పిన 'భ్రమరి'ని అయిదు సార్లు చెయ్యండి. భోజనానికి ముందు జీరకర్ర పొడిని కలిపిన నీటిని తాగండి. చక్కగా నిద్రపడుతుంది. సమస్యలతో మత్తు పదార్థాలవైపు వెళ్ళకండి. అది మీకు అనాసక్తినీ, శక్తి లేనితనాన్ని ఇచ్చే శంఖనిధిని ఇస్తాయి.

చచ్చి సాధించేది ఏమీ వుండదు..మిగిలిన వారికి కుందనిధి ఇవ్వటం తప్ప

నీ పగవారు పండుగ జరుపుకోవటం తప్ప. కష్టాలు మానవ సహజం. మహా సముద్రం దాటి శ్రీరాముడు ఎప్పుడు వస్తాడు... రావణాసురుడి నుంచి ఎప్పుడు రక్షిస్తాడు..? అని సీతాదేవి ఒక్క క్షణం కూడా ఆందోళన చెందలేదు. అంతకు మించిన కష్టాలా మనవి. పద్నాలుగు సంవత్సరాలు అరణ్య, అజ్ఞాత వాసాలు పాండవులు, ద్రౌపదీ చేశారు....అంతకుమించిన కష్టాలా..? సకల భూమండలానికి

రాజైనా, అంతా పోయి వంటి మీద సిగ్గు కాపాడుకోవటానికి నలమహారాజుకి బట్టలు కొరవైన దానికంటే ఎక్కువ కష్టాలా? వారంతా ఎలా గెలిచారో తెలుసా? సమస్యలు జలపాతంలా వచ్చి మీద పడుతుంటే ఆయుర్దాయం వందేళ్ళలో తొంభై తొమ్మిది సంవత్సరాల పదకొండు మాసాల ఇరవై తొమ్మిది రోజుల ఇరవై మూడు గంటల యాభై తొమ్మిది నిమిషాల్లో ఒక్క నిముషమైనా, సెకనైనా గెలవాలేమా...అలా అనుకున్నారు.ముందుకు కదిలారు. కనుకనే గెలిచారు.. సాధించారు.. అనుభవించారు. మనకి ఆదర్శంగా నిలిచారు.

'అమ్మ' అన్నీ ఇస్తుంది.. నవనిధుల్లోని చెడు నిధులను దరిచేరకుండా భగవంతుడిని ప్రార్థిస్తుంది

మీ భార్య మీకు సకల సేవలు చేస్తుంది. అందులో నాకు, నా సంతానానికి ఏదో చెయ్యాలనే కోరిక ఉంటుంది. స్నేహితుల స్నేహంలో నాకు ఇది ఉపయోగం అని వుంటుంది. పూజలు, వ్రతాలు చెయ్యనిదే దేవుడూ వరం ఇవ్వడు. రక్తసంబంధీకులలో, బంధువులలో, అక్కా చెల్లెళ్లలో.... అన్నింటిలో, అందరిలోనూ ఏదో ఒక స్వార్థం ఉంటుంది. ఆశించటం జరుగుతుంది. కానీ ఏమీ ఆశించనది తల్లి మాత్రమే. తనకి పుట్టాడని ప్రేమను పంచుతుంది. ఏమీ ఆశించదు. అలాంటి తల్లే అంత ఉదాత్తమమైన ప్రేమను చూపించినప్పుడు లోకాలకి మాత ఎంత చేస్తుంది. వారంలో ఒక్కసారైనా అమ్మవారి ఆలయానికి వెళ్ళండి. మీకే తెలియకుండా నవనిధులలోని కష్టాలని తెచ్చే చెడు నిధిలను మీ వద్దకు రానీయకుండా చేసి మీకు ఉన్నతమైన స్థితి కలిగేలా చేస్తుంది.

మిమ్మల్ని మీరు నమ్ముకోండి.. అప్పుడే శంఖ, కుందనిధులు దూరమవుతాయి

పక్కవాళ్ళు ఎంత గొప్పవారయినా కావచ్చు. వారిని నమ్ముకుంటే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టే. ఆ విషయం పక్కన పెడితే వాసుదేవుడంతటి వాడు ఉన్నాడని ధర్మరాజు యుద్ధ వ్యూహం చేయకుండా వున్నాడా? అర్జునుడు శివుణ్ని మెప్పించి పాశుపతాన్ని పొందకుండా వున్నాడా? సకల పాండవసేనకి భుజ బలపరాక్రమాలు అవసరం లేదనుకున్నాడా? నకుల సహదేవులు అశ్వశాస్త్రాది పాండిత్యాలని అవగాహన చేసుకోకుండా వున్నారా? ముందు వాళ్ళని వాళ్ళు నమ్మకున్నారు.. ఆపై భగవంతుడిని ప్రార్థించారు. మహాత్ముల సాయం తీసుకున్నారు. సకల భూమండలాన్నీ పాలించారు.

నీలనిధి కలిగిన సంతానాన్ని ఇచ్చే దివ్య మంత్రం

యంత్రం.. మంత్రం.. తంత్రం.. అన్నీ వున్నాయి. మంత్ర మహోదధి ప్రకారం గణపతికి రోజూ తెల్లజిల్లేడు, లేదా గరిక లేదా ఏమైనా తెల్లని పుష్పాలను సమర్పించి తామర గింజల మాలతో....

'ఓం శ్రీం హ్రీం క్లీం గ్లీం గం గణపతయే పుత్ర వరదాయ నమః' అని జపాన్ని ఏకాంతంగా చేయాలి. బెల్లం, ఎండు కొబ్బరిని నివేదన చెయ్యలి. అలా 108 సార్లు నిత్యం చేయటం వల్ల నీలనిధిని సొంతం చేసుకున్న సంతానం కలుగుతుందని మంత్ర మహోదధి శెలవిస్తోంది. గృహంలో తిప్పతీగను పెంచండి. రోజూ రెండు ఆకులు ఆంజనేయస్వామి ముందు పెట్టి తినండి. కీర్తి తెచ్చే సంతానం కలుగుతుంది. తిప్పతీగ నైవేద్యమంటే అశ్వనీదేవతలని ఆహ్వానించినట్టే. పూజించినట్టే.

పండుకు పుల్ల మొగుడు.... అప్పుడే పద్మనిధి వైభోగాం

నిత్య జీవన పోరాటంలో ఎన్నో పరిచయాలు. అవి అన్నీ ఆర్థిక సంబంధాలే. ఎదుట వారి అత్యాశకి స్నేహం ముసుగు వేసే వాళ్లే ఎక్కువ. స్నేహం చేసిన తర్వాతేగా మంచో, చెడో తెలిసేది. దూరంగా వుంటే కక్ష సాధింపు. అలాంటి వారిని అస్సలు క్షమించకూడదు. మొగ్గలోనే నీరు విదల్చటం మానేస్తే వాడే వంగుతాడు. పుండుకి పుల్ల మొగుడిలా వుండకపోతే సమస్యలు తీరటం కోసం సుబ్రహ్మణ్యస్వామికి చాపలిచ్చి, ఆవునేతి అన్నం నైవేద్యంగా పెట్టి మధ్యాహ్నం తీసుకొని గుళ్లో నిద్ర చేస్తే మళ్ళీ మీరు మహాపద్మనిధి వైభవంతో వెలిగిపోతారు. ఆర్థిక బాధలన్నీ మెరుగవుతాయి.

ఓడిపోతే గెలవాల్సిందే.. లేదంటే ఆరునిధులు మిమ్మల్ని అల్లకల్లోలం చేస్తాయి

ఓటమి భయంకరమైనది.. అవమానకరమైనది. మనసునీ, శరీరాన్నీ, సిద్ధాంతాలనీ కూడా చంపేస్తుంది. ఓటమి పొందినప్పుడు మౌనమే శరణ్యం. గెలవటం, పెరగటం పెద్ద విషయమేమీ కాదు. చెట్టుని చూడండి.. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తాను అదరదు, బెదరదు. తన వేళ్ళని భూమిలోకి ఇంకా ఇంకా చొచ్చుకునిపోయేలా చేస్తుంది. బండలు, గడ్డలు అడ్డం వస్తే దాని మీద పోరాడదు... తప్పుకోమని కూడా అనదు. దాని పక్కగా వెళ్తుంది. మహా వృక్షం అవుతుంది. తనేంటో చూపించి అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. గెలవాలంటే.. మహావృక్షం అవ్వాలంటే.... కుటుంబానికి అండగా నిలవాలంటే నిదానం, మౌనం. అప్పుడే నవనిధులలోని మూడు నిధులు పరిగెత్తుకు వస్తాయి.

శ్రీ భగవద్గీత చెప్పింది గెలవమని.... కచ్ఛప, మకర నిధులను రానీయ వద్దని

ధర్మం, న్యాయం, జాలి, క్షమ.... ఉండాలి నిజమే. అవి లేకపోతే మనిషికీ, జంతువుకీ తేడా వుండదు. కానీ అది నిజం కాదు. మొత్తం సృష్టిలో ఏ జంతువైనా తన ఆకలి కోసమే వేటాడుతుంది. కోపం, ద్వేషం, పగలతో కాదు. ఒక్క మనిషే తనకేం లాభం లేకపోయినా సాటి మనిషిని వేటాడుతాడు. అలాంటప్పుడు ధర్మ వేదసారాల చెబుతున్న వారి వద్దకెళ్ళి విని, ఆహా ... వాడు పాపి, వాడి పాపాన వాడే పోతాడనుకుంటే ఈలోగా మీ సంగతి అటుంచి, మిమ్మల్ని నమ్ముకున్న వారంతా రోడ్డున పడతారు. శ్రీభగవద్గీత చెప్పినట్టు చక్కగా అనుష్టింపబడిన పరధర్మం కంటే స్వధర్మమే మేలు. అ స్వధర్మాన్ని చూపించకపోతే సుఖాలనిచ్చే నవనిధులు శాశ్వతంగా దూరం అవ్వటం ఖాయం. మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను. స్వధర్మం మహాపద్మనిధికన్నా గొప్పది.



సత్ సాంగత్యం... దుర్జన సాంగత్యం

ఆ రెంటి వల్లనే నవనిధులు ఉన్నా.. పోయినా. ఎవరిది మంచి స్నేహం, ఎవరిది చెడు స్నేహం అనేది వారి వారి ముఖాల మీద రాసిపెట్టి ఉండదు. స్నేహం చేస్తేగానీ తెలీదు. పక్కవాడికి చెడు చేస్తున్నాడంటే ఖచ్చితంగా ఎదో ఒక రోజు నీకూ చేస్తాడు. అట్టి వారిని వదిలెయ్యటం బుద్ధిమంతుల లక్షణం. కాదూ.. నాకెందుకు చేస్తాడులే అని అనుకుంటే ఖచ్చితంగా నీకూ మనశ్శాంతి లేకుండా ఏదో ఒక రోజు చేసి తీరతాడు. ఫలితం పోయే మనఃశాంతి, ధనం, కీర్తి లతో పాటు వడ్డీగా సమస్యలు. నీకంటే ధనం వున్న వారితో స్నేహం చెయ్యి. నీ ధనాన్ని ఆశించడు. నీ కన్నా కీర్తిమంతుడితో స్నేహం చెయ్యి. నీకు అపకీర్తి తేవాలనుకోడు. నీ గుణాలున్న వాడితో స్నేహం చేయి, నీకు మర్యాదా మన్ననలు లభిస్తాయి. కాదూ నేను కరెక్టే కానీ వాడు దొంగ.. నాకేం సంబంధం అంటే? అది ఏమయితే, అది ఎలా తిరిగితే నాకెందుకు నేను పతివ్రతనే అనుకుని విలువలు లేని వారితో తిరిగితే పతివ్రత కూడా సమాజంలో ఏమవుతుందో చెప్పనక్కర్లేదు. ముఖ్యమైన నవనిధిలు తెచ్చి కుమ్మరించినా తిరిగి పూర్వ వైభవం రాదు.

సమస్యలకి ఫుల్‌స్టాప్ సంధి మార్గం... మహాపద్మనిధే

సమస్యలు నలువైపులా కమ్ముకొస్తుంటాయి. ఇక జీవితం అయిపోయింది నా వల్ల కాదు.. సర్వశక్తులు ఒడ్డినా తిరిగి నిలబడలేకపోతున్నాను.. గెలవలేకపోతున్నాను అనుకున్నప్పుడు కూడా సంధి మార్గం వుంది. ప్రపంచ చరిత్రల్లో, పురాణాల్లో, ఇతిహాసాల్లో ఎక్కడైనా తొలుత సంధి అన్నవారే గెలిచారు. సంధి ప్రయత్న సమయం చాలు ఏ అద్భుతం జరగటానికైనా.. ఇంద్రుడు ఎన్నోసార్లు సంధి పేరుతోనే మహా నీచులని గెలిచాడు. శ్రీకృష్ణుడు దుర్యోధనుడితో చేసిన సంధి ప్రయత్నం తర్వాత ఎంతో సమయం వచ్చింది. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకుని యుద్ధంలో గెలిచారు పాండవులు. సంధి అడగగానే అవతలవాడు తానే గెలిచాననుకుంటాడు. అది వాడు ఓడిపోవటానికి. అలాగే సంధి అనగానే ఒప్పుకోకపోతే దుర్యోధనుడికి పట్టిన గతే పడుతుంది. అవతల వాడు సంధి అంటే అంతకన్నా అవకాశం జీవితంలో రాదు. సంధి అంటే అవతల వాడు చాలా బలంగా వుండి దెబ్బ కొట్టడానికి చివరి అవకాశం ఇచ్చాడని అర్థం. లేదా శక్తి చాలదనుకొని సమయం కొరకని. దాన్ని అర్థం చేసుకోలేకపోతే మిశ్రనిధి, కుందనిధులు పొందిన కష్టాలే వాడికి వస్తాయి.

కళాకారుల జోలికి వెళ్ళద్దు... మహాపద్మనిధి కూడా మకర నిధిలా మారుతుంది

కుబేరుడైనా, ఇంద్రుడైనా సరే ఆధ్యాత్మిక కళల్లో ఉన్న వారి జోలికెళితే నాశనం తప్పదు. బ్రహ్మ మహా రాత రాశాడు.. నాకేంటని విర్రవీగితే తల బద్ధలు అవ్వక తప్పదు. అందరికీ బ్రహ్మదేవుడు

తలరాత రాస్తాడు. కానీ సంగీత, సాహిత్యం వంటి ఇరవై నాలుగు కళల్లో ఉన్నవారి గీత సరస్వతీ దేవి పక్కనుండి రాయిస్తుంది. అటూ, ఇటుగా రాస్తారేమో... బిడ్డలను ఇబ్బంది పెడితే, ఇబ్బంది పెట్టిన వారికి మాత్రం ఘోరమైన రాత కలిగేలా రాయమని చెపుతుంది. శ్రీమహావిష్ణువు చెబితే శ్రీలక్ష్మీదేవి ధనం ఇస్తుందో లేదో చెప్పలేం.. అదే సరస్వతీ దేవి చెబితే గీత దాటి రాయడు బ్రహ్మదేవుడు.

మీ పిల్లల చేత తెలుగు అక్షరాలను వల్లె వేయించండి... పదో నిధి అందుతుంది

చిన్నతనంలో ముందు అ...ఆ.. ఇ.. ఈ.. లను వల్లె వేయించేవారు. ఇంగ్లీషు అక్షరాలని కాదు. అందులో ఎంతో ఆరోగ్యం, ఆధ్యాత్మికం, శక్తి, ఆయుష్షు దిగి వున్నాయి.

అ... నుంచి అం అః వరకు అచ్చులు పలకటం ద్వారా ముఖంలోని కండరాలన్నీ కదలుతాయి. అందం, వర్ఛస్సు, తేజస్సు వస్తాయి.

అలాగే క, ఖ, గ, ఘ, ఙ అని చూడండి.. కంఠ భాగం కదులుతుంది. ఆహారం విషయంలో, గాత్రం విషయంలో, మాట విషయంలో స్వచ్ఛత వస్తుంది.

అదే చ, ఛ, జ, ఝ, ఞ అంటే నాలుక శక్తి వంతమవుతుంది.

ట, ఠ, డ, ఢ, ణ అంటే నాలుక మధ్య భాగం కదలి రుచి తెలిపి మధురిమను కలుగచేస్తుంది. అలాగే త, థ, ద, ధ, న మరియు ప, ఫ, బ, భ, మ అంటే పెదవులకీ, య, ర, ల, వ మొ॥ వాటిని అనటం వలన నోరు కదిలి తేజస్సు కలగటంతో పాటు ప్రశాంత చిత్తం ఏర్పడి తల్లి, తండ్రి, గురువులంటే గౌరవాన్ని కలిగేలా చేస్తాయి. అక్షరాలను రాయటం వల్ల గుండ్రని రాత వస్తుంది. చిత్ర కళ, సాహత్య ప్రకియల వంటి అద్భుత లక్షణ శక్తులు వస్తాయి.

‘అప్పు రేపు’ అన్న చందంగా ‘చేస్తాం.... చేస్తాం’ అనే వారిని నమ్ముకుంటే ముకుందనిధి తాలూకు కష్టాలే

కొంతమంది ఉంటారు.. ఏమడిగినా చేద్దాం.. ఇప్పుడేగా చెప్పావంటారు. సహజంగా నమ్మకం పెట్టుకుంటాము. కానీ ఆ చేస్తాం నెలరోజులైనా అలాగే వుంటుంది. అలాగే చెబుతారు. కొంతమంది ఉంటారు.. చేస్తాను అని చెప్పరు. చేస్తారంటే చేస్తారు అంతే.. ఆ ఇద్దరికీ తేడా తెలుసుకోకపోతే మరింత ధన నష్టం జరిగే ప్రమాదం వుంది. సహాయం ధర్మరాజుల వంటి వారిని అడగాలి. అంతే గాని కీచకుడి వంటి వారినీ, శకుని వంటి వారినీ కాదు.

చెడు చేసే శనీశ్వరుడు కుందనిధి రూపంలో మీ పక్కనే ఉంటాడు

చెడు, సమస్యలు ఎక్కడ్నించో రావు. పక్కనుంచే వస్తాయి. రావాల్సిన ధనం రాకపోయినా, అవ్వాల్సిన పని అవ్వకపోయినా, ఖచ్చితంగా మనతో పరిచయం ఉన్న హస్తం వుండి తీరుతుంది. అందుకే మన వ్యాపారం, ధనం, స్త్రీ గురించి మనకి మాత్రమే తెలియాలి. విషయం బైటికి తెలిసిందంటే ఎవరి స్థాయిలో వాళ్ళు ప్రయత్నిస్తారు. వస్తే ఉపయోగం లేకపోతే చెడగొట్టడం, ఏదో ఒకటి.. రెండూ వారికి లాభమేగా. మనుష్యులేగా. పద్మనిధి తనకి రాకపోయినా పరవాలేదు ముకుంద నిధి పక్కవారికి వస్తే చాలు. అది మనిషి తత్వం. పాముని పక్కలో పెట్టుకుని కొన్ని నిముషాలైనా ఏమరుపాటుగా ఉండచ్చు. ప్రక్కనున్న వాళ్ళతోటి ప్రతిసెకను ఏమరుపాటుగా ఉండాలి.

అరటి చెట్టుకి తాళికడితే... నీలనిధి రాదు

గతజన్మలో చేసిన పాపం, దోషం పోతుందా?ఇదే విషయాన్ని నన్ను అడిగారు. నాకు అర్థంకాలేదని చెప్పాను. మా అమ్మాయి వివాహం గురించి వెళితే పోయిన జన్మలో దోషం వుంది. దాని ప్రకారం పెళ్ళి అయిన సంవత్సరం లోపు ... అని బాధపడ్డాడు. అయితే 'ఏం చేశారు?' అని అడిగాను. ఇరవై అయిదువేలు అయ్యింది.. కలశాలకి, బ్రహ్మచారి పూజకి.. దానాలకి.. చాంతాడంత లిస్ట్. ఆ తర్వాత అడిగాను.. 'తెల్లవారుజామున అమ్మాయిని ఒక్కదాన్ని రమ్మన లేదా... అని' అడిగాను. అవాక్కయిపోయాడు. ఈ రోజుల్లో డబ్బులు రావాలంటే ఒకడు భయం పెడతాడు.. మరొకడు ఆశపెడతాడు. ఇంకొకడు భీతి పెడతాడు. చివరికి డబ్బే.. భగవంతుడికి మనలా డబ్బు పిచ్చి లేదు. అది చేస్తేగాని, ఇస్తే గాని నిన్న కాపాడతానని చెప్పటానికి. అతను వినలేదు. దాంతో నేను ఒకటే చెప్పాను. ఓ సాధారణ గుమాస్తానని చెప్పి దోషం పోయే మార్గాన్ని వేరే ఎవర్నయినా అడగమన్నాను. రెండు రోజుల తర్వాత వచ్చాడు. నాలుగు గుళ్ళు తిరిగితే సమస్య తీరిపోతుంది.. 'మొదటి చెప్పిన దోషాలు, పూర్వజన్మ దోషాలూ ఏమీ లేవనీ.. అంతా బాగానే ఉంది అరటిచెట్టుకి తాళికడితే అంతా సరిపోతుందట' అని అన్నాడు నాతో. నేను నవ్వాను.. ఓ మాట చెప్పాను. డబ్బుతో పాటే చాలా వస్తాయి.. వచ్చేవన్నీ వ్యథలు, బాధలే. అందుకే డబ్బు వుందని ప్రపంచానికి తెలియనీకు. అప్పుడు నీకు ఏ సమస్య రాదు. మహా అయితే పరిష్కారంగా అరిటిచెట్టుకి తాళో, అర్థరాత్రి చన్నీటి స్నానమో చెయ్యాలి.



స్నేహితుడ్ని మోసం చేస్తే దుఃఖించే ఆరు నిధులు ప్రాప్తిస్తాయి

మాతృదుఃఖం తు షాణ్మాసం.. పితృ దుఃఖం వత్సరమ్....

భార్య దుఃఖం పునర్భార్యా పుత్రశోకం నిరంతరం....

తల్లిపోతే ఆరు నెలల దుఃఖం, తండ్రిపోతే సంవత్సరం దుఃఖం, అదే భార్య పోతే మరో భార్య వచ్చే వరకూ దుఃఖం, అదే సంతానం పోతే అది శాశ్వత దుఃఖం... చివరి దుఃఖం స్నేహితుడ్ని మోసం చెయ్యటం, స్త్రీని మోసం చెయ్యటం, కడుపు మీద కొట్టడం వంటి వాటి వల్ల శోకాన్ని పొందుతారు. నవనిధుల్లోని మనసునీ, శరీరాన్నీ ఛిద్ర చేసే ఆరు నిధులు వచ్చి మీద పడతాయి.

'అదిగో, ఇదిగో అంటుంటే'... శంఖనిధి లక్షణం అది

ఎన్నిసార్లు అడిగినా ఏదో కారణం చెబుతుంటే వారితో వృధా. అప్పటికే జరగవల్సిన డామేజీ జరిగిపోయినట్టే. ఊరికే దాని మీద ఆశపెట్టుకుని సమయాన్ని వృధా చేయద్దు. ఈ లోకం చాలా విశాలమైనది. కొత్త వ్యక్తుల పరిచయాలతో ముందుకు సాగితేనే తిరిగి పూర్వవైభవం సాధించగలరు. ఇవ్వాలన్నా, చెయ్యలన్నా ఒకసారి, రెండు సార్లు... మూడుసార్లు. ఆపై ఆశ పెట్టుకోవటం అనవసరం–

శ్రీలక్ష్మీనవనిధి కోసమే కాదు శ్రీ సరస్వతీ నిధి కోసం దర్శించండి

ధనం వల్ల పూర్తి సుఖం వుండదు...విద్య ద్వారా సకల సుఖాలు కలుగుతాయి. ధనం లేకున్నా విద్య వల్ల అమర సుఖాలు, కీర్తి లభిస్తాయి. కంచికి ఎనిమిది కి.మీ దూరంలో ఉన్న శ్రీమేధా దక్షిణామూర్తిని దర్శించండి.. విద్యాధనప్రాప్తిరస్తు.

ధర్మం గురించి మాట్లాడేవాళ్ళు... సుఖాలనిచ్చే మూడు నిధులను పొందగలరు

చేతకాని వాడే ధర్మం, న్యాయం గురించి మాట్లాడుతాడంటే అది అబద్ధం. ధర్మరాజు ఎన్నోసార్లు ధర్మం గురించీ, న్యాయం గురించీ మాట్లాడాడు. చివరకు లాభం లేదని యుద్ధం చేశాడు. సకల దుష్టులను హతమార్చాడు. ధర్మం గురించి మాట్లాడే వారితో జాగ్రత్త. ధర్మసంస్థాపన చేసేది వారే. అలాంటి వారికి కీడు చేస్తే సకల ధనరాసులు, మనఃశ్శాంతి పోయే ప్రమాదం పొంచి వుంది.

అలాంటి వారికి అసలు సమస్యే చెప్పద్దు... నీలనిధి వచ్చినా వద్దు

ఏదో అత్యవసరం వచ్చింది. గబగబా వెళ్ళి ఇబ్బంది చెప్పటం సహజం. వారేదో చేస్తారని. కానీ అలా కాకుండా 'అసలప్పుడే ఎందుకు చెయ్యలేదు... ఏం పనులు చేస్తారు.. పీకల మీదకు వచ్చాక ఇప్పుడా? అబ్బే అది చాలా కష్టం' అంటూ చెప్పారంటే వాళ్ళు వేస్ట్. 100 రూపాయలకి అయ్యే పనిని అయిదు వేలయినా ఇచ్చి ఖర్చు పెడతానన్నా చెయ్యరు. వినగానే ఒక్క నిముషంలో సొల్యూషన్ చెప్పగలిగిన వారే మీ అసలు వెల్‌విషర్స్. పై విధంగా మాట్లాడితే వారిని దూరంగా ఉంచండి. నిజంగా వారి వల్ల కోటి లాభం వచ్చినా భవిష్యత్తులో వారి వల్ల పదికోట్ల నష్టం వస్తుందని తెలుసుకోండి.

మహాపద్మనిధి చేరువులో సంధికి ఒప్పుకోకూడదు

ధనం కోసం.. ఆధిపత్యం కోసం.. పగ కోసం ఏదైనా సరే గొడవ అయితే జీవితంలో ఎదుగుదలకి ఖచ్చితంగా అడ్డంకే. అది తెలుసుకున్నవారు సంధి అంటే ఒప్పుకోవటం చాలా మంచిది. దుర్యోధనుడ్ని ఎన్నిసార్లు ధర్మరాజు సంధి అడిగాడో తెలుసా... యుద్ధం ముందు, భీష్మడి మరణం తరువాత, ద్రోణాది కర్ణుల మరణం అనంతరం కూడా చెప్పాడు... కానీ ఒప్పుకోలేదు. చివరికి దుర్యోధనుడు మడుగులో దాక్కున్నప్పుడు బైటికి పిలిచిన తర్వాత మాత్రం ఇక సంధి లేదని చెప్పాడు. ఒక్కోసారి సంధి అంటే అర్థం.. అన్ని శక్తులు వుండి కూడా ఎదుటి వారి అహాన్ని పెంచి వారి శక్తులను తగ్గించటానికే వేసే ఎత్తుగడ కూడా. సంధి అనగానే కాలర్ ఎగరేయకుండా ఒప్పుకోవటం ధనవంతుల, సుఖవంతుల లక్షణం.

ఊడ్చేసి తినద్దు... మకర నిధి వస్తుంది

చాలా మంది భోజనపాత్రలోని పదార్థాలను ఎంగిలి చేత్తో ఊడ్చేసి, నాకేసి తినేస్తారు. కానీ అది తగదు. ఆహారం వృధా చేయటం అనుకుంటారు. కానీ కొద్దిగా ఉంచండి. పూర్వకాలంలో అతిథి వస్తాడని, అసలు రాడని తెలిసినా ఓ మనిషి భోజనం ఉంచే వారు. అందులో పరమార్థం కంటికి కనిపించని అనేక జీవులకు ఆహారం అవుతుంది. మరుసటి రోజున, ముఖ్యంగా రాత్రిపూట ఓ ముద్దయినా ఉంచండి. రాత్రిపూట బలిదేవతలు, క్షేత్ర దేవతలు నడి ఇంటనుంటారు. వారికి ఆ గృహంలో ఓ చిన్న మెతుకు కూడా లేకపోతే తిట్టుకుని వెళ్తారు. అలాగే దానం ఇచ్చేటప్పుడు ముఖ్యంగా బియ్యం దానం

విషయంలో గిన్నెతోనో, సోలతోనే ఇవ్వాలి. మొత్తం పోసుకోకుండా కొద్దిగా మిగల్చమని చెప్పి వాటిని తిరిగి బియ్యంలో కలపాలి. తినేది మనం కాదని పనికి మాలిన బియ్యాన్ని దానంగా ఇచ్చే దానం దానమే కాదు. అంది మకరనిధిని ఆహ్వానించటమే.

అంతమందిని ఎందుకు పూజించాలి?

తల్లి, తండ్రి, బాబాయి, పెద్దమ్మ, బంధువులు, స్నేహితులు అలా అందర్నీ ప్రేమించి, గౌరవించటం బట్టి వారి నుంచి అందాల్సినవి అందుతున్నాయి. దేవుళ్ళూ అంతే.. అంతమంది వుంటారు. అంతమందా అనేవారి మాటలు వినటం కూడా దోషమే. బంధువర్గం కలిగి ఉండటం కూడా మహా సుఖనిధే అవుతుంది.

'సారె' పంపేటప్పుడు నాశి రకం పంపొద్దు... శంఖనిధి వస్తుంది

అత్తవారింటికి వెళ్ళేటప్పుడు ఆడపిల్లకి సారె పెట్టడం.. అందులో భాగంగా కొన్ని పదార్థాలని అందరికీ ఇవ్వటం సాంప్రదాయం. కడుపు చలువ. అలాపెట్టే పదార్థాలని నాశిరకం పెట్టి పంపుతుంటారు. మీ అమ్మాయి ఇచ్చిన వాటిని ముత్తైదువులు ఒక్కసారి చూసి ఓ పక్కన పడేస్తారు. ప్రయోజనం ఏముంది? మనం మాత్రం మినరల్ వాటర్ తాగుతాము.. దేవునికి మాత్రం పంపునీరు పట్టి పోస్తాం. మళ్ళీ అన్ని కష్టాలు, సమస్యలని మొరపెట్టుకుంటాము.. మార్పు రావాల్సింది ఇంటివారిలో.

గృహంలో చెట్టు ఉంటే మీరు పద్మనిధిని పొందినట్టే

హోమం కాన్న పవిత్రమైనది మొక్క నాటడం. మొక్కనాటి సంరక్షించటం. ఆ మొక్కతో పాటే మీ ధనం పెరుగుతుంది. గృహంలో వేసిన మొక్క ఖరీదు ఎంత తక్కువ లెక్కవేసినా సుమారు నలభై లక్షలు. అదిచ్చే గాలి, ఆక్సిజన్, నీడ.... అలా ప్రతిది కలిపితే ఓ చెట్టు మనిషికిచ్చేది అంత. చెట్లు నాటండి... ధనం ఎలా వృద్ధి అవుతుందో మీరే గమనించండి. మనిషికి తనని నడిపించే కాళ్ళ మీద కృతజ్ఞత వుండదు. కళ్ళ మీదా, తినే నోరు మీదా... అలాగే శరీరంలోని ప్రతి అవయవం ద్వారా ఎంతో కొంత ఉపయోగం పొందుతున్నాడు. అయినా కృతజ్ఞత వుండదు. చూడకూడనివి చూస్తాడు, వెళ్ళకూడని ప్రదేశాలకి కాళ్ళని తీసుకెళ్తాడు. ఆఖరికి భరించలేని, తినకూడనంత తిని శరీరానికి చేటు తెస్తాడు. కానీ చెట్టు అలా కాదు. తనని నాటిన వారికి పూర్తిగా కృతజ్ఞత చూపించి ఆద్యంతం వారికి ఉపయోగపడటమే కాక తన చుట్టూ ఉన్న వారికి కూడా ఉపయోగపడుతుంది. తన నీడలో వారికి సేద తీరుస్తుంది.



ధనంతో ఆటలు కుందనిధిగా వచ్చి ప్రాణం మీదకి తెస్తుంది

పూర్వకాలంలో ఓ వ్యాపారి బాగా ధనం సంపాదించి కోశాగారంలో దాచుకున్నాడు. తను పోతే ఎవరికివ్వాలో రాసుకున్నాడు. అది కొడుక్కి చెప్పాడు. దాంతో పెద్దకొడుకు ఎంతో ప్రేమతో చూసేవాడు. ఓసారి తేడా వచ్చింది అంతే ఆ వ్యాపారి కోశాగారం వద్దకెళ్ళి తన తర్వాత పెద్దకొడుకు కాదు చిన్నకొడుక్కి అని మార్పించి చిన్నకొడుకు దగ్గరకు వెళ్ళాడు. మళ్ళీ అక్కడా తేడా వచ్చి కోశాగారం వద్ద కెళ్ళి మళ్ళీ పెద్ద కొడుక్కి మార్పించాడు. అలా రెండుమూడు సార్లు జరిగింది. ఓసారి చిన్న కొడుకు గొంతు పిసికి చంపి ఆత్మహత్యగా చూపించి, మళ్ళీ తన పేరు మార్చకుండా హతమార్చాడు. చూశారా.. ధనం చూపించి ఆటలాడితే ప్రాణాలకే హాని. అందుకే అతిగా నగలు, ధనం పరుల పడకుండా ముఖ్యంగా ధనం లేని వారి వద్ద అతిగా ధన అహం చూపించకండి. ప్రాణం మీదకు తెచ్చుకోకుండి. స్త్రీకే కాదు గుట్టు... ధనానికి కూడా చాలా గుట్టు అవసరం.

ఐక్యతే నవనిధి ఆరు దోషాలని దూరం చేస్తుంది

మీరొక్కసారి లెక్క వేసుకోండి. మీకు బాగా ఆప్తులు ఎంతమంది వున్నారో (ప్రస్తుతం) మీకే ఆశ్చర్యం కలుగుతుంది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. అదృష్టం, దురదృష్టం, ద్వేషాలు, పాపపుణ్యాలు ... ఈ జన్మలోవి, గత జన్మలవి. మన తల్లీ, తండ్రి చేసినవి. వీటన్నింటిని ఏదో ఒక రూపేణా అనుభవించే తీరాలి. కానీ అందులో అనగా మనం కలసి వున్న వారితో అదృష్టవంతులుంటే మనకి దోషాలు తగలవు. కేవలం సినిమాల్లోనే చూసే మండువా ఇల్లు గుర్తుండే వుంటుంది. నాలుగు ద్వారాలుంటాయి.. మధ్యలో ఖాళీ.. వర్షం పడితే అలా ఇంట్లో కూర్చుని ఆనందించవచ్చు. అంతవరకే తెలుసు. కానీ అందులో పరమార్థం.. ఉమ్మడిలో నష్టజాతకులుంటే బాధలు పడతారని మిగతా ముగ్గురిలో ఎవరు అదృష్టవంతులైనా మిగిలిన ముగ్గురికీ దోషాలు తగలకుండా పిల్లాపాపలతో సుఖంగా వుంటారని అలా ఇల్లు నిర్మించి నలుగురికీ ఇచ్చేవారు. అందులో పరమార్థం, కలిసి వుంటే దురదృష్టం కూడా అదృష్టంగా మారుతుంది. అది ఏ అనుబంధమైనా సరే.

మీ వంశంలో వారికి కుంద, ముకుంద నిధులనివ్వకండి

అది ఏ ఋణమైనా సరే. ఋణమంటే ధనమొక్కటే కాదు. ఏడుతరాల వరకూ అనుభవించాల్సిందే. చేసిన వాళ్ళు బాగానే వుంటారు. వారికి పుట్టే సంతానం వారి జీన్స్ పంచుకున్నట్టే. అనగా రోగాలూ, ఆరోగ్యం పంచుకున్నట్టే. అంతే గాక పూర్వీకులు చేసిన పాపాలకి కూడా బాధ్యత వహించల్సిందే. వారి ధనం, కీర్తి వాడుకున్నప్పుడు తప్పదు. వారి చేసిన పాపాలు వారి సంతానానికి, మీరు చేసిన పాపాలు మీ పిల్లలకి తప్పదు. తప్పవు కూడా. మీ తర్వాత తరాల వారికి కుంద, మిశ్రనిధులు రాకుండా ఉండాలంటే అలాంటివి చెయ్యకండి. అందుకే మీరెన్ని బాధలు పడ్డా మోసం, నీచం, నీకృష్టం చెయ్యకుండా వుంటే మీ సంతాన అభివృద్ధికీ, సుఖాలకీ కొదవ ఉండదు.

చాదస్తం కాదు.. జాగ్రత్త. అదే పద్మ, నీలనిధులు

చిన్నప్పుడు తల్లి ఒకటికి పదిసార్లు చెబుతుంది. రోడ్డు పక్కగా రా.. దాటేటప్పుడు అటూ ఇటూ చూసుకో అని. చదువుకో.... బాగా చదువుకో..... అని పదే పదే చెబుతుంది. అప్లికేషన్స్ రాసేటప్పుడు ఒకటికి పదిసార్లు క్రాస్ చెక్ చేసుకో అని త్రండి పదే పదే చెబుతాడు. అత్తారింటికి పంపేటప్పుడు తల్లి పదే పదే మంచి చెడుల గూర్చి, ఏ విధంగా అత్తవారింట మలుచుకోవాలో చెబుతుంది. అలా చెప్పటం చాదస్థం కాదు. జాగ్రత్త. చిన్నతనంలో అ అంటే అమ్మ, ఆ అంటే ఆవు అని పదే పదే వ్రాయించేది గుర్తు ఉండటానికి. అలాగే జాగ్రత్తలు చెప్పేది గుర్తుపెట్టుకోమనే. దాన్ని చాదస్థంగా భావిస్తే నష్టపోయేది తమరే.... అనగా మనమే.

ఆశ... గమ్యం వదలద్దు..
సుఖాలనిచ్చే మూడు నిధులు వదిలిపోతాయి

ఓ సినిమాలో కుర్రాడు ప్రమాదంలో సముద్రం మధ్యలో చిక్కుకుపోయాడు. అతనితో పాటు పులి. దాని నుండి తనను తాను రక్షించుకుంటూ ఒడ్డుకు చేరాలని తపన పడతాడు. అది ఓ నవలగా, సినిమాగా తీసిపారేయవద్దు. అదే ప్రదేశంలో అలాగే మనం వుంటే... ఆలోచించండి.. అంతకన్నా పెద్ద సమస్యలు కావుగా మనవి. సమస్య వచ్చినప్పుడు మార్గం అన్వేషించాలి. చాలా మార్గాలుంటాయి. ఒక్క దుర్మార్గం తప్ప ఏ మార్గమైనా ఎంచుకోండి.. ఖచ్చితంగా గెలుస్తారు.. దానికి వుండాల్సింది ఆ సినిమాలో చూపించినట్టు 'డోన్ట్ లూజ్ యువర్ హోప్'. ఎంత గొప్ప వాక్యమో అది తెలుసా? దాన్ని గుర్తుంచుకుంటే సమస్యలకి భయపడరు. సమస్యకి భయపడితే, ఆ సమస్య నవనిధులలోని ముఖ్యమైన మూడు నిధులని లాగేసుకుంటుంది. ఆత్మ రక్షణ కన్నా ఎదురుదాడి ఎప్పుడూ విజయానికి మార్గం అవుతుంది.

శత్రునాశనానికి చెయ్యాల్సిన దానం..
మహాపద్మనిధి లభించే దానం

చండీహోమం చేయించే శక్తి లేనప్పుడు దుర్మార్గుడైన శత్రువు నశించటానికి దానం గూర్చి ధర్మరాజుకి భీష్ముడు చెబుతాడు అనుశాసనిక పర్వంలో. "యుధిష్టరా.... అన్నదానం చేసే సుఖాలు, వాహన దానం చేస్తే కామ్యదానమే. అలాగే సంతానం కావాల్సిన వారు గొడుగులని, ఇంకా బాటసారులకి దాహార్తిని తీర్చాలి. ఇవి చేయటం ద్వారా కీర్తి కలిగే సంతానం కలుగుతుంది. లోకకంఠకుడైన వాడూ, ధర్మాన్ని తప్పిన వాడి గురించి ఉప్పును దానం చేస్తే నశిస్తాడు. అదే ధర్మపరుడి నాశనం కోరి చేస్తే తన నాశనాన్ని తానే పొందుతాడు.

పద్మ, మహాపద్మనిధులు వచ్చే రహస్యం

త్రాగుడు, పేకాట, గుర్రపుపందాలు, అమ్మాయిలు... ఇంకా ఎన్నో వ్యసనాలు. వాటన్నింటి వల్లా ఆరోగ్యం, ధనం, గౌరవం పోతాయి. అంతకుమించిన నష్టం జరిగేది కోపం వల్ల, ఆవేశం వల్ల. రెచ్చగొట్టే మాటల వల్ల. దాని వల్ల ఉన్న వ్యసనాలు పెరుగుతాయి. ఆర్థికంగా, సామాజికంగా మీరు చులకన అవుతారు. అవతల వారు ఎంత నీచులైనా సరే వారి గురించి మాట్లాడితే, పౌరుషంగా నిందిస్తే, తప్పు వారిదయినా మీ మీదే చెడు అభిప్రాయం కలుగుతుంది. కావాలని వారు రెచ్చగొట్టినపుడు మీరు రెచ్చిపోవటమే వారికి కావాల్సింది. మనం అన్నింటినీ గమనించాలి. మాటలు కాదు, చేతలని మాత్రమే చూపాలి. అప్పుడు కూడా సరళవచనంలో. అప్పుడే మీకు హాని చేసేవారికి అడ్డుకట్ట వేయగలరు. చేస్తే చేసే పనిని నోటికి కూడా చెప్పద్దు. అదే విజయ రహస్యం.

ఏదైనా కోల్పోండి..... నవనిధులైనా సరే...

డబ్బు పోవచ్చు.. మర్యాద పోవచ్చు.. నలుగురిలో చిన్న అవ్వచ్చు. వారందరూ మీరెలా నష్టపోయారో ఆలోచించరు... లేదు అంతే. పోగొట్టుకున్నారంతే. మీరు సత్య హరిశ్చంద్రులైనా, రారాజు సుయోధన సార్వభౌముడైనా, కుబేరుడయినా ఒకటే మాట. ఆఁ వాడిదేముంది. ఇదే మాట కురుక్షేత్ర మహా సంగ్రామంలో రెండు కాళ్ళు కూలిపోయి పడినప్పుడు ఆటవికులనుకున్నారు. అంత వరకు దుర్యోధనుడంటే భయం.. మహా భయం. అలాంటిది తేడా రాగానే రావాల్సిన అన్ని మాటలు వచ్చేసాయి. కాన ఇది జీవితం.. ఏదీ పోగొట్టుకోవద్దు. అన్నీ పోగొట్టుకున్నా పాండవులు తమ వారి వల్ల.... అనగా శ్రీకృష్ణుడు, ఋషులు, తాపసులు, ప్రజల వల్ల తిరిగి అన్నీ పొందారు. ధనం మాత్రమే కాదు.. చుట్టు ఉన్న వారి నెవ్వరైనా.. ఎంత చిన్నవాడైనా వదలుకోవద్దు. అప్పుడే పై కష్టాలు రావు. పోయినవి చెప్పి పోవు. దుర్యోధనుడు పాండు తమ్ముళ్ళని దూరం చేసుకోవటం వల్లే శకుని పగకి అవకాశం దొరికింది. పాండవులని తిట్టడం వల్లే శ్రీకృష్ణుడు కోపించాడు. కాన అందరినీ మీతోనే వుంచుకోండి. దానికి ఒక్కటే మార్గం .. మిత భాషణం.

వ్యాపారం ఊహించని విధంగా పడిపోతోందా.... నిరాశనిధిని దగ్గరకి రానీయవద్దు

దిష్టి దోషం చాలా వుంటుంది. నరుల కంటికి నల్లరాయి పగిలిపోతుంది. వ్యాపారం సడన్‌గా తగ్గితే మంగళవారం, గురువారం కుంకుమను నీటిలో కలిపి దిష్టి తీసి ఎవరూ తొక్కకుండా ఉండే ప్రదేశంలో పారపోయండి. రోజూ కొట్టు కట్టేశాక దీపం వెలిగిస్తారు కదా.. వెలిగించటానికి ముందు నాలుగు జీడి పిక్కలు వేయండి. దుష్టశక్తులు, నరదృష్టి తొలగిపోతుంది.



అలా ఇచ్చి వ్యాపారం చెయ్యద్దు.. నవనిధులలోని దరిద్రం చుట్టుకుంటుంది

నేనొకసారి నా మిత్రుడితో సరుకుకోసం వెళ్ళాను. ఖాళీ చెక్కు అడిగాడు. నేను అలా ఇవ్వద్దని నా మిత్రునికి సైగ చేశాను. నమ్మకం లేకపోతే సరుకే అప్పు ఇవ్వడు. చెక్కు అడుగుతున్నాడంటే అది తేడా అని అర్థమయింది. వాడు తన మానాన తాను మాట్లాడుతున్నాడు. మా వాడిని మీ ఊరెక్కడ? మీ అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు ఏం చేస్తుంటారు. ఎక్కడా? అలా అన్ని వివరాలు అడిగాడు. మా వాడు చెప్పాడు. నేను బైటికొచ్చాక చెప్పాను. నీ యోగక్షేమాలు అడిగాడనుకుంటున్నావా? అతను తేడా వస్తే ఏం చెయ్యవచ్చో అని అన్నీ కనుక్కుంటున్నాడు. వ్యాపారం పారదర్శకాలతో వున్నవాడితో చేయ్. అలాంటివారితో చేస్తే అధిక రేటు వేస్తాడు. ఏమాత్రం తేడా వచ్చినా అసలుకి వడ్డీ కలుపుతాడు. చెప్పిన రేటు కంటే ఎక్కువేస్తాడు. నాసిరకం అంటగడతాడు. డబ్బు కట్టకపోతే ఇష్టం వచ్చినట్టు అంకె వేసి రాసి వేస్తాడు. ఆ తర్వాత నువ్వు నవ్వుల పాలవుతావు. అప్పుతో వ్యాపారం చేసేటప్పుడు ఇచ్చేవాడి దురుద్దేశ్యం తెలుసుకోలేకపోతే ఇబ్బంది పడతావని చెప్పాను. అయినా వినలేదు. తర్వాత జరిగిందేంటో నేను రాయక్కర్లేదనకుంటా. నవ నిధుల్లో సుఖాలనిచ్చే వాటిని చాలా కోల్పోయి కష్టాలను, బాధలను మిగిల్చే వాటిని పొందాడు.

న్యాయం జరగటం లేదని వాపోవద్దు..తప్పుడు, చెడు దోవలో వెళ్ళి చెడు నిధులని పొందేలా చేసుకోవద్దు

అందరికీ న్యాయం చెయ్యటం భగవంతుడి వల్ల కాదు. ఈ మాటలన్నది విక్రమాదిత్యుడి సర్వ సైన్యాధ్యక్షుడు. ఒకసారి ఒకామె నాకు న్యాయం జరగటం లేదు.. సంవత్సరాలుగా తిరుగుతున్నానని చెప్పింది. అది విన్న విక్రమాదిత్యుడు సైన్యాధ్యక్షుడ్ని 'ఎవరని?' అడిగాడు. ప్రభూ భగవంతుడు కూడా మీ దుస్తులు వేసుకుని న్యాయం చెయ్యాలన్నా అందరికీ న్యాయం చెయ్యలేడని చెప్పాడు. న్యాయం ఎవరో చెయ్యరు. మనకి మనమే న్యాయం చేసుకోవాలి. ఆలోచించాలి... సమర్ధుడైన వానికి పనిని అప్పచెప్పాలి. అప్పుడే న్యాయం జరుగుతుంది. అన్యాయం భయపడుతుంది. కష్టం వస్తే ధర్మం గురించి ఆలోచించటం కన్నా ఎదురుదాడి ఉత్తమమని భీష్ముడు ధర్మారాజుకి చెప్పాడు. న్యాయం జరగనప్పుడే కళ్ళమ్మట నీళ్ళు వస్తాయి. ఆ నీళ్ళకే సర్వనాశనం అవుతారు ఎంతటి వారైనా. అందుకే అన్నారు. కాళ్ళు తడవకుండా సముద్రాన్ని దాటచ్చుగానీ, కంట తడిపెట్టకుండా సంసారాన్ని ఈదలేమని– కొన్ని పరిస్థితిల్లో ధర్మాన్ని మీరినా పరవాలేదు. కానీ న్యాయపరంగా మీరవద్దు. మీరితే ఏ కార్యం చెయ్యలేరు. చెడు నిధులు వచ్చి చేరే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

పుట్టుకతోనే పద్మ, నీలనిధి అంశాలతో సంతానం కలగాలంటే

స్త్రీకి భర్తని అనుసరించటమే పరమధర్మమని యజ్ఞవల్క్య మహర్షి శెలవిచ్చాడు. స్త్రీకి ఋతు లేదా రజో దర్శనమైన తొలిరోజు నుంచి పదహారవరోజు రాత్రి వరకు సంతానం కొరకు ఆమెతో కూడాలి. అలాగే నాగదోషాలున్నా కూడా సంతానం ఆలస్యమవుతుంది. అలాంటి వారు నాగేంద్రస్వామి ఆలయంలో, శివాలయంలో, శ్రీవిష్ణుఆలయాలలో ఒక్క నిద్ర చేయాలి. పాలతో చేసిన పదార్థాలను, పుస్తకాలను పంచటం ద్వారా చక్కటి సంతానం కలుగుతుంది. భగవంతుడు ధనం లేకుండా చేసి ఇంకా అనేక కష్టాలు పెట్టి పుణ్యాత్ములకి పరీక్ష పెడతాడు. అలాగే సంతానం ఆలస్యం చేసి భార్యాభర్తల అనుబంధానికి పరీక్ష పెట్టి వారి ద్వారా అకుంఠిత కీర్తి, ప్రతిష్ఠలను తెచ్చే సంతానాన్ని ఇస్తాడు. చరిత్ర తిరగేయండి. ఎన్నో వ్రతాలు, పూజలు, దానాలు చేసిన తర్వాత పుట్టిన వారు ఎంతోమంది భూమి వున్నంత వరకు కీర్తి, ధనం సంపాదించారో తెలుస్తుంది.

కుందనిధి తాలూకు ఆర్థిక బాధలు సమసిపోవటానికి

ధనమే గౌరవాన్ని ఇస్తుంది. ఆత్మాభిమానాన్ని నిలుపుతుంది. మొదట్నించీ లేకపోతే పర్వాలేదు. మధ్యలో పోతే ఆ బాధ అనుభవించే వారికే తెలుస్తుంది. సుబ్రహ్మణ్యస్వామి అట్టి స్థితినీ, సకల దరిద్రాలనీ పోగొడతాడు.

నమ్మితేనే చేయండి. లేకపోతే వద్దు. ఒకడు పదిబావులు తవ్వించాడంట. దేనికంటే దేనిలోనైనా మంచినీళ్ళు పడకపోతాయా అని. కానీ ఎందులోనూ పడలేదు. ఓ రోజు కనకదుర్గ, ఓ రోజు వేంకటేశ్వరుడు, మరో రోజు శివుడు, ఇంకోరోజు ఇంకొకరు... భగవంతుడొక్కడే. ఆ విషయం వదిలెయ్యండి. అయితే నమ్మకం గొప్పది. ఓపిక ఇంకా గొప్పది. షష్ఠి రోజున సుబ్రహ్మణ్యస్వామికి 11 రకాల ద్రవ్యాలతో అభిషేకం చేయించండి. నలభై ప్రదక్షిణలను చేయండి. అలా నలభై షష్ఠి రోజులను చేయండి. పూర్వజన్మ, ఈ జన్మ పాపాలు తొలగిపోతాయి. మొదటి షష్ఠికే మీ కోరిక సిద్ధించవచ్చు. నవనిధుల్లో పద్మనిధి వచ్చేటప్పుడు కష్టాలను, శోకాన్ని పెడతాడు. ఆ శోకమే, కష్టాలే మీరు చేసినవి లేదా పూర్వజన్మలో మీ పూర్వీకులు చేసిన పాపాలు పోవటానికి. ఆపై పద్మనిధి, మహాపద్మనిధి పొందాక లోగడ చేసిన తప్పుల చేయద్దు. చేస్తే శాశ్వత కుంద నిధి తథ్యం.

ముకుందనిధి దోషాల తాలూకూ సకల వ్యధలు, సమస్యలు పోవటానికి

మనం చేసిన దోషాలే... ఆ దోషాలే శాపాలై పట్టి పీడిస్తాయి. కష్టాలూ, బాధలూ, శోకాలు వచ్చినప్పుడే మనం గతంలో ఏం చేశామో లీలగా గుర్తుకు వస్తాయి. అయినా మొండిగా ఆ శోకబాధల్లో వుండిపోతాము. ధనంగానీ, కష్టం గానీ, సుఖాలు గానీ, శోకం గానీ, సంతోషం గానీ... చేసే, చేసిన

ఖర్మలను బట్టే వస్తాయి. వేదశాస్త్ర ప్రకారం కష్టసమస్యలన్నీ తినకూడనివి తినటం, త్రాగకూడనివి త్రాగటం, పక్కవారి సొత్తును ఆశించటం, చెడుకు వెళ్ళటం, చెయ్యకూడని పనులు చెయ్యటం, వారితో కలవటం ద్వారానే వస్తాయి. ఆ తర్వాత భగవంతుణ్ని, పక్కవారిని నిందించటం ఇంకా దోషం. కాన అలా బాధలు పడేవారు ముకుందనిధి కలిగే దోషాలు పోవటానికి ప్రతి అమావాస్యకీ, పౌర్ణమికీ తెల్లని పదార్థాలను దానం చెయ్యాలి.

వాడన్నీ చేసేది పాపాలే అయినా సుఖంగా..... పద్మనిధి ధనం వర్షంలా పడుతుంటే

ఎన్నో పాపాలు చేసినవారు మహా ధనసుఖాలను పొందుతుంటారు. వారిది పద్మనిధి తాలూకా ధనం కాదు. కుంద నిధి, ముకుంద నిధుల ధనమది. అందరూ అనుకునేదే.. నేనెంతో ధర్మంగా వున్నాను... నాకేంటీ కష్టాలని. నెలంతా పనిచేసి ఒకటో తారీకు ఫలం పొందినట్లే జన్మ జన్మల ఫలం వుంటుంది. అధర్మం చేస్తే ఎంతటి వారయినా కూలక తప్పదు. వారి విజయం తాత్కాలికం. మీ కళ్ళ ముందు ఎంతోమందిని చూసి వుంటారు. వేల లక్షల కోట్లు వున్న వారు ఒక్కరోజులో ఎలా రోడ్ల మీదకి వచ్చారో. రత్నాలకి పుట్టిల్లయిన త్రికూట పర్వతమే రక్షగా... సముద్రమే పరిఘగా..... రాక్షస కులానికి అగ్రగణ్యుడు, కోటి లింగార్చన చేయువాడు, అనంతమైన తపఃశ్శక్తి కలవాడు... పార్వతీదేవినే అడిగిన వాడు.. రావణాసురుడు. ఏమయ్యాడు? రోజుల్లోనే కూలిపోయాడు.

ఇక శ్రీరామచంద్రుడ్నే తీసుకుంటే అంబరీషుని శరీరంలో ప్రవేశించినందుకు భూమిపై పుట్టాలని శాపాన్ని పొందాడు. శివుడు ఆత్మలింగాన్ని అడుగుదామంటే మనసు మార్చి పార్వతీదేవిని రావణాసురుని చేత అడిగించినందుకు భార్యావియోగ మహా దుఃఖ పడాల్సి వచ్చింది. కాన తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించక తప్పదు. మానవ జన్మ ఇచ్చింది జన్మ జన్మల పాపాలని కడుక్కోవటానికి... అంతేకానీ పెంచుకోవటానికి కాదు. ధనం మాత్రమే సుఖమనుకోవటం సబబు కాదు. లక్షల కోట్లకన్నా మధ్యతరగతికి మహా ధనవంతుడికీ మధ్యనుండే జీవితం నిజమైన స్వర్గం. నిజమైన స్వర్గానికి రక్ష దైవపూజ, దానాలు చేయటం, ఈర్ష్యా అసూయలు, ఆశలు లేకపోవటమే.

ధనం విషయంలో సకల పురాణ ఇతిహాసాలు ఒక్కటే చెప్పేది. ధర్మ సంపాదన ద్వారా వచ్చే ధనం నూతి నుండి తీసే నీరు వంటిది. ఎంత తీసినా ఇంకా వుంటుంది. కావాల్సినంత తోడుకోవచ్చు. అదే అధర్మ సంపాదన వర్షం లాంటిది. పడినప్పుడు బాగానే వుంటుంది. ఆగిపోయినప్పుడే వుంటుంది అసలు సిసలు నరకం. ధనం చాలినంత లేకపోతే దరిద్రం. ఎక్కువైతే నరకం. మధ్యస్థం మహా ప్రశస్తం.



కష్టాలను తెచ్చే మిశ్ర, కుంద నిధులు శాశ్వతం కాదు

పాండవులు అరణ్యవాస, అజ్ఞాత వాసాలకి అడవులకి వెళ్ళినపుడు ధర్మరాజు ధౌమ్యునితో అంటాడు. 'అయినవారు, పక్కనున్న వారు ఇంత చేస్తారని అనుకోలేదు. ఎన్ని కష్టాలు, మరెన్ని వ్యధలు పడాలో.... ఇటువంటి కష్టాలు ఎవరికీ వద్దు' అని.

దానికి ధౌమ్యుడు "ధర్మరాజా! గోతులు తీసేవారు ఎప్పుడూ పక్కనే ఉంటారు. అంతేగాని దూరంగా వుండేవారూ, గాల్లోంచి వచ్చి ఎవరూ గోతులు తీయరు. ఇక కష్టాలంటావా... సకల ఇతిహాసాలు నీకు తెలుసు. చదువుకున్నదీ, నేర్చుకున్నదీ దేనికి? చదవమని, వినమని నాలాంటి వారు ఎందుకు చెప్పేది? కష్టాలొచ్చినప్పుడు ముందు తరాల వారు పడ్డ మహాకష్టాలను తలుచుకుని పొరపాట్లు చెయ్యవద్దనీ...వారిలా సమస్యలను ఎదురించి ముందుకు సాగి విజయాన్ని సాధించమని. హైహయులు ధనమున్న ప్రతివార్ని బెదిరించారు. ఎంతోమందిని చంపి ధనాన్ని లాక్కున్నారు. కనీసం వారి పిల్లలని కూడా వదలిపెట్టలేదు. కడుపులోని బిడ్డలని కూడా వదలలేదు. ఆఖరికి హైహయులకి భయపడి కన్నబిడ్డని వంద సంవత్సరాలపాటు తొడలో పెట్టుకుని జన్మనిచ్చింది... అంతకు మించిందా నీ కష్టం (శ్రీమహాభారతంలో వుంది. చదివితే అసలు కష్టాలంటే ఏమిటో మనందరికీ తెలుస్తుంది.)

హరిశ్చంద్రుడు పెళ్ళాంబిడ్డల్ని అమ్ముకున్నాడు. విశ్వామిత్రుడు కుక్క మాంసం తిన్నాడు. అంతకు మించినవా నీ కష్టాలు? ధర్మరాజా... కష్టాలని గెలిచినవాడే మహాత్ముడు, చక్రవర్తి అవుతాడు. సకల సుఖాలనీ పొందటానికి అర్హుడవుతాడు. శ్రీమహావిష్ణువు లక్ష్మీదేవి అంశలతో భూమిపై జనులకి నవనిధులని ఇచ్చాడు. అందులో మహా సుఖాలనిచ్చే సంపదలు కొన్నింటినీ, అహాన్ని అహంకారాన్నీ పెంచే మరికొన్ని సంపదలిచ్చి వారికి వారే నాశనాన్ని చేసుకునేలా చేశాడు. నీవారందరికీ, నీకూ మహా వైభవోపేతమైన సుఖాలనిచ్చే నవనిధులలోని మూడు నిధులనిస్తాడు. అది తథ్యం. ధర్మరాజా... ఓపిక, సహనాలను భూదేవినీ, సూర్యదేవులనీ చూసి నేర్చుకోవాలి. దేనికీ చలించరు. అందుకే వారు ప్రత్యక్ష దైవస్వరూపాలయ్యారు. కాన ఓపిక, మౌనం, సహనం అన్నవి కష్టాల్లో ముఖ్యసూత్రాలు. అవి పాటిస్తే చతుస్సముద్రవేలావలయుతమైన ఈ భూమండలం నీదే' అని అన్నాడు.

ఆప్తులైన వారికోసం శంఖనిధి దోషం పోవటానికి చెయ్యాల్సిన దానం

అత్యంత రహస్యమైనది. కొంతమందికి మాత్రమే తెలిసిన దానం. ప్రత్తి దానం. ఆప్తులైన వారి ఆరోగ్యం బాగు పడటానికి ప్రత్తి, ఇంకా ఇనుమును దానం చేయటం చాలా మంచిది. స్వయంగా

శ్రీమహావిష్ణువు నవనిధుల గురించి చెబుతూ గరుత్మంతునికి చెప్పిన దాన ఫలమిది. దానం దరిద్రాన్ని దూరం చేస్తుంది. పాపాల వల్ల బాధలు కలుగుతాయి. ఆ పాపాలు పోవటానికే దానం. ఆ దానం ఒక్కో కర్మకి ఒక్కో రకంగా వుంటుంది. రోగి కోసం, రోగి ఆరోగ్యంగా వుండటానికి ప్రత్తి, ఇంకా ఇనుము (అనగా ఇనుము కలిగి ఉన్న వస్తువుల) దానం అత్యంత శ్రేయస్సు. రోగి పేరు చెప్పి ఇచ్చిన వానికి కూడా ఆయుష్షు వృద్ధి. – ఇనుము దానంలో ఓ రహస్యం వుంది. యముని ఆయుధాలన్నీ ఇనుముతో చేసినవే. అందుకే ఇనుము దానం యమునికి ప్రీతికరం. ఆయన తన ఆయుధాలకి పని చెప్పడు.

కచ్ఛప, మిశ్ర నిధుల కోసం అమ్ముడు పోవద్దు

ధనం కోసం... సుఖాల కోసం... తాత్కాలిక ఆనందం కోసం... పదవుల కోసం, పడతుల కోసం ఈర్ష్య, అసూయలతో శల్యుడిలా అమ్ముడు పోవద్దు. కురుక్షేత్ర సంగ్రామం జరగబోతున్న సమయంలో శల్యుడు పాండవుల పక్షంలో చేరటానికి తన అపార సైన్యంతో కదిలాడు. కానీ మధ్యలో దుర్యోధనుడు స్వాగత సత్కారాలతో, అందమైన సుందరాంగులతో, దుర్లభసాధ్యమైన మధువుతో అతడిని కలిశాడు. శల్యుడు వాటికి వశమయ్యాడు. ఎన్నిరోజులు.. చివరికి ఏమైంది. సకలం సర్వనాశనం. ఆ కొద్ది క్షణాలు నిగ్రహించుకుని ఉంటే అమ్ముడు పోకుండా వుంటే అనేక సంవత్సరాలు నవనిధులలోని సుఖాలనిచ్చే ముచ్చటైన మూడు నిధులని ధర్మరాజు ఇచ్చేవాడు. తను తనవారితో మహాసుఖలని పొందేవాడు. ఇప్పుడైనా గుర్తుపెట్టుకోండి. ధర్మంవైపు వుంటే శాశ్వత సుఖాలు. నవనిధుల్లోని సుఖాలనిచ్చే మూడు నిధులు వస్తాయి. అదే అధర్మం వైపు వెళితే క్షణిక సుఖాలు. నవనిధుల్లోని దుఃఖాలనిచ్చే ఆరు నిధులు వస్తాయి. అలా వెళ్ళిన వారి జీవితం ఇప్పటికీ, ఎప్పటికీ అలానే దుర్భరంగా వుంటుంది. మారదు.

ఐశ్వర్యాన్ని తిరిగి తెచ్చే దానం

శ్రీవేంకటాచల తిరుమల శ్రీవేంకటేశ్వరుని దివ్యధామం. ఆ కొండని చూసి శ్రీమహావిష్ణువే మురిసిపోయి శ్రీమహాలక్ష్మీదేవితో దిగివచ్చి స్వామి పుష్కరిణి తీర్థాన నివశించాడు. ఆ పుణ్య తీర్థానికి వాయవ్య దిశలో వాయుతీర్థమున్నది. సకల రుద్రాది దేవతలు వాయు తీర్థంలో స్నానం చేస్తారు. ఆ తీర్థంలో సూర్యోదయానికి ముందు స్నానం చేసి పూజస్మరణ చేసి శ్రీభాగవతం గ్రంథాన్ని దానమిస్తే సకల దోషాలు పోయి కుబేరుడవుతాడు.

మొండి బాకీలు రావాలంటే... కుందనిధి దోషాలు పోవాలి

అప్పుల్లో మునిగిపోతే ఎంత నరకమో, రావాల్సిన ధనం రాకపోతే అంతకుమించిన నరకం. ఉండి ఏడ్వటం అంటే అదే. అలా మొండి బాకీలున్నవారు కోప ఆవేశాలకి లోనుకాకుండా ఏడు శనివారాలు శ్రీవేంకటేశ్వర స్వామికి ఎండు కొబ్బరిని నైవేద్యంగా సమర్పించి, వాటిని చిన్న చిన్న ముక్కలుగా చేసి పారే నీటిలో కలపాలి. అలా వేసినవి చేపలు ఇత్యాదివి తీసుకోవటం వల్ల మంచి జరుగుతుంది. చేపలు అగ్నిదేవుడి ధనాన్ని ఇవ్వకుండా తిప్పినందుకే మనం వేళాపాళా లేకుండా వాటిని వేటాడుతున్నాము. మత్స్యావతార రూపాన్ని స్మరించి నీటిలో కలపాలి. తద్వారా నవనిధుల్లో నాలుగో నిధి అయిన కుందనిధి దోషం పోతుంది.

మిత్రుడి శత్రువింటికి శుభకార్యానికి వెళ్ళవద్దు... పద్మనిధికి, కచ్ఛపనిధికీ కూడా చెడతారు

వ్యాపార వ్యవహారాల్లో శత్రువులు తాము గెలవాలనుకుంటే గృహంలో శుభకార్యాలకి శత్రువు మిత్రుడ్ని ఆహ్వానించటం పంచతంత్రంలో ఒకటి. ఆ బుట్టలో పడిపోవద్దు. వెళితే నీ మిత్రుడితో తేడా వచ్చినట్లే. తద్వారా సహాయ నిరాకరణ. పూర్వము జగదాక్షుడు అనేవాడు ఇలానే శత్రువు మిత్రుడ్ని గృహంలోని శుభకార్యానికి పిలిచాడు. పిలిచాడు కదాని వెళ్ళలేదు.తన మిత్రుడికి శత్రువు కాబట్టి. తన వాడితో పరిచయం పెంచుకుని లాభపడచ్చు... అటూ ఇటూ ఆడుకోవచ్చనుకున్నాడు. అయితే మిత్రుడి శత్రువు శుభకార్యం పేరున పరిచయాన్ని పెంచుకుని అన్ని విషయాలనీ లౌక్యంగా అడిగాడు. వెళ్ళిన వాడు స్వార్థంతో చెప్పేశాడు. ఈలోగా మిత్రుడికి తెలిసింది. ఆ తర్వాత దూరంగా వుంచాడు. ఆ ఏముందిలే అని జగదాక్షుడు దగ్గరికి వెళ్ళాడు. నా దగ్గరికి రావద్దు... నీ మిత్రుడికే ద్రోహం చేశావు. నాకు చెయ్యవని ఏంటి... బైటికెళ్ళమన్నాడు. రెండువైపులా చెడటమంటే ఇదే.

క్యారెక్టర్ పోగొట్టుకోవద్దు... అసల నీలనిధి రానేరాదు

కష్టాలు, సమస్యలు, బాధలు త్రిమూర్తులకే తప్పలేదు. వాటి గురించి ఆత్మవిశ్వాసం, నడవడికలను మార్చుకోవద్దు. పాండవులు అరణ్యవాసం, అజ్ఞాతవాసం, అవమానం. పచ్చిగడ్డలు తిన్నారు. ద్రౌపదీ దేవికి సకల రాజ్యం ఇస్తానన్నాడు. విరాట రాజ్యానికి రాణిని చేస్తానన్నాడు కర్ణుడు. అయినా కష్టాలలో ఉన్న ద్రౌపది ధర్మం తప్పలేదు. అందుకే సకల భూమండాలాన్ని ఏలే ధర్మరాజు పక్కన కూర్చుంది. ఇక కర్ణుడు... దుర్యోధనుడికి ద్రోహం చెయ్యనన్నాడు. కుంతీ పుత్రుడిగా ధరణీమండలం నాకు

అక్కరలేదన్నాడు. తనని చేరదీసిన దుర్యోధనుడితోనే విజయమైనా, వీరమరణమైనా అని అన్నాడు కర్ణుడు. చరిత్రలో స్వార్ధపూరితుడిగా మిగిలిపోనన్నాడు. తప్పు చేసే ప్రతివారు, చెడిపోయిన ప్రతి వారు కారణాలు చెబుతారు. అది నిజం కాదు. రోజుకి యాభైరూపాయలకి పనిచేసే వారున్నారు. నెలకి అయిదొందలకి గృహం తుడిచే వారున్నారు. వాళ్ళంతా ఎందుకు చేస్తున్నారు. సమస్యలు లేక కాదు. డబ్బు బాధలు లేక కాదు. నీతి తప్పకూడదని. కాన తప్పు.... అది ఎటువంటిదైనా సరే పరిస్థితులకి లొంగి చేస్తే ఆపై జీవితాంతం దుఃఖాలే. శ్రీమహావిష్ణువు శ్రీమహాలక్ష్మిద్వారా ఇప్పించే నవనిధుల్లో అత్యంత భయంకరమైన కచ్ఛప నిధిని పొందినట్లే. ఇంకా చెప్పాలంటే శనివారం రేవతి నక్షత్రం కలిసొస్తే ఎంతటి విషయోగమో అంతకు మించిన విషయోగం జీవితాంతం వుంటుంది.

మహాపద్మనిధి కోసం మహాకార్యాన్ని ఏ రోజు ప్రారంభించాలి

శ్రవణా నక్షత్రంలో సోమవారం, మూలానక్షత్రంలో ఆదివారం, ఉత్తరాభాద్రలో మంగళవారం, కృత్తికా నక్షత్రంలో బుధవారం, పునర్వసు నక్షత్రంలో గురువారం, పూర్వఫల్గుణి నక్షత్రంలో శుక్రవారం, స్వాతీ నక్షత్రంలో శనివారం... అలా కలిసి వచ్చిన రోజు ఆయా వారాల్లో చేపట్టే కార్యం రావణసంహారం తర్వాత జరిగే శ్రీరామపట్టాభిషేకమంత గొప్పదవుతుంది. అయా నక్షత్రాలలో కలిసి వచ్చిన వారాలు అమృత యోగమని జ్యోతిష్యశాస్త్రం శెలవిస్తోంది.

కష్టాల్లోనే ఎక్కువ పని చేయాలి...
ఆరు నిధుల దోషాలని తుడిచేసుకోవాలి

చాలా మంది సమస్యలు రాగానే డీలాపడిపోతారు. సమస్య సంగతి అటుంచి దిగులు పడితే వంద సమస్యలొస్తాయి. అరణ్య అజ్ఞాత వాసాల సమయంలో పాండవులు దిగులు పడి ఏడుస్తూ కూర్చోలేదు. అర్జునుడు శివుడ్ని మెప్పించాడు. నకుల సహదేవులు శాస్త్రాలను అవపోసన పట్టారు. ద్రౌపది గృహస్థురాలి ధర్మాలన్నింటినీ అవగతం చేసుకుంది. ధర్మరాజు నాయకత్వ లక్షణాలనూ, తనవారెవరో, తనకు కాని వారెవ్వరో ఖేరీజు వేసుకున్నాడు. మొత్తం సమస్యని పక్కన పెట్టి వారి శక్తులను మరింత పెంచుకున్నారు. కాన సమస్యలు వస్తాయి, పోతాయి. ఆ సమయంలో ధన నష్టం, శక్తి నష్టం లేకుండా చేసుకోండి. అప్పుడే సుఖాలనిచ్చే నిధులొస్తాయి.

భార్యా బిడ్డలతో ప్రేమగా మాట్లాడాలి. అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళ వద్ద నెమ్మదిగా సరళంగా మాట్లాడాలి. వ్యాపారంలో పొదుపుగా మాట్లాడాలి. మిత్రులతో ఉల్లాసంగా మాట్లాడాలి. చెడ్డవారితో ఆఁ, ఊఁ, అంతే. శత్రువుతో సంబంధం ఉన్నవారితో అస్సలు మాట్లాడకూడదు. కేవలం చేతలే.

ముకుందనిధిని పారద్రోలండి

భూమ్మీద భగవంతుడు మానవుడిగా జన్మిస్తేనా ఆయనకి కష్టాలు, బాధలు తప్పలేదు. కాన వాటికి భీతి చెంది దిగులు చెందితే మీ మనసు, వయసు అక్కడే వుంటాయి. శరీరం మాత్రం పదేళ్ళ ముందుకెళుతుంది. శరీరం సహకరించకపోతే మీరనుకున్న సకల సమస్యలు అప్పుడు పెద్దవిగా కనపడతాయి. ఒక్కసారి మిమ్మల్ని మీరు చూసుకోండి. మళ్ళీ వెనక్కి వెళ్ళండి. మించిపోయిందేమీ లేదు. నిత్యం ప్రాతఃకాలంలో లెగవండి. హనుమంతునికి తైలాభిషేకం చేయించండి. లేదా బియ్యం, ఉప్పు, పప్పు, మిరపకాయలు, దోసకాయలతో మంగళవారం రోజు పూజారికి స్వయంపాకం ఇవ్వండి. జిల్లేడు ఆకులతో, పూలతో మాలకట్టి స్వామికి సమర్పించండి. ఇవన్నీ నిత్యం చెయ్యటం.... మరియు హనుమాన్‌చాలీసాని ఆలయంలో పఠించటం ద్వారా కొత్త శక్తి వస్తుంది.

రజోగుణ తత్త్వం వల్ల వచ్చిన ముకుంద నిధి తత్వ తాలూకా దోషాలు పోయి సుఖాలనీ, సంతోషాలనిచ్చే పద్మనిధి మీకు అందుతుంది.

సరస్వతిని నిర్లక్ష్యం చేస్తే మహా పద్మనిధి అందదు

శ్రీమహావిష్ణువు శ్రీలక్ష్మి ద్వారా ఇప్పించే మహాపద్మనిధి అపార కీర్తి, ఆనందాలని ఇస్తుంది. అలాంటి పద్మ మహా పద్మనిధులు కూడా సరస్వతిని నిర్లక్ష్యం చేస్తే తొలగిపోతాయి. పద్మనిధి కాస్తా కష్టాలని తెచ్చిపెట్టే కచ్ఛపనిధి అవుతుంది. సరస్వతి, భూదేవిని గౌరవిస్తేనే లక్ష్మి లభిస్తుంది. చేతిలోని పుస్తకాలని నేలపై పడెయ్యటం, పరుపు మీద పడుకుని చదువుకోవటం వంటి చేష్టలని చేస్తూ చదవటం వల్ల సరస్వతి కోపిస్తుంది. కాన లక్ష్మి కావాలంటే సరస్వతి దగ్గర వినయం, శుభ్రత, ఆమె పట్ల గౌరవం... అనగా చదివే పుస్తకాలపై ఇష్టం వచ్చిన రాతలు రాయటం వంటివి చేయకూడదు. సరస్వతీదేవి కటాక్షానికీ, భూదేవి కటాక్షానికీ స్వయంగా శ్రీవరాహమూర్తి ఎన్నో నియమాలను పెట్టి వరం ఇచ్చాడు.

కాన కూర్చుని చదవండి. ఆపై జీవితంలో శేషపాన్పుపై శ్రీమహావిష్ణువులా చిద్విలాసంగా వుండగలుగుతారు. ధనాన్ని దాచిపెట్టండి. సరస్వతిని కాదు. రామానుజాచార్యుల వారు మహా రహస్యాన్ని గుడి పైకెక్కి మరీ అరిచి చాటి చెప్పాడు. అష్టాక్షరీ మంత్రం ఆ విధంగానే మనందరికీ తెలిసింది. అలా చెప్పినందుకు ఆయన గురువు నీవు నరకానికి పోతావని శపిస్తే... 'పర్వాలేదు... నేను ఒక్కడినే నరకానికి పోతాను. కానీ నేను అందరికీ అందించిన ఈ మంత్రం వల్ల లక్షల కోట్లమంది స్వర్గానికి పోతారని' చెప్పాడు. శపించిన గురుపు సంగతి వదిలెయ్యండి. సరస్వతీ కటాక్షం ఆయనకెంత కలిగిందో తెలియనిది కాదు.



ధనం లేదని గేలి చెయ్యద్దు... మిశ్రనిధి పొందుతారు

ధర్మబద్ధంగా సంపాదించిన వారికి అహం దరిచేరదు. సునాయాసంగా, ధనం వున్న వార్ని సేవించి, వంచించిన వారికి ఒక్కోసారి ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. అలాంటి ధనం వచ్చిన వారు తోటి వారిని గేలి చేస్తుంటారు. అవమానం పడ్డవాళ్ళు అవకాశం కోసం ఎదురు చూస్తారు. అలానే పూర్వము ద్వాపర యుగంలో ఓ వైశ్యుడు తను సంపాదించిన ధనాన్ని కుటుంబానికీ, ధర్మకార్యాలకీ, వృక్షాలను పెంచటానికి ముఖ్యంగా గ్రీష్మఋతువులో పక్షులకి నీరు, అహారం మిద్దెలపై పెట్టడం చేసేవాడు. ఓ కాకి వైశ్యుడు పెట్టిన వాటిని గ్రహిస్తూ ఆ విషయం తోటి కాకులకి చెప్పకుండా అనుభవించసాగింది. అది అహంగా మారి అనేక పద్ధతుల్లో కాకులని అవమానించసాగింది. అది భరించలేక తోటి కాకులు.. నీవు అంత గొప్ప దానివా?అయితే చూడు .. ఆ హంసలు... వాటితో ఎగిరి గెలిచి చూడు ... నీవు గొప్ప అని మేం ఒప్పుకుంటాము అన్నాయి. కాకి విర్రవీగిన అహంతో హంసలు దగ్గరికొచ్చి గరుత్మంతుడితో సమానంగా ఎగురగలను... నాతో పందానికి వస్తారా? అంది. హంసలు దాని అహాన్ని చూసి చిరునవ్వుతో అలాగే అన్నాయి. పందెం ప్రారంభమయ్యింది. కాకి మహా ఉత్సాహంతో హంసల చుట్టూ గిరికీలు కొడుతూ, కవ్విస్తూ మునుముందుకు పోసాగింది. హంసలు మౌనంగా ఎగురసాగాయి. చాలాసేపయ్యింది. కాకికి ఆయాసం వచ్చింది. విశ్రాంతి తీసుకుందామని కిందకి చూసింది. చెట్టు పుట్టలు కనిపించలేదు. అంతా నీరే. కాకికి ప్రాణభయం పట్టుకుంది. హంసల వైపు చూసింది. అవి వాటి మానాన ఎగురుతూ వస్తున్నాయి. గిర్రున తిరిగి హంసల దగ్గరికెళ్ళి ప్రాణభిక్ష పెట్టి క్షమించమని వేడుకుంది. కాన కాకిలా అహం పెరిగితే ప్రాణభిక్ష పెట్టి క్షమించటానికి మన చుట్టూ వున్నవారూ, అవమానం పడినవారు హంసలు కాదు. మీ ధనమంతా మిశ్రనిధి అయ్యేవరకూ వదలరు.

మకరనిధి, కుందనిధులను పొందితే దరిద్రమే

దరిద్రం శ్రీలక్ష్మీదేవి ఇచ్చే నవనిధులలోంచే వస్తుంది. అది తెలీక చాలామంది జ్యేష్ఠాదేవిని ఆడిపోసుకుంటారు. అలాంటప్పుడు జరిగిన దానికి, చేసిన వాటి గురించి చింతించి మత్తుపానీయల జోలికెళితే శాశ్వత దరిద్రం ఆవహిస్తుంది. కాళ్ళకి చెప్పులులేని స్థితిలోనైనా సరే ఆ నిధుల తాలూకు దుష్ఫలితాలను వదిలించుకోండి. నీటిలో చేపకి బలం జలం, గాలిలో పక్షికి బలం వాయువు. శిశువుకి ఏడ్పు బలం, అదే మీకు ధనవంతడు బలం. కేవలం అలాంటివారితో స్నేహసన్నిహితంగా, నిజాయితీగా వుండండి. మళ్ళీ మీకు పద్మనిధి వచ్చి చేరుతుంది. ఇంకా అమావాస్య, పౌర్ణమిలలో తెల్లని పదార్థాలను శక్తి మేర దానం చేయండి.

కష్టాల్లో ఎవ్వరినీ నమ్మద్దు, మిగిలిన పద్మనిధిని కొట్టేస్తారు

ఒకరు కష్టాల్లో ఉన్నారంటే ఏదో ఒకరకమైన లబ్ధి కోసం చేరే వారుంటారు. మరింత కష్టాల్లోకి నెట్టడానికి శత్రువులు విదిల్చే కాసుల కోసం పక్కన చేరే వారుంటారు. ఆ సమయంలో ఎవ్వరినీ పక్కకి చేర్చుకోకూడదు. శ్రీమహాభారతంలోకి వెళితే ధౌమ్యుడు ధర్మరాజుకి చెపుతాడు. "ధర్మజా! మీరున్న పరిస్థితుల్లో ఎవ్వరినీ నమ్మరాదు. ఎవరు తసమదీయులో, ఎవరు అసమదీయులో తెలుసుకోలేరు. పైగా మీతో వాళ్ళుంటే భారం. కాన కష్ట సమయాన్ని మీరే ఎదుర్కోండి' అని చెబుతాడు. ధర్మరాజు అందరినీ హస్తినకు వెళ్ళిపొమ్మని తమతో ఎవరూ రావద్దని, ఉండద్దని చెబుతాడు. కాన అలాంటి సమయాల్లో ఎవ్వర్నీ తమతో ఉంచరాదు. ఎప్పుడూ గుర్తుపెట్టుకోండి. ఎండాకాలం, వర్షాకాలం, చలికాలం, రాత్రి, పగలు. కష్టాలూ అంతే. మళ్ళీ సుఖాలు.. మళ్ళీ కష్టాలు. అదే మానవ జీవితం. కాలం ఎవ్వర్నీ వదిలిపెట్టదు. రాజైనా, పేదైనా మానవ జన్మ ఎత్తాక భగవంతుడ్డైనా వదిలి పెట్టదు. కష్టాలు, సుఖాలు అనుభవించాల్సిందే. అదే మానవ జీవితం. ఏమాత్రం కృంగితే అడుగు బొడుగు నిధులని కాజేస్తారు పక్కనున్నవాళ్ళు.

మీ వ్యాపారానికి పట్టిన శంఖనిధి దోషాన్ని తొలిగించుకోండి

కొండమీదున్న ఆలయానికి మెట్ల పూజ చెయ్యటం కాదు... ఆ మెట్లనీ, గుడి పరిసరాలనీ ప్రతి శనివారం లేదా సోమవారం శుభ్రం చెయ్యండి. ప్రారంభంలో ముందు అమావాస్య రోజు గుమ్మడికాయతో దిష్టి తీయించుకోండి. అదే వ్యాపార కష్టాలైతే భార్యతో కలిసి గుడి ఆవరణ శుభ్రం చేయండి. సహజంగా పురుషుడికి కష్టాలు, బాధలు ధన రూపేణా వస్తాయి. ధనం నష్టపోవటానికి గాడిదల్లాంటి పనివాళ్ళు కూడా కారణం అవుతారు. ఓ చిన్న గాథ చెబుతాను. ఓ వ్యాపారిది ఇసుక వ్యాపారం. రోజూ గాడిదల మీద ఇసుకను తీసుకెళ్ళి సంతలో అమ్మేవాడు. కొన్ని రోజుల తర్వాత విపరీతమైన నష్టాలు. అప్పులు పాలయ్యాడు. ఏంటని ఓ సాధువుని అడిగితే గుడిని శుభ్రం చేయి నాయనా... అని చెప్పాడు. గుడిని శుభ్రం చేశాడు.

మరుసటి రోజు గాడిదలని తోలుకెళ్లేవాడు రాలేనని చెప్పాడు. ఆ రోజుకి సంతకి ఆయనే బైలుదేరాడు. గాడిదలు ముందుకు వెళ్తున్నాయి. వెనుక యజమాని. కొంతదూరం వెళ్ళాక గాడిదలు అలవాటుగా నది పక్కనే గాక నీళ్ళలో ప్రయాణం చెయ్యటం మొదలు పెట్టాయి. ఇసుక బస్తాల వరకు మునిగి వెళ్లసాగాయి. చూస్తున్న యజమానికి అర్థమైంది. గాడిదలు అలా ఎందుకు చేస్తున్నాయో? నీటిలో తడిచి సన్నని ఇసుక బస్తాల్లోంచి కారిపోసాగింది. సంతకెళ్ళే సరికి సొగమే. దాంతో సొగం రొక్కం. తనకెలా నష్టం వస్తుందో అర్థమైంది. ఆ వ్యాపారికి కోపం వచ్చింది. మరుసటి రోజు ఇసుకకి బదులు దూది పెట్టి పంపాడు. పాపం గాడిదలు రెట్టింపైన బరువుని మోయలేక అల్లాడిపోయాయి.

కాన ఇందులో నేను చెప్పింది దూదిపెట్టి కచ్చ తీర్చుకోమని కాదు... వ్యాపారంపై శ్రద్ధ లేకపోతే ... సరిగ్గా చూసుకోకపోతే యజమానికే పట్టనప్పుడు మనకెందుకనే గాడిదలు పనివాళ్ళు. ఎవరి పని వాళ్ళు తేలికగా చేసుకు వెళ్ళిపోతుంటారు. వందమందతో పనిచేయించుకుంటున్నా ప్రతి ఒక్కరి మీదా నిఘా వుండాలి. లేదంటే ఎంత పనిమంతులైనా అలాగే చేస్తారు. అటూ ఇటూ తిరిగి నష్టం వచ్చేది మీకే. కాన వ్యాపారం అంటే వున్నా లేకపోయినా సంస్థలో కూర్చోవటం. ఎవ్వరేం చేస్తున్నారో ప్రతి నిముషం గమనించటం. అప్పుడే మీరూ, మీ కుటుంబం, మిమ్మల్ని నమ్ముకున్న వారు సంతోషంగా వుంటారు. గుడి శుభ్రత చెయ్యటానికి, వ్యాపారికి నష్టం అర్థమవ్వటానికి సంబంధం ఏంటని ఆలోచిస్తే నేను చెయ్యగలిగింది లేదు.

పద్మ, మహాపద్మనిధుల ముందు అప్సరసలెంత....

అసలు 'అప్సరస' అను మాటకు అర్థం 'అస్యన్తే ప్రాప్తన్తే పుణ్యకృద్భిరిత్యప్సరసః'.........పుణ్యము చేసుకోవటం ద్వారా ఆ అప్సరసల సాక్షాత్కారము పొందటం కలుగుతుందని అర్థం.

అప్సరసలు ఎనిమిది మంది....

1) శశిదేవి

2) తిలోత్తమ

3) కాంచనమాల

4) కుండలహారిణి

5) రత్నమాల

6) రంభ

7) ఊర్వశి

8) శ్రీభూష.

శ్లో ॥ విద్యాధరో - స్సరోయక్షరక్షో గంధర్వ కిన్నిరాః ।
పిశాచోగుహ్య కస్సిద్ధో భూతో - మీదేవయోనయః ॥

స్త్రీ వ్యామోహం వదలి ముందుకెళ్ళండి. అప్పుడే అన్నీ మీ ముందు వుంటాయి. మీ వాకిలి దగ్గరే వేచి ఉంటాయి. స్త్రీ ఆలోచన, తలంపే మీకు నవనిధులలో కష్టాలనిచ్చే ఆరు నిధులని తెచ్చిపెడుతుంది. వదిలేసి ముందు కెళితే ఒక్కరు కాదు... అలాంటి ఎందరో మీ దగ్గర చేతులు కట్టుకుని పని చేస్తారు. అప్పుడు మీకు ఒకప్పటి మీ ఆలోచన చాలా స్వల్పంగా అన్పిస్తుంది.

సంధ్యా దీపమునకు స్తోత్రము

శ్లో ॥ దీపంజ్యోతి పరబ్రహ్మ దీపం సర్వతమోపహమ్ ।
దీపేనసాధ్యతే సర్వం సంధ్యాదీప నమో ఉస్తుతే ॥


यजुर्वेद
सामवेद
अथर्वेद

శంఖ, మిశ్ర నిధుల తాలూకూ బరువులు మోయద్దు...

ఓ గురుకులంలో కొంతమంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. మీరు బ్రహ్మచర్యంలో వున్నారురా కాబట్టి స్త్రీని తాకకూడదని చెప్పారు గురువు. ఓ రోజు నదీస్నానానికి గురువుతో కలిసి అంతా వెళ్ళారు. ప్రవాహం ఎక్కువ వస్తుండటంతో ఓ అమ్మాయి నది దాటలేక అవస్థ పడుతోంది. గురువు గారు ఆమెని ఎత్తుకుని నది దాటించాడు. అరే... స్త్రీని తాకకూడదని చెప్పి అలా చేశారేంటని ఓ విద్యార్థి మనసులో మదనపడ్డాడు. ఆ ప్రశ్నని అలాగే మనసులో ఉంచుకుని ఉండటంతో విద్యా పరీక్షల్లో వెనకబడిపోయాడు. గురువు గారు మందలించారు.

దాంతో ఆతడు సంజాయిషీగా..."మమ్మల్ని స్త్రీని తాకవద్దని చెప్పిన మీరు స్త్రీని ఎందుకు తాకారు' అని ప్రశ్నించగా.. గురువు నిశితంగా ఆతడిని చూసి 'ఓ అదింకా నీవు మోస్తూనే వున్నావా.. నేను నది దాటించగానే ఆమె బరువును దించుకున్నాను' అన్నాడు. ఆ సమాధానం విన్న అతడి సంగతి వదిలేస్తే... పనికిరాని విషయాలను పదే పదే ఆలోచిస్తూ మనసులో బరువును మొయ్యటం ద్వారా పైనిధులు వచ్చి చేరి విద్యను వంటబట్టనీయదు.

దుఃస్వప్న దోషనివారణ మంత్రము

మొదటి మంత్రము : ఓం అచ్యుతం కేశవం విష్ణుం హరిం సత్యం జనార్ధనం, హం సం నారాయణం చైవ హ్యేతన్నామాష్టకం శుభమ్, శుచిః పూర్వముఖః ప్రాజ్ఞో దశకృత్వశ్చయోజపేత్, నిష్పాపో-పిభవేత్సో-పి, దుస్స్వప్నః శుభవాన్ భవేత్.

ఈ మంత్రమును తూర్పు ముఖముగా కూర్చుని పదిసార్లు జపించిన యెడల దుస్స్వప్న దోషము పోయి శుభము కలుగును. విష్ణుమూర్తికి దీపారాధన చేసి నైవేద్యము పెట్టండి.

రెండవ మంత్రము : ఓం నమః శివం దుర్గాం గణపతిం కార్తికేయం దినేశ్వరమ్, ధర్మం గంగాంచ తులసీం రాధాం లక్ష్మీ సరస్వతీమ్, నామాన్యేతానిభద్రాణి జపేస్నాత్వాచ యోజపేత్, వాంఛితంచ లభేత్ సోపి దుస్స్వప్నః శుభవాన్ భవేత్.

స్నానము చేసి పై మంత్రమును పదకొండుసార్లు జపించండి. దుఃస్వప్నములు కాస్తా శుభకరములై కోరిన కోర్కె తీరుతుంది.

వాడి పాపాన వాడే పోతాడనుకుంటే మకరనిధే

కర్మ సిద్ధాంతము. 'దేవుడు ఉన్నాడు వాడి పాపాన వాడే పోతాడు'. నిజమే. అలా వదిలేస్తే దేవుడు చేసే లోపల మనం నష్టపోతున్నాముగా. దుర్యోధనుడి దగ్గరికి సంధికి వెళుతున్నప్పుడు దర్యోధనుడి దురాగతాలను చెపుతుంటే ధర్మరాజు అడ్డుపడి 'వదిలేయ్ భీమసేనా దేవుడు ఉన్నాడు. ఎవడి పాపాన వారు పోతారు' అన్నాడు. దానికి భీమసేనుడు 'అవును దేవుడున్నాడు.. ఆయన పాపాన్ని పండించేదాకా ఆగితే ముందు మనం అన్నీ పోగొట్టుకుంటున్నాముగా'. చిన్ననాడే దుర్యోధనుడి దురాగతాలకి అడ్డుకట్టు వేసి ఉంటే ఈ స్థితి వచ్చేదా.. వేసిన దానికల్లా ఊరుకుంటే అష్టాచెమ్మాలో కూడా వెధవలు, నీచులే గెలుస్తారు. కాన నష్టం జరుగుతుంటే ప్రారంభంలోనే అడ్డుకట్ట వేయకపోతే వాడి పాపాన వారే పోతారని సర్ది పెట్టుకోవాల్సి వస్తుంది. అంతే కాదు... పద్మనిధులన్నీ కరిగి మకరనిధిని పొందాల్సి వుంటుంది.

సంపాదించింది... మీరనుభవించాలి....
అంటే పద్మనిధి అయి వుండాలి

ఇరవైనాలుగు గంటలు కష్టపడి.. ఆలోచించి సంపాదించి ఎన్నో ఆస్తులు కూడబెట్టి కనీసం ఆ ఆస్తులేవో సదరు కాగితాలు చూస్తే గాని తెలియని విధంగా కూడబెట్టి, ఏదో ఒకరోజు ఏ అనారోగ్యం గూర్చో వైద్యుని వద్దకెళ్తే... 'లోపల అవయవాలన్నీ పాడయిపోయాయి.. ఎన్ని కోట్లు పోసినా ఏం చెయ్యలేమన్న పరిస్థితిని తెచ్చుకోవద్దు. పది రూపాయలకి రెండు జామకాయలిచ్చే వాడితో గీసి గీసి బేరమాడతారు. మళ్ళీ మన వ్యాపారంలో వందకు రెండు వందల లాభం కావాలి. అలా సంపాదించిన ధనాన్ని తాను ఏ రకంగా అనుభవించలేనని తెలిస్తే అంతకు మించిన నరకం వుండదు. అలాంటి వారి దగ్గరున్న నిధి లక్ష్మి అయినా ఆ నిధి వున్నది అని చెప్పుకోవటానికే కానీ అనుభవించే నీలనిధి కాదు.

అలాంటి వ్యక్తిని (అనగా వైద్యం కొరకు ఆస్పత్రిలో ఉన్న వ్యక్తిని) ఈ మధ్య కలిశాను. వందల కోట్లున్నాయి. ఎంతో కష్టపడి పొట్టగట్టుకుని సంపాదించాను... పైసా పైసా ఆదా చేశాను. ఎంతోమందికి దానాలు చేశాను. నాకేంటీ శిక్ష అన్నాడు. తింటానికి, ఖర్చుపెట్టడానికి పెల్లలు కూడా దగ్గర ఉండరు. దానికి నేను అన్నాను...'బాధపడకుండా ఇకనైనా సాటి మానవుల పొట్టగొట్టి ఏ దేవుడికీ పెట్టకండని.' అలాగే అన్నాడు. ఈలోగా ఆయా వచ్చి 'రాత్రంతా మేలుకుని వున్నాను... ఏమన్నా ఇమ్మంది'. ఆ వ్యక్తి పది తీసి ఇచ్చాడు... ఆమె దిగాలుగా చూస్తే 'చాల్లే పది ఇచ్చానుగా....' అన్నాడు.

నేను అక్కడ్నించి లేచి వచ్చేశాను.

అమావాస్య.. పౌర్ణమిలలో తెల్లటి దానాలు మహాపద్మనిధి కటాక్షం

అనారోగ్యాన్ని పోగొడతాయి. అలాగే చాలామంది తెలిసీ తెలియక పాత బట్టలని పైసా కూడా తీసుకోకుండా ఇచ్చేస్తుంటారు. అది దోషం.. ఆ దోషం వల్ల అనారోగ్యం.. ధనం రాకపోవటం, అప్రతిష్ఠలు వస్తాయి. పాతబట్టలను మనకి తెలిసిన వారికి ఇచ్చేటప్పుడు రూపాయైనా తీసుకుని ఇవ్వాలి. అదే తెలియని వారికయితే ఓ రూపాయి కలిపి బట్టలను ఇవ్వాలి. తెలియక అలా కాకుండా బట్టలు ఇస్తే తెల్లటి పదార్థాలు, వస్తువులను దానం ఇవ్వటం ద్వారా దోషం తొలగి మంచి కలుగుతుంది.

గోవింద నామ మహత్యము... కుందనిధి తొలగిపోతుంది

మాట ఇచ్చి తప్పిన దోషం, పదే పదే తిప్పించుకున్న దోషం వల్ల ముఖ్యమైన కార్యం ఎన్నిసార్లు ప్రయత్నించినా అవ్వదు. అలా తిరిగిన వారి ఉసురు తగిలితీరుతుంది. అగస్త్య మహర్షి తిరుమల పరిసరాల్లో ఆశ్రమం నిర్మించుకుని తపస్సు చేసుకుంటుండగా శ్రీనివాసుడు వచ్చి ఓ గోవుని ఇమ్మని అడిగాడు. దానికి అగస్త్యుడు నీ ఇష్టం వచ్చినప్పుడు వచ్చి తీసుకువెళ్ళమని చెప్పాడు. ఈలోగా అగస్త్యమహర్షి యాగం చేయ సంకల్పించాడు. ఋత్విక్కుల కోసం, అతిథుల కోసం ఎన్నిసార్లు తిరిగినా ఎవ్వరూ ఏమీ చెప్పటం లేదు. ఎందుకిలా జరుగుతోందని ఆలోచిస్తూండగా అగస్త్యమహర్షి శిష్యుడు ...'స్వామీ.. శ్రీనివాసుల వారు రోజూ వచ్చి గోవు ఇమ్మని అడుగుతున్నారు కదా...' అని నెమ్మదిగా చెప్పాడు. దాంతో అగస్త్యమహర్షికి అర్థమయ్యింది. హమ్మో... ఎన్నిసార్లు తిప్పుతున్నానో కదా... అని వాపోయాడు. ఇంతకు ముందు కూడా వచ్చి వెళ్ళారు శ్రీనివాసుల వారని నెమ్మదిగా చెప్పాడు శిష్యుడు. అంతే అగస్త్య మహర్షి గోవుని అందిపుచ్చుకుని వేగంగా బైలుదేరాడు. అల్లంత దూరంలో శ్రీనివాసుడు కనిపించాడు. 'శ్రీనివాసా.. గోవు ఇందా... గోవు ఇందా.. గోవు ఇందా... గోవింద" అని పిలిచాడు. ఎప్పుడైతే గోవు ఇందా నుంచి గోవిందా అన్నాడో శ్రీనివాసుడు వెనక్కి తిరిగాడు. గోవిందా అని అగస్త్య మహర్షి నూటపదహారుసార్లు అన్నాడు. అలా గోవింద నామం నూటపదహారు సార్లు స్మరిస్తే ఆ దోషం పోయి కార్యం సఫలం అవుతుంది. కుంద, మిశ్రనిధుల దోషాలు పోతాయి. â ‹¬,¬°=°°ò•…Õx =O^Î °Oã`Ç=°,²¡

శ్రీ విష్ణు సహస్రనామాలలోని మంత్ర మహిమ

మూలమంత్రం : అమృతాంశూద్భవోభానుః శశిబిందు సురేశ్వరః
ఔషధం జగతః సేతుః సత్యధర్మ పరాక్రమః ॥

విధానము : ఈ మంత్రజపము రోజూ 108 సార్లు చేయుచుండుట వలన అనేకమందికి శారీరక మానసిక బాధలు హరించిపోయి ఆరోగ్యము, శాంతి లభించినది. సుఖప్రసవములు జరిగినవి. భక్తుల పాలిటి కల్పవృక్షం శ్రీమన్నారాయణమూర్తి.



భగవన్నామ మహిమ నవనిధులలోని సుఖాలనిచ్చే మూడు నిధులకన్నా ఎక్కువ ఫలం

ఏ కార్యము సిద్ధించుటకు ఏ యే భగవన్నామములను భక్తి శ్రద్ధలతో జపించవలయును?

◆ **కామ-కామప్రద-కాంత-కామపాల-హరి-ఆనంద-మాధవ:** అను భగవన్నామములను జపించుచుండిన యెడల మనోభీష్టములు సిద్ధించును.

◆ **రామ-పరశురామ-నృసింహ-విష్ణు-విక్రమ :** అను భగవన్నామములను జపించుచుండిన ఎడల శత్రువుపై జయము సిద్ధిస్తుంది.

◆ **పురుషోత్తమ :** అను భగవన్నామమును ప్రతిరోజు జపించుచున్న యెడల సకల విద్యలయందు అభివృద్ధి కలగును.

◆ **దామోదర :** అను భగవన్నామమును ప్రతిరోజు జపించుచున్న యెడల బంధ విముక్తుడగును.

◆ **కేశవ -పుండరీకాక్ష :** అను భగవన్నామములను ప్రతినిత్యము జపించుచున్న యెడల అన్ని రకములైన నేత్ర వ్యాధులు హరించి పోతాయి.

◆ **హృషీ కేశ :** అను భగవన్నామమును భయము కలిగిన సమయములో జపించుచున్న యెడల భయము తొలగిపోయి ధైర్యము ఉత్సాహము కలుగుతుంది.

◆ **అచ్యుత - అమృత :** అనెడు భగవన్నామములను జపించి ఔషధములను పుచ్చుకున్న యెడల ఔషధము మిక్కిలి శక్తివంతముగా పనిచేసి శీఘ్రముగా రోగనివారణ చేసి ఆరోగ్యము కలిగించును.

◆ **అపరాజిత :** అను భగవన్నామమును జపించుచూ యుద్ధరంగమునకు పోవుచున్న యెడల జయము కలుగును.

◆ **చక్రి :** అను భగవన్నామమును జపించుచూ తూర్పు దిక్కుగా ప్రయాణము చేసిన యెడల జయము కలుగును.

◆ **గదీ :** అను భగవన్నామమును జపించుచూ దక్షిణ దిక్కుగా ప్రయాణము చేసిన యెడల జయము కలుగును.

◆ **శార్ఙీ :** అను భగవన్నామమును జపించుచూ పడమటి దిక్కుగా ప్రయాణము చేసిన యెడల జయము కలుగును.

◆ **ఖడ్గీ :** అను భగవన్నామమును జపించుచూ ఉత్తర దిక్కుగా ప్రయాణము చేసిన యెడల జయము కలుగును. అనగా ఆయా దిక్కులకు ప్రయాణము చేయునప్పుడు ఆయా భగవన్నామములను పఠించుకొనుచు వెళ్ళుచుండిన యెడల సర్వతో జయము కలుగును.

◆ **అజిత - అధిప - సర్వ - సర్వేశర :** అను భగవన్నామములను జపించుకొనుచూ ఏ వ్యవహారములందు ప్రవేశించినను జయము కలుగును.

◆ **నారాయణ :** అను భగవన్నామము జపించుచుండిన యెడల సర్వోపద్రవములు గ్రహ, నక్షత్ర, పీడలు అపశకున దోషములు, తుమ్ముల వలన కలుగు దోషములున్నా హరించిపోవును.

◆ **నారసింహ :** అను భగవన్నామమును జపించు చుండిన యెడల దొంగలు శతృవులు మొదలయిన వారివల్ల కలిగే ప్రమాదములు తొలగిపోవుట.

◆ **జలశాయి :** అను భగవన్నామమును జపించుచుండిన యెడల అగ్నిప్రమాదములు దరిచేరవు. శీఘ్రముగా శాంతించును.

◆ **గరుడధ్వజ :** అను భగవన్నామమును జపించుచుండిన యెడల సర్పము కరిచిన వారికి విషము దిగిపోవును. సర్పభయములుండవు.

◆ **వాసుదేవ :** అను భగవన్నామమును స్నానము, దేవపూజలు, ప్రదక్షిణలు నమస్కారములు, హెూమాదులు చేయుచున్నప్పుడు జపించుచుండిన యెడల సర్వత్ర మంగళప్రదముగాను జయప్రదముగాను వుండును.

◆ **అనంతా, అచ్యుతా :** అను భగవన్నామములను జపించుచూ ధన ధాన్యములు నిలువలు పోసుకున్న యెడల అక్షయముగా వృద్ధిచెందు చుండును.

◆ **నారాయణ, శార్ఙధరా, శ్రీధర, పురుషోత్తమ, వామన, శంఖీ :** అను భగవన్నామములను జపించిన యెడల దుఃస్వప్న దోషములు హరించిపోవును.

◆ **పర్యంకశాయీ :** అను భగవన్నామమును జపించు నటి ప్రయాణము చేయుచున్న యెడల ప్రమాదలకు లోనుగాకుండా సురక్షితులుగా నుండెదరు.

◆ **బలభద్ర :** అను భగవన్నామమును, జపించుచూ ఏ కార్యమును ప్రారంభించినను జయప్రదముగా నెరవేరును. వాద వివాదములలోను, యుద్ధములోను జయము కలుగును.

◆ **జగత్పతి :** అను భగవన్నామమును ప్రతినిత్యమూ జపించుచున్న యెడల సంతానములేని వారికి సంతానము కలుగును. సంతానము గలవారి సంతతి అభివృద్ధి చెందుచుండును.

◆ **శ్రీశా :** అను భగవన్నామమును జపించుచున్న యెడల సర్వకార్యములు జయప్రదముగా నెరవేరుచుండును.

◆ **విశోకా :** అను భగవన్నామమును ప్రతినిత్యమూ జపించుచుండిన యెడల సర్వారిష్టములు తొలగిపోవును.

◆ **వాసుదేవా :** అను భగవన్నామమును జపించుచున్న యెడల తుఫానుల వల్లను, అగ్ని ప్రమాదముల వలన, జలప్రమాదము వలన ఎట్టి భయము వుండదు. అనగా ఆయా సమయములలో ఈ భగవన్నామమును జపించుచున్న యెడల ఆపదలలో చిక్కుకొనరు.

◆ **గోవిందా :** అను భగవన్నామమును ప్రతినిత్యమూ జపించుచున్న యెడల ఈ కలియుగములో మనోవాక్కాయ కర్మములచే చేయబడే సమస్త పాపములు నశించిపోవును. గోవింద నామస్మరణే కలియుగములో మానవులను పాపముల నుండి రక్షించును.

◆ **శ్రీహరి :** అను భగవన్నామమును జపించుచున్న యెడల నిప్పును, నీరు ఆర్పునట్లుగా చీకటిని సూర్యకాంతి పోగొట్టునట్లుగా ఈ కలియుగములో మానవుల పాపములను భస్మీపటలము చేయును.

◆ **మాధవ :** అను భగవన్నామమును జపించుచుండిన యెడల సమస్త పాపములు నశించిపోవును.

◆ **హరి :** భగవన్నామమును జపించుచుండిన యెడల సమస్త పాపములు నశింపచేయును. కృతార్థులయ్యెదరు. ఈ కలియుగములో గోవిందా, శ్రీహరీ, మాధవా, వాసుదేవా అను నామములను భక్తిప్రపత్తులతో జపించుకొని, కృతార్థులయ్యెదరు. ఇవియే కలియుగములో మానవులను రక్షించుటకు మహామంత్రములు.

◆ **కూర్మ, వరహ లేక మత్స్య :** అను భగవన్నామములను నదులు సముద్రము, ఏరులు మొదలైనవి దాటుచున్నప్పుడు జపించుచున్న యెడల ఎట్టి ప్రమాదములు కలుగక సురక్షితులయ్యెదరు.

◆ **భ్రాజిష్ణ :** అను భగవన్నామమును విడువకుండా జపించుచున్నయెడల కాలిపోవుచున్న యిండ్లు మొదలయిన వాటి అగ్నిజ్వాలలు శాంతించి అగ్ని చల్లారిపోవును.

◆ **గరుడధ్వజ :** అను భగవన్నామమును జపించుచున్న యెడల జ్వరము, తలనొప్పి ఆపదలు నశించిపోవును.

◆ **రామ :** అను భగవన్నామమును జపించుచున్న వారలకు ఈ కలియుగములో సర్వత్రజయము, యశస్సు, కీర్తి కలుగును. అంత్యమున భగవత్ సన్నిధానము లభించును.

◆ **ఉత్తారణ :** అను భగవన్నామమును గాని, హలాయుధ అను భగవన్నామమును గాని జపించుచు వ్యవసాయము చేయుట, తోటలు వేయుట ప్రారంభించిన యెడల పంటలు సమృద్ధిగ పండి లాభము కలుగును.

◆ **శ్రీ విష్ణు :** అను భగవన్నామమును ఏ గృహములో విడువకుండ జపించుచుండెదరో ఆ గృహస్థులకు సర్వతో మంగళప్రదముగా జయప్రదముగా నుండును. నిద్ర నుండి లేచినప్పుడు విష్ణుః అను భగవన్నామమును నిద్రించపోయే ముందు మాధవాః అను భగవన్నామమును భోజన కాలమందు గోవిందాః అను భగవన్నామమును సర్వకాల సర్వావస్థలయందు మధుసూదన అను భగవన్నామమును జపించుచుండిన మానవులు ఈ కలియుగములో జన్మజన్మాంతరముల నుండి వెంటాడుచున్న సమస్త పాపములను నశింప చేసుకొని ఈ లోకమున సమస్త సౌఖ్యములు సమృద్ధిగా అనుభవించి తదుపరి మోక్షమును పొందెదరు.**రామనా**È° U ‹²Öu…Õ =ô#ßk `³•°‹¬°ä›½x



ఈశ్వరుడిని పూజించే విధానము

ఏ రోజు శివపూజ చేయుదురో, ఆ రోజు తిథిని రెండు చేత హెచ్చించగా వచ్చిన మొత్తమును మరల అయిదుచే హెచ్చించవలెను. ఈ విధముగా హెచ్చించిన మొత్తమును ఏడుతో భాగించగా ఒకటి శేషము వచ్చినచో, శివుడు కైలాసము నందున్నట్టుగాను, రెండు శేషము వచ్చినచో పార్వతీ దేవి వద్ద వున్నట్లునూ మూడు శేషము వచ్చినచో వృషభవాహనముపై వున్నట్లునూ నాలుగు శేషము వచ్చినచో సభామధ్యమున వున్నట్లునూ, ఆయిదు శేషము వచ్చినచో భోజనాలయమున వున్నట్లునూ 6 శేషము వచ్చినచో క్రీడా భవనము నందున్నట్లునూ సున్నా శేషము వచ్చినచో స్మశానమునందున్నట్లును తెలుసుకొనవచ్చును.

- కైలాసమునందు శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకముల వలన సర్వసౌఖ్యములు లభించును.
- పార్వతీదేవి వద్ద శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకముల వల్ల సమస్త సుఖములు కలుగును.
- వృషభ వాహనుడై శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకముల వల్ల ఐశ్వర్య వృద్ధి కలుగును.
- సభా మధ్యములో శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకము వల్ల పుత్రపౌత్రాభివృద్ధి, కీర్తి కలుగును.
- భోజనాలయమున శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకమువల్ల షడ్రసోపేతమయిన భోజనప్రాప్తి కలుగును.
- క్రీడాభవనమునందు శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకముల వల్ల సంతాపము, అసౌఖ్యము కలుగును.

స్మశానమునందు శివుడున్నప్పుడు చేసిన శివపూజ శివాభిషేకముల వల్ల మృత్యువు సంభవించును గాన శివపూజ శివాభిషేకములను చేసిన వారు ఈ వివరములను గమనించి 6, 0 శేషములలో శివుడున్నప్పుడు శివపూజను జేయకుండా శుభస్థానములలో 1,2,3,4,5 స్థానములలో శివుడున్నప్పుడే శివపూజ శివాభిషేకములు జేయించిన శివాభిషేకము మేము చేయించియున్నాము. అందువలన తమకు ఏమి విశేషము కనిపించలేదని చెప్పుట కలదు. గాన, ఈ వివరములను గమనించి శివుడు శుభస్థానములలో వున్నప్పుడు శివాభిషేకములను జేయించిన యెడల ఆ పరమశివుని కృపవలన తప్పక శుభఫలితములను పొందగలరు.

లక్ష్మీమంత్రము

మూలమంత్రము : "ఓం హ్రీం శ్రీం లక్ష్మీ మహాలక్ష్మీ సర్వకామ ప్రదేసర్వ సౌభాగ్యదాయిని అభిమతం ప్రయచ్ఛ సర్వగతే సురూపే సర్వ దుర్జయ విమోచని హ్రీం సః స్వాహా"

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యమూ నూట ఎనిమిది సార్లు చొప్పున జపించుచుండిన యెడల అసాధ్య కార్యములు జయప్రదముగా నెరవేరుట, సకల దుఃఖములు తొలగిపోవుట, మనోవాంఛిత కార్యములన్నీ సులువుగా సఫలమగుచుండుటయే గాక కావలసినంత ధనము లభించుచుండును.

సరస్వతీ మహామంత్రము

ధ్యానము :

శ్లో॥ వాణీం పూర్ణదివారోజ్జ్వలముఖీం కర్పూరఖండ ప్రభాం
చంద్రా ర్ధాంకిత మస్తకాం నిజకరైస్సం భిభ్రతీమాదరాత్
వరా మక్షగుణం సుధద్యా కలశం విద్యాంచ తుంగ సనీం
దివ్యైరాభరణైర్వి భూషిత తనుం సింహాధిరూ ఢాంభజే ।

మూలమంత్రము : "ఓం హ్రీం ఐం హ్రీం ఓం సరస్వత్యై నమః"

ప్రతిదినము తెల్లవారుజామున తొమ్మిది లేదా పద్దెనిమిది పర్యాయములు జపము చేయవలెను.

ఇట్లు చదువుల తల్లిని జపించిన వారికి అఖండ విద్యాబుద్ధి దార్ఢ్యములును సభా విజయమును, ఇహపర సౌఖ్యములు కలుగుతాయి. నవనిధులల్లో సుఖాలనిచ్చేవి వెతుక్కుంటూ వస్తాయి. దోషనిధులు సమసిపోతాయి.

రుధిరాక్ష రత్నం

అగ్నిదేవుడు బలాసురుని శరీరంలోని కొన్ని కణాలను భూమిపై స్థాపించాడు. వాటి నుండే రుధిరాక్ష రత్నాలు లభిస్తున్నాయి. ధనం, సేవకులను మాత్రమే కాక శక్తిని కూడా ఇచ్చే మణి ఇది.

భీష్మక మణి... బలాసురుని వీర్యం పడిన చోట ఆ మణుల గనులు ఏర్పడ్డాయి.

విద్రుమమణి... ఆదిశేషుడు బలాసురుని ఆంత్ర భాగాన్ని గ్రహించి కొబ్బరి చెట్లు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వదిలాడు. ఆయా ప్రదేశాల్లో విద్రుమమహాగనులేర్పడ్డాయి. మంచి ఎరుపు రంగులో వుంటాయి అవి. ఈ మణిని ధరించిన వారికి ధాన్యానాకీ, ధనానికీ కొదువ వుండదు. ముఖ్యంగా శోకం దరిచేరదు.

స్ఫటిక రత్నం : బలాసురుని మేధా భాగాలు పడిన ప్రదేశాలలో స్ఫటిక రత్నాల గనులేర్పడ్డాయి. దీన్ని ధరిస్తే తెలిసి చేసిన, తెలియక చేసిన పాపాలన్నీ సమసిపోతాయి. ఇది ధరించి ఒక్క పాపం చేసినా వందరెట్లు పాపం చేసిన ఫలం కూడా వస్తుంది సుమా.

పుష్యరాగమణి

పుష్యరాగమణి : పుష్యరాగం బలాసురుని చర్మం నుంచి ఉద్భవించినది. పుష్యరాగమణిని స్త్రీలు ధరిస్తే పుత్ర సంతానం కలుగుతుంది.

కర్కేతక మణి : కర్కేతక మణి పరమ పుణ్యం. కర్కేతక మణులు బలాసురుని గోళ్ళు పడిన చోటు నుండి ఉద్భవించాయి.

భీష్మకమణి : ఇది బలాసురుని వీర్యం వల్ల ఉద్భవించింది. దాన్ని ధరించటం ద్వారా సుఖ సమృద్ధితో సంపదలు కలుగుతాయి.

శివార్చన ఫలితములు

1. ఈశ్వరుని పూజించి ఐశ్వర్యమును పొందవలెను.
2. రుద్రాంశలేనివాడు రుద్రుని అర్చించలేడు.
3. నా మనస్సున శుభప్రదమైన సంకల్పము కలుగుగాక.
4. విభూతిని ధరించుట, రుద్రాధ్యాయమును చదువుట వలన, వినటం వలన మానవులకు గల సర్వ పాపములను పోయి పుణ్యసంపదలు వచ్చును.
5. శివాభిషేకము, పూజ చేసిన తరువాత స్నానము చేయరాదు. చేసిన మహాపాతకము.
6. వేదముల యందు శతరుద్రీయము గొప్పది. దేవతలలో మహేశ్వరుడు ఉత్తముడు.
7. పురాణములయందు స్కాందము, స్మృతులలో మనుస్మృతి ఉత్తమమైనవి.
8. మననము చేత రక్షణ చేయుటచే మంత్రమను పదము ఏర్పడినది.
9. తడిబట్టలు కట్టుకొన్నవాడు దిగంబరుడితో సమానము. తడిబట్టలను అమంగళములు ఆశ్రయించుకొని యుండును. కావున తడిబట్టలను కట్టుకుని శుభకర్మలను చేయరాదు.
10. దేవాలయమున, నదీ తీరమున, తీర్థమున, వివాహాదుల యందు, పడవలు మున్నగువాని యందు యజ్ఞశాలలోను, ఎవరు ఎవరిని తాకిన దోషము లేదు.
11. ద్రాక్షరసాభిషేకముతో సకల కార్యజయము.
12. అర్చకుడు లేనపుడు శివలింగమును తాకరాదు. పూజింపరాదు.
13. మారేడు దళములతో శివుని పూజించినవారు తమ వారితో పాటు యీ లోకమున సుఖించి తరువాత కైలాసమును పొందుదురు.
14. దేవాలయమునకు నిరాడంబరముగా వినయముగా, పాదరక్షలు లేకుండా నడిచివెళ్ళుట ధర్మము.
15. ఆవునేతితో దీపారాధన జ్ఞాన, మోక్షములను, నవ్వుల నూనెతో దీపారాధన కీర్తి సంపదలను కలిగించును.
16. శివపూజలో ధవళాక్షింతలను వుపయోగించవలెను. అట్టిపూజ ముక్తిని ఇచ్చును.
17. జిల్లేడు, సంపెంగ, సురపొన్న, నందివర్ధనం, కలిగొట్టు, వాకుడు, ఎఱ్ఱగన్నేరు, తుమ్మిఅనే ఎనిమిది పుష్పములు శివునికి ప్రీతికరము. గురుభక్తి, శివభక్తి విడువరానివి.
18. అష్టమూర్తికి అష్టపుష్పములతో చేసిన పూజ అష్టైశ్వర్యప్రదము.
19. ఆవుపాలతో శివాభిషేకము సర్వసౌఖ్యకరము, గరికినీటి అభిషేకముతో నష్టద్రవ్యప్రాప్తి.

20. పెరుగుతో అభిషేకము వలన ఆరోగ్యము, బలము, కీర్తి కలుగును.
21. ఆవునేయితో ఐశ్వర్యవృద్ధి, చెరుకురసముతో ధనవృద్ధి కలుగును.
22. బిల్వజలముతో అభిషేకము భోగభాగ్యములను కలిగించును.
23. రుద్రాక్షజలాభిషేకము మోక్షమునిచ్చును. భస్మాభిషేకము చెప్పలేనంత.
24. అభిషేకమునకు వుపయోగించిన కొబ్బరి చెక్కలు నివేదన చేయరాదు.
25. గంధోదకముతో అభిషేకము పుత్రలాభమును, పుష్పోదకముతో భూలాభము కలుగును.
26. రుద్రాక్ష మూలము బ్రహ్మ, దాని నాళము విష్ణువు, ముఖము రుద్రుడు దాని బిందువు సర్వ దేవతా స్వరూపము.
27. రుద్రాక్షనీరు సంపదలనిచ్చును.
28. నెలలు నిండిన స్త్రీ నీటి బిందెను భుజముపై వుంచుకుని నడచినంత నెమ్మదిగా అడుగులు కలుపుచూ ప్రదక్షిణలు చేయవలెను.
29. రుద్రాక్షమాల, విభూతిని ధరించినవారిని ధూషించిన శివధూషణ చేసినట్లు అగును. దీనికి నిష్కృతి లేదు.
30. నిత్య శివపూజ ధురంధురనకు ఏ విధమైన ఆటంకము కలుగదు. శివలోక ప్రాప్తి లభించును.

సిరులు చెన్నొందుకైలాసశిఖరమందు
లీల విహరించు అమృతాంశమౌళిగూడి
సరససల్లాపములనాడుపదము హృదయ
గిరితనూభవమనల రక్షించుగాక!

కాబోయే జీవితభాగస్వామి(పతి)లో కనీసం రెండు లక్షణాలున్నాయో లేదో చూసుకుని చేసుకోండి

(సముద్రుడు చెప్పిన సాముద్రిక శాస్త్రం ఆధారంగా)

- చేతిగోళ్ళు తెల్లగా, నల్ల గీతలు లేకుండా వుండాలి.
- కాలివేళ్ళు వకదానితో వకటి తగలకుండా వుండాలి.
- కాలి చూపుడు వేలు బొటన వేలి కన్నా పెద్దదయి వుండాలి.
- భుజాలు గట్టిగా, సరిసమానంగా వుండాలి.
- వక్షస్సు విశాలంగా వుండాలి.

- గడ్డం వంకరగా వుండకూడదు.
- బలమైన మెడ అణిగివుండకూడదు.
- చిన్నమెడ ధనసంపాదన పరుడని సూచిస్తుంది.
- భుజాలు పైకి, చిన్న భుజాలు వలదు.
- మామూలుగా కన్నా పెద్ద, చిన్న, పొడవు ఇత్యాదిముఖాలు వలదు.
- పురుషుని ముఖంలో స్త్రీ లక్షణం కానరారాదు.
- తేనెరంగు, పింగవర్ణము, దానిమ్మ పువ్వు రంగు కనులు గలవారికి ధనం విషయంలో తిరుగుండదు.
- అర్థ చంద్రాకారం గల నుదురు. వీరత్వానికి ప్రతీక.
- పెద్ద నుదురు ధనానికి మూలం.
- చిన్న నుదురు ప్రశాంతతకి మూలం.
- నల్లని కాటుక రంగు కేశాలు.
- కరుకుగా, చిందరవందరగా కేశాలుండరాదు.
- ముఖం ముడుచుకుపోయి ఉండకూడదు.
- ముక్కు లోపలకి వుండకూడదు.
- కుడివైపుకి ముక్కు వంగి వుండకూడదు.
- నవ్వేటప్పుడు పలువరుస కనపడాలి.
- నుదురుపై రేఖలు కనపడాలి.
- స్వరం గంభీరంగా వుండాలి.
- కనులు మూసుకుని నవ్వేవారు వలదు.
- కుడిచెవి, చేతులు, మెడ, ముఖంపై ఎక్కడైనా పుట్టు మచ్చ.
- శవాసనంలో నిద్రించే పురుషుడు ఉత్తమమైన ఆరోగ్యం కలవాడు.

సముద్రుడు కార్తికేయునికి చెప్పిన సాముద్రిక శాస్త్రం ప్రకారం ఒక్క మంచి లక్షణం వంద చెడు లక్షణాలను దరిచేరనీయదు.

ఇంద్రనీలమణి

ఇచ్చిన మాట తప్పని బలాసురుని కన్ను పడిన ప్రదేశంలో ఇంద్రనీలమణి గనులేర్పడ్డాయి. నీలంగా, నల్ల తుమ్మెద రంగులో, ఈశ్వరుని కంఠంరంగులో వుండే ఇంద్రనీలమణులు సర్వశ్రేష్టం. మట్టి, మరకలు, వ్యర్థ మలినాలు వున్నవి మంచివి కావు. ఈ మణి రత్న పరీక్ష అతిగా చేయరాదు.

ఇంద్రనీల మణిలో ఇంద్రుని వజ్రాయుధం కానవస్తే ఇక తిరుగుండదు. శత్రువిజయం. ఏ కార్యం చేసినా కలిసి వస్తుంది. ఇంద్రనీలమణి బరువుకి వందరెట్లు కల్తీ లేని పాలని తీసుకుని అందులో మణిని వేస్తే పాలన్నీ నీలం వర్ణంలోకి వస్తాయి. అంతటి మహా నీలమణి దొరకటం అంటే పూర్వజన్మ సుకృతం ఉండాలి. పెట్టి పుట్టాలి.

ఆకస్మిక ధనప్రాప్తికి పద్మరాగమణి

దేవతల రాజు బలాసురుని రక్తం పడిన ప్రదేశాలలో ఏర్పడినవే పద్మరాగమణులు. అసలు సిసలు పద్మరాగంపై సూర్యకిరణాలు పడితే ఎంతో దూరం దాకా కాంతులు విరాజిల్లుతాయి. ఎరుపు అనగా గురుగింజ రంగు గల పద్మరాగం అతిశ్రేష్ఠమైనది. అదీ ఉత్తమమైనదాన్ని ధరిస్తే వెయ్యి మంది శత్రువుల మధ్యకెళ్ళినా వెయ్యిమంది శత్రువులకీ నిరాశే మిగులుతుంది. దోషాలున్న వాటిని ధరిస్తే ప్రాణస్నేహితుల మధ్యనున్నా కూడా మహా ప్రమాదమే ఎదురవుతుంది. సరిగ్గా చెప్పాలంటే సౌందర్యవతికి అందం పట్ల అహంకారం వుంటే ఎంత నష్టమో అంత నష్టం జరుగుతుంది. ఆకస్మిక ధనప్రాప్తి ఆశించేవారు ఎక్కువగా ఈ పద్మరాగమణిని ధరిస్తుంటారు.

పితృకార్యాల్లో మరకతమణిని ధరిస్తే

నాగరాజు బలాసురుని పిత్తం తీసుకువెళ్తుండగా గరుత్మంతుడు అడ్డుపడ్డాడు. దాంతో వాసుకి భూమిపై బలాసురుని పిత్తాన్ని వదిలేశాడు. అది పడ్డ పర్వతప్రదేశం మీద జలప్రవాహం వుంది. బలాసురుని పిత్తం నీటిలో కలిసి అది ప్రవహించినంత మేర మరకతములు ఏర్పడ్డాయి. చిలుకరంగు, శిరీష పుష్పరంగు, నాచురంగు, నవహరిత పత్ర రంగులో వుండేవి శుభాలనిస్తాయి. అనేక విషవ్యాధులని కూడా హరించే శక్తి వాటికి కలవు. మరకతమణిని చూడగానే అనిర్వచనీయమైన అనుభూతి కలుగుతుంది. మహా ఆనందం కలుగుతుంది. చిత్రవర్ణం, రాయిలా వుండే మరకతమణులు హాని చేస్తాయి. చెప్పాలంటే ఏనుగు, చేప, కీటకం, తుమ్మెద ఎలా అయితే శబ్దం ద్వారా, రసం చిమ్మటం ద్వారా హాని చేస్తుంటాయో అలా అవి ధరించిన వారు తనకు తాను హాని చేసుకుంటాడు. వీర్య గుణాలున్న మరకతమణిని పితృకార్యాల్లోనూ ధరించి ఉండవచ్చు. శత్రువిజయం కూడా.

వివాహ ప్రాప్తికై కామేశ్వరి మంత్రము

మూలమంత్రము :

**"ఓం హ్రీం శ్రీం ద్రాం ద్రీం క్లీం క్లూం జం
జం వనాఖే కామేశ్వరి బాణదేవతే స్వాహా"**

మహా పద్మనిధి కన్నా గొప్పవి ఆరు ఋతువుల్లోని ఆరోగ్య నిధులు

ఒక సంవత్సరంలో మనకు ఆరుఋతువులు. అటువంటి ప్రతి ఋతువులో కొన్ని ఆహార నియమాలను పాటించాలి. అప్పుడే ఆరోగ్యనిధి మీ స్వంతమవుతుంది. శిశిర వసంత ఋతువుల్లో సుఖాలని పొందాలి. శృంగారంలో ఎక్కువ సార్లు పాల్గొనాలి. వర్షాకాలంలో శిశిర వసంత ఋతువుల్లో పగలు నిద్రపోకూడదు. ఇక హేమంత ఋతువు రెండు నెలలలో పాలకి సంబంధించిన పదార్థాలనీ, పాలనూ వీలయినంత ఎక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా ఎండాకాలంలో అతిచల్లని పానీయాలని తీసుకుంటారు. అది మహా అనారోగ్యం. అతి చల్లని, లేదా అతివేడి శరీరానికి ఎప్పుడూ ప్రమాదకరమే. శరత్కాలం.... ఈ మాసంలో చంద్రుడు ఎంతో చల్లగా వుంటాడు. కవుల కల్పనని సాహిత్యంతో చెప్పినట్టు వెన్నెలలో ఎక్కువసేపు నిద్రించటం చేయకూడదు. ముఖ్యంగా అతివేడి, అతి చల్లనైన పదార్థాలు లేక పానీయాలు శరీరానికి అనారోగ్యాలని తెచ్చిపెడ్తాయి.

వసంత, గ్రీష్మ, శరదృతువుల్లో పెరుగును తినకూడదు. హేమంత, శిశిర, వర్ష ఋతువుల్లో పెరుగును మితంగా తినాలి.

శృంగార కాంక్ష గలవారు వారంలో రెండు సార్లయినా పాతబెల్లం ముక్కని తినాలి.

మహా సౌందర్యం కోసం బ్రహ్మదండిని ఆహారంలో కలుపుకుని సేవిస్తే అద్భుతమైన అందం, తేజస్సు స్వంతమవుతుంది.

◆ ఇవన్నీ శుశ్రునితో ధన్వంతరి చెప్పిన ఆరోగ్యనిధులు.

తరతరాలకీ నిలిచే మహాపద్మనిధి

సత్యానుసారిణీ లక్ష్మీ కీర్తిః త్యాగానుసారిణీ।
అభ్యాససారిణీ విద్యా బుద్ధిః కర్మానుసారిణీ ॥

కడుపులో బిడ్డపడగానే జన్మిస్తుందా....? ధనం అంతే. ధర్మం వల్ల ధనం వస్తుంది. అధర్మం వల్ల వచ్చే ధనం త్వరగా వచ్చినా అది వానికే కాదు... వాని వంశానికి కూడా అపకారం చేస్తుంది. అది సుఖాలని ఇవ్వదు. అదే ధర్మపద్ధతైన జీవనం వల్ల వచ్చే సుఖాలు వారికీ, వారి వంశానికీ పరిపూర్ణంగా లభిస్తాయని ఆత్మకూరు గ్రామాన్ని దానం చేస్తూ విరూపాక్షరాయులు శాసనం చేయించారు. చూశారా... ఆయన ఆ విధంగా జీవించాడు కాబట్టే ఇప్పుడు కూడా ఆయన నామాన్ని తలుచుకుంటున్నాం.



రోగం దరి చేరని శరీర భాగం... అదే పద్మనిధిని ఇచ్చినా, మిశ్రనిధిని ఇచ్చినా....

నాలుక. దానికి రోగం అంటదు. కానీ అన్ని రోగాలను శరీరంలోకి తన కోర్కె కోసం, రుచి కోసం పంపుతుంది. అందుకే జిహ్వ చాపల్యాన్ని అణచి వుంచాలి. ఏదైనా మాట్లాడిస్తుంది. దేన్నైనా తినేస్తుంది. దానికేమి? బాధపడేది శరీరమే కదా. దెబ్బలు తినేది శరీరం. అందుకే మన శాస్త్రాలు, సంప్రదాయం కొన్ని సందర్భాల్లో మౌనం పాటించమనేది. ధనం వున్నా సుఖం లేకుండా చేసేది నాలుకే. అందుకే కనీసం ఆరువారాలు ఈశ్వరునికి ఏకాదశి నాడు అభిషేకం చేయించండి. కనీసం ఆ రోజు అభిషేకం చేయించేవరకైనా నాలుకను సంపూర్ణంగా అదుపులో పెట్టుకుని మౌనం పాటించండి. ఆపై అదే అలవాటవుతుంది. దోషపూరిత నిధులను సుఖనిధులుగా మారుస్తుంది.

84 లక్షల ప్రాణికోటిలో ఒక్క మనిషికే దుఃఖం ఎందుకొస్తుంది... కచ్ఛప నిధి వల్లే

ఆహారం, నిద్ర, మైథునం సకల ప్రాణికోటికీ సర్వసాధారణం. అయితే మనిషికే చాలా కావాలి. వాటి కోసం చేసేదే మోసం. ఆ మోసం వల్లే రోగాలు... దుఃఖం, అశాంతి వస్తాయి. జంతువులకి ఆహారం కనపడితే అంతకు ముందు గాయపడిన జంతువు కూడా వాటితో పరిగెడుతుంది. దానికి గాయం గురించి తెలీదు. ఆ గాయం ఎందుకయ్యిందో మిగతా వాటికి తెలీదు. వాటికి జ్ఞానం లేదు కాబట్టి. అదే మనిషికి జ్ఞానం వుంది. సాటి మనిషి సొమ్ము అన్యాయంగా ఆశించటం... పొందటం తప్పు... పాపం అని తెలిసినా చేస్తాడు. ఆ కర్మ వల్ల గృహంలోని వారికి ఆ మహా ఉసురే రోగాల రూపేణా... సమస్యల రూపేణా పట్టి పీడిస్తుంది. కాన వద్దు.... కచ్ఛపనిధి సంపద వద్దు.

తప్పులు చేస్తే ఎంతటి వారైనా అనుభవించాల్సిందే... దుఃఖాలనిచ్చే నిధుల పొందాల్సిందే

- గురువు భార్యని పొందిన చంద్రుడు.
- అన్నదమ్ముల ధనాన్ని అపహరించినందుకు దుర్యోధనుడు.
- కోడిరూపంలో కూసి దొంగతనంగా అహల్యని చేరిన ఇంద్రుడు.
- మద్యాన్ని పానం చేసి పాపి అయిన శుక్రుడు.
- స్నేహితుడ్ని మోసం చేసిన దుష్టద్యుమ్నుడి తండ్రి.
- ధర్మపరుడిని చంపి బ్రహ్మహత్యాపాతకాన్ని పొందిన రుద్రుడు.

◆ దానమిచ్చి తిరిగి తీసుకున్నందుకు నాగరాజు.

◆ మహాదానాలు చేసిన వాడైన బలిచక్రవర్తి కూడా బంగారాన్ని దొంగలించినందుకు పాతాళానికి నెట్టివేయబడ్డాడు.

◆ తనకి నమస్కరించలేదని సూత మహర్షిని సంహరించిన బలరాముడు.

◆ ఎవ్వరు... ఎలాంటివారైనా పాపం అనుభవింపక తప్పదు. తీర్థాలూ, వ్రతాలూ, దానాలూ ఉపశమనమే. అనుభవించాల్సిందే. కాన పాపానికీ, పాపపు వ్యక్తులకీ దూరంగా ఉండటమే సుఖం... స్వర్గం. నవనిధుల్లో సుఖాలనిచ్చే సంపదలు కావాలంటే పాపపు పనులు చెయ్యకూడదు. అలాంటి వారితో కలవకూడదు. పాపపు పనులలో వారితో చేరితే కర్ణుడు ఏమయ్యాడో తెలియంది కాదు.

కాబోయే జీవితభాగస్వామి(సతి)లో కనీసం రెండు లక్షణాలన్నాయో లేదో చూసుకుని చేసుకోండి

సముద్రుడు శ్రీమహావిష్ణువుకి చెప్పిన సాముద్రిక శాస్త్రం ఆధారంగా –

- హంస వలే మృదువచనం గలిగినది.
- పొడవైన చెవులు
- చక్కని నాసిక.
- శంఖం వంటి మెడ.
- పెద్దపాదము వలదు.
- పై పెదవిపై ఎక్కువ రోమాలున్నా వలదు.
- ఉంగరాలు జుట్టు గల స్త్రీ.
- ఎర్రకమలం రంగు గల చేతులు.
- అర్ధచంద్రాకార నుదురు.
- వెన్నుముకని తాకే జుట్టుగల స్త్రీ.
- మృదువచనము గలది.
- గుండ్రని ముఖం లేదా బాలసూర్యుని తేజస్సు.
- బింబాఫలం వంటి పెదవులు.
- నడిచేటప్పుడు చిటికెన వేళ్ళు నేలకి తగిలేలా వుండాలి.
- పొడవుగా లేక పొట్టిగా లేని చేతి గోళ్ళు.
- ముఖం, చేతులపై బాగా ఎక్కువగా జుట్టు వుండరాదు.

- తెల్లని సమానమైన దంతాలు.
- ఎడమ చెవి, చేతులు, మెడ వీటిపై ఎక్కడైనా పుట్టుమచ్చ.
- బిగ్గరగా మాట్లాడినప్పుడు భుజాలు కదలరాదు.
- నెమ్మదిగా నడిచే లక్షణం.
- ఎడమవైపుకి తిరిగి నిద్రించే లక్షణం (కుడివైపు తిరిగి స్త్రీ, పురుషులు ఎవ్వరూ నిద్రించరాదు)
- బాలాసన భంగిమలో నిద్రించే స్త్రీ.

సాముద్రిక శాస్త్రం ప్రకారం ఉత్తమమైన ఒక్క లక్షణం వంద చెడు లక్షణాలని దగ్గరికి రానీయదు.

పక్షపాతం గలవారిని దూరంగా ఉంచాలి... లేదంటే శంఖనిధి కష్టాలే

అన్ని రకాలుగా నష్టపరిచిన వారి గురించి మీ ముందే వారి గొప్పతనాన్ని చెప్పేవారుంటారు. అలాంటి వారిని దూరంగా ఉంచండి. లేకపోతే విపత్కర పరిస్థితుల్లో మీరు ఓడిపోవాల్సి వస్తుంది. మీకు నష్టం చేసేవారి గురించి గొప్పగా చెప్పిన వారిని దూరంగా ఉంచకపోతే కర్ణుడిలా అవ్వాల్సి వస్తుంది.

కదనరంగం కన్నా ముందే శల్యుడు పాండవుల యందు ప్రీతి కలిగినవాడు. అలాంటి శల్యుణ్ని పక్కనుంచుకోవటమే కర్ణుడు చేసిన తప్పు. సరైన సమయంలో కర్ణుడితో ఏమన్నాడో చూడండి....

- మద్రదేశం వాళ్ళు (కర్ణుడి రాజ్యం) పెట్టిన వాళ్ళకే ఎసరుపెట్టే రకం
- మిత్రద్రోహులు.
- దుర్మార్గులు.
- పాప దేశంలో జన్మించిన వాళ్ళు, నీచులు.
- వావి వరుసలు ఉండవు.
- తల్లిపాలకన్నా ముందే మద్యపు రుచిని చూస్తారు.
- విలువలు లేవు.
- పుట్టేది ఒకరికి, చెప్పుకునేది మరొకరికి.
- ఎంగిలి తిన్న కాకుల్లా భంగపడతారు.
- అర్జున, శ్రీకృష్ణులు సూర్యచంద్రులు వంటివారు. నీవు మిణుగురు పురుగు వంటి వాడవు.

తన ముందే శల్యుడు అన్ని మాటలు మాట్లాడుతుంటే కర్ణుడెక్కడ సావదాన చిత్తంతో యుద్ధం చేస్తాడు...? కోపం, అసహనం ఆవహించి అతడ్ని పరాజితుడ్ని చేశాయి. కాన అలాంటి వాళ్ళని ముందే పట్టుకుని గెంటెయ్యండి. మహాపద్మనిధి చేరువులో ఉన్నా అందుకోనీయరు.

శ్రావణ మాసమున జన్మించిన వారలు

పుత్రైశ్చ పౌత్రైశ్చ కళత్రమిత్రైః
సుఖేచ తాతస్య నిదేదేకర్తా ।
లోక ప్రసిద్ధః కఫవాన్వదాన్యో
గుణాన్వితః శ్రావణమాస జన్మా ॥

ఈ మాసములో జన్మించిన వారికి తల్లి, తండ్రి, పెద్దల అన్న మహా గౌరవం, ప్రేమ. సంసార సౌఖ్యాన్ని పరిపూర్ణంగా పరమానందంగా అనుభవిస్తారు. మంచి దాన గుణం వుంటుంది. మంచి నడవడికలు గలవారు అయితే పెద్దల ఎడల గౌరవం మర్చిపోతే కష్టాలు తప్పవు. కుందనిధి బాధలు తప్పవు.

పద్మ, మహాపద్మ, నీలనిధులనిచ్చేది చిన్న గెలుపు

పీకల లోతు సమస్యలు... మహా వ్యధలు పడుతున్నా కృంగిపోకూడదు. చిన్న అవకాశం ఖచ్చితంగా వస్తుంది. అదే మిమ్మల్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఆ సమయంలో వచ్చే అవకాశం అమృతం త్రాగినా కూడా రాదు. మానసిక సంసిద్ధత, ఓపిక కావాలి. మీరొక్కటే గుర్తు పెట్టుకోండి. ఎవరూ మిమ్మల్ని చంపరు. ఉరి తీయరు. సమస్యలకి డీలాపడితే ఆ రెండూ మీకు మీరే కొని తెచ్చుకున్నట్టు. అవమానం, బాధలు. మహా మహా వాళ్ళే పడ్డారు. సమస్యకి దూరంగా వెళ్ళద్దు. సమస్యకి దగ్గరగా వుండద్దు. సమస్య లోపలికెళ్ళండి. అప్పుడే అది పరిష్కారం అవుతుంది. అన్ని దారులు మూసుకుపోతే శాంతి మంత్రం. మౌన మంత్రం. అదే మీకు పూర్వ వైభవాన్ని తెచ్చి పెడుతాయి. మహా మహుల జీవనాలను చదివి చెబుతున్నాను. కొంతమందిని చూసి రాస్తున్నాను. తిప్పతీగని నాటి రోజూ రెండు ఆకులని తీసుకుని నమలండి. ఉసిరిపై దీపం వెలిగించి ఈశ్వరుని ఉంచండి. గెలుపు దారి ఈశ్వరుడే చూపిస్తాడు.

నందనిధి ద్వారా పొందిన అనారోగ్యాన్ని దూరం చేసే చెరకాభిషేకం

నందనిధి పొందిన వారి వద్ద అపార లక్ష్మి వుంటుంది. అయితే శరీరం సహకరించదు. కారణం నందనిధి పొందిన వారికి పొగడ్తలన్న ప్రీతి. వారినే దగ్గరుంచుకుంటారు. తద్వారా ధనంతో పాటు శరీరం కూడా పెరిగిపోతుంది. దాంతో జీవితం పట్ల అనాసక్తత. అలాంటివారు అయిదు సోమవారాలు కేవలం చెరకు రసంతో శివునికి అభిషేకం చేయించి, ఆ రోజు ఆహారంగా చెరకు రసాన్ని మాత్రమే స్వీకరిస్తే అనాసక్తత వీడుతుంది. చేసే వాళ్ళు వారి వారి ఆరోగ్యాన్ని బట్టి చేయాలి సుమా..... ఉసిరి, కలబంద మొక్కలను నాటండి. రోజూ ఉసిరి, కలబంద రసం త్రాగండి.

మకరనిధి లక్షణాలు గలవారితో దూరం

ఓ రైతు అనంతమైన పంట పండించాడు. అందరూ అతన్ని పొగడసాగారు. అవును నేను పొలంలో ఏకకాలంలో పూలు, కాయలు, పండ్లు, నవధాన్యాలు పండించగలను అనేవాడు. ఓసారి అతని పొలం ప్రాంతంలోకి ఓ ఆవు వచ్చింది. పొలం దెబ్బతింది. దాంతో కోపించి ఆవును చచ్చేట్టు కొట్టాడు. దాంతో ఊరి జనం.... 'నీవు గోహత్యా పాతకం పొందావు. నీవు అనర్హుడవంటే.. కొట్టింది కర్ర నేను కాదు అనగా గోహత్య పాతకం కర్రను పట్టుకుంది. ఆ కర్రని పట్టుకుంది చేయి... చేయికి అధిష్టాన దేవత ఇంద్రుడు. కాన గోహత్యాపాపం ఇంద్రునిది కూడా అన్నారు. మరి పొలం, పంట సమృద్ధిగా నేనే పండిస్తున్నావని చెప్పావు కదా...అప్పుడు కూడా ఉపయోగించింది చేతులనేగా అని అడిగాడు. అప్పుడు నా తెలివితేటలు ఉపయోగించాను. కేవలం నా చేయి కర్రవంటిదే. నేను చెప్పిందే చేసింది. కాన ఆ పొలంలో పండించే ప్రతిదీ నా సొత్తు అన్నాడు. అలా వితండవాదం ఆడేవాళ్ళు మకర నిధి లక్షణాలు గలవాళ్ళు. అలాంటి వారితో పరిచయం, స్నేహం ఎప్పటికైనా మనకి సమస్యలను సృష్టించి పెడతాయి. వారి తప్పులని మన మీద నిర్ధాక్షిణ్యంగా పెట్టేస్తారు.

కృంగిపోకపోతే నవనిధులలో సుఖాలనిచ్చే నిధులు తప్పక అందుతాయి

వివాహంలో అరుంధతీ నక్షత్రం చూపిస్తారు . కారణం గృహధర్మం ఎంత పవిత్రంగా నిర్వహించాలో చెప్పటానికి. అలాగే పెళ్ళిలో వరునికి ధృవ నక్షత్రం చూపిస్తాడు బ్రాహ్మణుడు. దేనికో తెలుసా? ధృవుడు పట్టుదల గలవాడు. దేన్నైనా గెలిచి తీరాలని నిరూపించినవాడు. నవనిధులకన్నా గొప్పదైన తపస్సు ద్వారా దశనిధినే పొందినవాడు. చిన్నతనంలో ధృవునికి అవమానం జరిగింది. పినతల్లి అన్న మాటలతో తనేంటో చూపించాలనుకున్నాడు. శ్రీమహావిష్ణువు గూర్చి తపస్సు చేశాడు. ఇంద్రుడు ఎన్ని ఇబ్బందులు పెట్టినా చెదరలేదు. తొణకలేదు. చివరకు శ్రీమహావిష్ణువు ప్రత్యక్షమయ్యాడు. తన శంఖాన్ని తాకించి ఆశీర్వదించాడు. తన భక్తుడి కోసం ధృవమండలాన్ని నిర్మించి అందులో శాశ్వతమయ్యేలా చేశాడు. అలా ధృవుడు చిరంజీవుడయ్యాడు. శాశ్వతకీర్తివంతుడయ్యాడు. అల్పుడవని అవమానించినా, ఎవరెన్ని అడ్డంకులేర్పరిచినా గెలిచి చూపించాడు. ధృవుడు రాజ పుత్రుడు. అతనే అన్ని అవమానాలను ఎదుర్కొన్నాడు. కాన అవమానం, బాధ. నష్టం.... ఎటువంటివి కలిగినా వేటికీ చలించకుండా పట్టుదలగా సాధించమని వివాహంలో వరునికి ధృవనక్షత్రం చూపిస్తారు. కత్తిపోట్లకి కూడా కృంగనివాడు మాటలనే శూలాలకి కార్తివీర్యార్జునుడైనా లొంగిపోతాడు. అలా వేటికీ లొంగకూడదని ధృవ నక్షత్ర దర్శనం.



స్త్రీ ధనం ఆశించదు. స్త్రీ ఎలా వున్నాడని చూడదు.... వీరుడ్ని, ధీరుడ్ని
అయితే ఇష్టపడుతుంది. పైసా ఆశించదు.. అది స్త్రీ తత్వం.
అది తెలుసుకోకుండా ప్రతి స్త్రీని స్కానింగ్ చేయద్దు. వృధా ప్రయాస.
పైగా కుంద నిధి ప్రతిఫలంగా దొరుకుతుంది.

అధర్మ సంపాదన శాశ్వతం కాదు....
ఆ ధనం కుంద, మకర నిధులే

పది సంవత్సరాల సంపాదన అధర్మ పద్ధతుల్లో పదినిముషాల్లో రావచ్చు. పదేళ్ళు సుఖపడచ్చు. కానీ మళ్ళీ నరక వేదన పడాలి. ధర్మపద్ధతిలో సాధిస్తే ఆ సుఖం వేరు. శ్రీరాముడు పన్నెండు యేళ్ళు అరణ్యవాసం చేశాడు. ధర్మబద్ధంగా రావణాసురుడితో యుద్ధం చేశాడు. పదివేల సంవత్సరాలు రాజ్యాన్ని పాలించాడు. అదే సీత గురించి సుగ్రీవుడితో కాక పరాయి వాడి సొత్తుకి ఆశపడ్డ వాలితో స్నేహం చేస్తే... పదినిముషాల్లో సీతాదేవిని తెచ్చి శ్రీరాముడికి అర్పించేలా చేయగల సమర్థుడు వాలి. అయినా చేయలేదు. ధర్మన్యాయబద్ధమైన వారితోనే స్నేహం చేశాడు. కాన అధర్మపరులతో తిరిగితే వచ్చే ధనం, కీర్తి, సుఖాలు బీడు భూమి మీద నీటి చుక్క పడినంత సేపే.

మహామృత్యుంజయ మంత్రము

మూలమంత్రం :

ఓం త్ర్యంబకం యజామహేసు గంధం పుష్టివర్ధనం,
ఉర్వారుక మివబంధకాన్ మృత్యోర్ముక్షియ మామృతాత్‌।

మంత్ర వివరణ : సుగంధ భరితుడు, త్రినేత్రుడు, మంచుపర్వతముపై నివసించు కైలాసనాధుడు, సర్వప్రాణి కోటికీ రక్షణ కల్పించువాడు, అర్థనారీశ్వరుడైన ఆ పరమశివుని పూజించటం వల్ల మృత్యుభయము తొలగిపోవును.

కలియుగమునందు అపమృత్యుభయము మానవులకు అధికముగా ఉన్నది. వాహనముల వలన, శత్రువుల వలన, కాలుష్యము వలన, వైద్యము లేని విపరీత వ్యాధుల వంటి వాని వలన వచ్చెడి అపమృత్యు భయమును పూర్తిగా తొలగించి ఆయుష్షు పొందేలా చేసేదే ఈ మహా మృత్యుంజయ మంత్రము. సోమవారం నాడు తెల్లవారుజామున 108సార్లు పఠించటం ద్వారా శుభములను పొందండి.

మార్గశీర్షమాసమున జన్మించినవారు

సత్తీర్థయాత్రానిరతః సుశీలః
కలాకలాపూకుశలః విలాసీ ।
పరోపకర్తాధృతసాధుమార్గో
మార్గోద్భవోవై విభదఃసమేతః ॥

ప్రయాణాలన్న అత్యంత ఆసక్తి. కళల పట్ల మంచి ఉత్సాహం కలిగి వుంటారు. పదిమందికీ సహాయం చేసే తత్వంతో పాటు దయా గుణం ఎక్కువ. అయితే ధర్మ, న్యాయ, సన్మార్గంలో వుంటే

మహా సుఖాలు పొందుతారు. తన వారికి ఇస్తారు. విలాసాల వైపు అనగా అరవై నాలుగు కళల్లో ఉండకూడని కళల్లో ఉత్సాహం వంటి వాటి వెళితే మాత్రం పద్మ, నీల నిధులు కూడా కరిగి కచ్ఛప నిధి తాలూకు కష్టాలు పడాల్సి వస్తుంది.

వైఢూర్యమణి

బలాసురుని నాదం ప్రళయకాల ఘోషవలే సాగినప్పుడు దాని నుండి విదూరమను పర్వతం వద్ద గొంతు నాళాలు పడగా వైఢూర్య గనులు ఏర్పడ్డాయి. నిజానికి వైఢూర్యమణి మహాకాంతినిచ్చే మణి. నెమలి కంఠం, వెదురు ఆకు రంగు కలవి సర్వశ్రేష్ఠములు. తనని ధరించిన వానికి మహా సౌభాగ్య సంపదలనిస్తుంది. అదే దోషాలున్నది పెట్టుకుంటే అంతే హాని చేస్తుంది. శిశుపాల, గాజు వంటివి వైఢూర్యంలాగానే వుంటాయి. కానీ కావు. ఈ వైఢూర్య పటిమ గురించి బ్రహ్మదేవుడు చెప్పాడు. నైమిశారణ్యంలో సూతుడు మునులకు ఈ రత్నాల గురించి తొలుత చెప్పాడు.

శ్రీ వేంకటేశ్వర మహామంత్రము

మూలమంత్రము :

"శ్రీ వేంకటేశాయ నమః" అని స్త్రీలు "ఓం నమో వేంకటేశాయనమః" అని పురుషులు జపించవలయును.

జపించు విధానము :

కలియుగ ప్రత్యక్ష దైవము, తిరుమల గిరివాసుడు, పద్మావతి సమేతుడు కష్టములను అవలీలగా తొలగించి ముక్తిని ప్రసాదించెడి ఆ వేంకటేశ్వరుడిని భక్తి శ్రద్ధలతో పూజించి ధూపదీప నైవేద్యములను సమర్పించి పై మూలమంత్రమును వెయ్యి నూటఎనిమిది లేదా నూట ఎనిమిది సార్లు నిత్యము జపించిన ఆ గోవిందుడి కరుణ మనపై ప్రసరించి అన్ని కష్టములను తొలగించును.

పులకమణి

వాయుదేవుడు బలాసురుని శరీరాన్ని పూజించి అనేక పర్వతాల్లో, నదుల్లో స్థానపరిచాడు. బలాసురుని గోళ్ళు పడ్డ చోట ఉద్భవించాయి. ఈ మణులను మాలగా చేసి ధరిస్తే అనంతమైన భోగాలను, సుఖాలను ఇస్తుంది. అయితే ఈ మణి సరయినది కాకపోతే అంతే భయంకర కష్టాలు కలుగుతాయి. పద్మ, నీలనిధులున్నా దోష మణి అయితే నంద, మకర నిధులవుతాయి.

తుమ్ము కూడా మంచిదే

తూర్పు, పడమర, ఉత్తరం వైపు నుంచి తుమ్ము వినిపిస్తే శుభం, ధనకరం.

స్వర్గం మీ చేతుల్లోనే వుంది....

భగవంతుడు మొదట స్వర్గాన్ని సృష్టించాడు. దాంతో దేవతలంతా 'నాకు కావాలి.. నాకు కావాలని' అంతా ఎగబడసాగారు. దాంతో భగవంతుడు 'ఎంతమందికని స్వర్గాన్ని ఇవ్వాలి...' వారితో అని 'కింద భూలోకం వుంది చూడండి... ఎన్ని స్వర్గాలో ఎన్ని నరకాలో. అక్కడ నవనిధులున్నాయి. నవనిధుల్లో స్వర్గాన్నిచ్చే నిధులు మూడు, దుఃఖాల్నిచ్చే ఆరు నిధులు కూడా అక్కడే వున్నాయి. భూలోకంలో వున్న ప్రతి ఇల్లు స్వర్గమే. కానీ దాన్ని స్వర్గంగా ఉంచుకునేది, నరకంగా మార్చుకునేది భార్యాభర్తల చేతుల్లోనే ఉంది. కాన మీరు వివాహం చేసుకోండి. ఏది కావాలో తేల్చుకోవల్సిందే మీరేనన్నాడు. కాదు స్వర్గము కావాలన్నారు వారు. అది వేరే విషయం. ఆ గాథలో ముఖ్యాంశం మన జీవితాల్ని నందన మయం చేసుకునే అవకాశాన్ని మనకే ఇచ్చాడు. కష్టాలు, సమస్యలు అంటే.... అవి దాదాపు మన ప్రవర్తన, అమాయకత్వం, అతిప్రేమ, అతి చనువుల వల్ల వచ్చినవే.

భర్త నుంచి మహాపద్మనిధిని పొందాలంటే

గృహమంటే పొగడ చెట్టు, పారిజాతం నీడ. ఆ నీడ పడే ప్రాంతమంతా శుభ్రంగా అలికి పరిశుభ్రంగా వుంచి ఎదురు చూసేది భార్య. పొగడచెట్టు, పారిజాతం చెట్టు పూలని కోసుకునే అర్హత మనకి లేదు. అవే ఇవ్వాలి. అంటే వాటి నుంచి రాలినవే మనం తీసుకోవాలి. అందుకే ఆ చెట్టు నీడ పడే వద్ద శుభ్రంగా వుంచేది. ఆ చెట్టు అనే భర్తకి భార్యకి ఎప్పుడు ఏమి ఇవ్వాలో తెలుసు. దానర్థం భార్య తన ధర్మాన్ని నిర్వర్తించాలి. అప్పుడే పూలు అనే మాధుర్యం అందుతుంది.

ఏ వారం ఏ రంగు ధరిస్తే కలిసి వస్తుంది.

ఆదివారం ఎరుపు...సోమవారం తేనె రంగు కలవి, మంగళవారం సింధూరం రంగు కలవి, బుధవారం ఆకుపచ్చ, గురువారం గోధుమ రంగు కలవి, శుక్రవారం లేత ఎరుపురంగు కలవి, శనివారం ఆకాశపురంగువి ధరించాలి. కేవలం రంగు బట్టలని ధరించటం వల్ల ఏదో కలసి వచ్చేస్తుందని అనుకోవద్దు. ఎండలో నల్లని రంగు వేసుకుని వెళ్ళండి... చెప్పినా వెళ్ళరు. ఎందుకని? అలాగే... బాగా చలిలో తెలపురంగు వాడరు ఎందుకని.. శరీరం తట్టుకోలేదు. రక్షించబడదు. అందుకే ఓ వారం ధరించి చూడండి.. శరీరం తేలికై మంచి ఆలోచనలని ఇచ్చి మంచి మార్గంలోకి నడిపిస్తుంది.





ఉద్రేకం, కోపం, ఈర్ష్యలు పద్మనిధిని కుందనిధిగా మార్చి ఆయుష్షును తగ్గిస్తాయి

రోజువారి జీవినంలోనే కాదు, కొన్ని వృత్తుల్లో ముఖ్యంగా రక్షణ, న్యాయ, ఆర్థిక రంగాలలో వున్న వారికి విపరీతమైన ఒత్తిడి వుంటుంది. మహా అధికారం వుంటుంది. అలాంటి వారు ఒక్క విషయం ఆలోచించండి. వేరే రంగంలో ఉద్యోగ విరమణలో వున్న వాళ్ళు ఎంతమంది ఎన్ని సంవత్సరాలు ఫించన్ తీసుకుంటున్నారు. అదే మీ రంగంలో వాళ్ళెంత మంది తీసుకుంటున్నారు. కాన అనవసర ఆవేశ, ద్వేష, ఆశలకి వెళ్ళకుండా ఉద్యోగ ధర్మం నిర్వర్తించండి. లేదంటే మీ కష్టార్జితం కుంద, మిశ్రనిధులుగా మారతాయి. తద్వారా మనవలు, మునిమనువరాండ్ర వివాహాలు చూడగలుగుతారు. వారంలో రెండు సార్లయినా ఆలయానికి వెళ్ళండి. ఒక్కపూట మౌనవ్రతం చెయ్యండి. ఒక్క పదినిముషాలైనా దైవస్మరణ చేయండి. అదే మీ ఆయుష్షును పెంచుతుంది. శ్రీలక్ష్మీదేవి ధనం ఇస్తుంది. కానీ అనుభవించే అదృష్టాన్ని ఇచ్చేది శ్రీమహావిష్ణువే.

విజయాన్నిచ్చే ఓంకార నాదం నీలనిధే

మునులు, తాపసులు తపస్సు చేసుకునేటప్పుడు 'ఓం' అన్న శబ్దాన్ని నోటిలోంచి పలుకరు. నాభినుంచి మనసులోంచి గొంతులోకి తెచ్చుకొని నోటి నుండి ఉచ్ఛరిస్తారు. అలా పలికితే వచ్చే శబ్దం దిగంతాలను దాటి ఆ పరమేశ్వరుణ్ని చేరుతుంది. ఆలయానికి వెళ్ళేటప్పుడూ, లేదా మీ పూజా గదిలో ఓంకారాన్ని ఆ విధంగా పలకండి. చుట్టూ ఉన్న శబ్దాలని ఆలకించకండి. కళ్ళు మూసుకుని ఈ విధంగా చేయటం వల్ల మీ శరీరంలోకి ఎంతటి శక్తి వస్తుందో తెలుస్తుంది. ఉచ్ఛరించిన అనంతరం చేతులు రాపిడి చేసుకుని కనులపై అద్దుకుని మెల్లగా కనులు తెరవండి. ఏ కార్యమైనా ఎంత వేగంగా పూర్తిఅవుతుందో, చెయ్యగలుగుతారో తెలుస్తుంది. అపార లక్ష్మి భాండాగారం మీ సొత్తు అవుతుంది.

పరనిందవల్ల కచ్ఛపనిధిని పొందినట్టే

కచ్ఛపనిధిని పొందితే సుఖాలు, ఆ వెనువెంటనే కష్టాలు... మొత్తానికి సుఖముండదు. ఆ కష్టాలు రావటానికి పరనింద వెయ్యటమే. త్రికాలవేత్త నారదుడంతటి వాడు పరనిందలు చేసినందుకు భూలోకంలో మానవస్త్రీని వివాహమాడి సకల బాధలు, అవమానాలు పొందాడు. పరనింద మహా భయంకరమైన దోషాన్నిస్తుంది. అకాల కష్టాలెందుకు వస్తున్నాయి అని అనుకుంటారు. ఓసారి వెనక్కి తిరిగి చూసుకోండి. ఆ పరనిందల వల్లే కష్టాలు. అలాంటి వారు దోషం పోవటానికి సువాసినీ వ్రతం చేసుకోవటమే మార్గం. భర్త ఆర్థిక స్థితిలో మార్పు వస్తుంది.

వ్రతాన్ని భక్తితో చెయ్యాలనుకోవాలి కాని ఆడంబరాలకి పోకూడదు.

సర్వం పోయినప్పుడు నమ్మకమే నవనిధులలోని సుఖాలనిచ్చే విజయలక్ష్మిని వరించేలా చేస్తుంది

శ్రీమహాలక్ష్మి ఇచ్చే అపూర్వమైన నవనిధుల్లో ముఖ్యమైనవి పొంది అనుభవించి, కారణాల సంగతి అటుంచి జీరోకి పడిపోయినా సరే తిరిగి అన్నింటినీ పొందగలరు. ఆ సమయంలో కావాల్సింది విశ్వాసం, నమ్మకం. ఓ ఊరిలో మహా క్షామం. సకల బాధలు. పశువులు గడ్డి లేక చనిపోతున్నాయి. అలాంటప్పుడు కాశీకి వెళుతూ ఓ స్వామీజీ ఆ వూరికి వచ్చాడు. వాళ్ళు తమ బాధలన్నీ ఆయనకి విన్నవించుకున్నారు. పూర్వ వైభవం గూర్చి చెప్పారు. దానికి స్వామీజీ ఫలానా రోజు నుంచి ఈ ప్రాంతంలో వర్షాలు తప్పక పడతాయని చెప్పి వెళ్ళిపోయాడు. ఆ రోజుకి నేను దగ్గరిలో జ్యోతిర్లింగాన్ని దర్శనం చేసకుని మళ్ళీ ఇటు వచ్చే కాశీ వెడతానని చెప్పాడు. ఆ ఊరు ఊరంతా ఎందుకు వానలు ఆ రోజున పడతాయిలే అని అనుకున్నారు. కానీ ఒక్క రైతు మాత్రం భూమి సాగు చేసుకున్నాడు. విత్తనాలు చల్లుకున్నాడు. అంతా సిద్ధం చేసుకున్నాడు. ఆ రోజు రానే వచ్చింది. ఎండ నిప్పులు కక్కుతోంది. స్వామీజీ కూడా వచ్చేశాడు. అందరూ ఏది వర్షమని అన్నారు. ఆయన అందర్నీ చూశాడు. వారంతా కూడా ఆ భావనతోనే ఆయన వంక చూశారు. ఆయన వేలుపెట్టి ఓ వైపున చూపించాడు. విత్తనాలు చల్లుకున్న వ్యక్తి గొడుగేసుకుని వస్తున్నాడు. స్వామీజీ నవ్వాడు. క్షణంలో ఆకాశం రంగు మారింది. మేఘాలు కదిలాయి గుంపులు గుంపులుగా. టప్... టప్... టపటపటప.. వర్షం చూస్తుండగానే పడింది. భూమి తడిచింది. ఆ వర్షపు నీటిలోనే తడస్తూ స్వామీజీ చెప్పాడు. “వర్షం నా వల్ల వచ్చిందా... భూమిని దున్నుకుని విత్తనాలను చల్లుకుని నమ్మకంగా ఆకాశం కేసి చూసిన ఆ రైతు వల్ల వచ్చిందా....?”

ఆలోచించండి. మీరు చెప్పలేరు. నేనే చెబుతాను. ఆ రెంటి వల్ల కాదు. వర్షం వస్తుంది. అది సత్యం. నమ్మకం... విశ్వాసం... తన పని తాను చేశాడు. తీరా వర్షం పడే సమయానికి తను సిద్ధంగా లేకపోతే...? శ్రీమహాలక్ష్మి తలుపు తడుతుంది. సిద్ధంగా వుండాలి. తలుపు కొడితే తీయటానికి సిద్ధంగా ఉండాలి. శ్రీలక్ష్మీదేవి తలుపు కొడుతుందా లేదా అన్న సందేహాన్ని పెట్టుకుంటే అంతే. కథలో దయచేసి లాజిక్ వెతకకండి. మీ మీద మీకు నమ్మకం పోకూడదు. పోయిందా ఇక అంతే. నమ్మకం గురించి ఓ విషయం చెప్తాను. కోటి రూపాయలకి మించిన విషయం అది. మీరు ఇబ్బందుల్లో ఉంటే మీ ఆడవాళ్ళ చేత కూడా సంతకం పెట్టించండి అంటే వాడ్ని మీ పద్ధతిలో బైటికి పంపించండి. అప్పుడే మీలో ఇంకా విద్యుత్తు ఉన్నట్టు.

మౌనంగా పనిచేయటం ద్వారానే నీలనిధి

ఉదయం లేవగానే వృత్తి కార్యకలాపాలు కాగానే మాట్లాడటం ప్రారంభమవుతుంది. అక్కడ్నించే సమస్యలు. ధనం, కష్టాలు, సుఖాలకు బీజం పడుతుంది. చాలా ధనం, కీర్తి సంపాదించిన నా మిత్రుడ్ని అడిగాను. ఇంత సామ్రాజ్యాన్ని స్థాపించావు... అసలు సమస్యలు లేకుండా ఎలా వుండగలుగుతున్నావని. దానికి ఆయన చెప్పిన సమధానం మౌనవ్రతం అన్నాడు. ఆశ్చర్యపోవటం నా వంతయ్యింది. దానికి ఆయన చెప్పాడు. వృత్తి సంబంధించిన విషయాల్లో అసలు మాట్లాడను. అవతల వాళ్ళు చెప్పేది వింటాను. దాని వల్ల వాళ్ళ అసలు ఉద్దేశ్యం తెలుస్తుంది. జాగ్రత్త పడతాను. ఇక పనివాళ్ళకి కూడా దాదాపు చూపులతోనే చెబుతాను. చిన్నది పగలకొట్టినా మాట్లాడను. 'కానీయ్ జాగ్రత్త' అని కనుసైగలతోనే చెబుతాను. దానికి వాళ్ళు మానసికంగా బాధపడి మరింత జాగ్రత్తగా మసులుకుంటారు. నా వృత్తిలో ఉదయం పది నుంచి రాత్రి పదివరకూ ఉంటాను. ఆ సమయం ఎవరికీ కేటాయించను. శనివారం, ఆదివారం నా భార్యాపిల్లలకి, నా స్నేహితులకి రాత్రి తొమ్మిది తర్వాత. అదే నా విజయ రహస్యం.

'అంటే రోజుకి పన్నెండు గంటలు కష్టపడుతున్నావు? అంతేనా?' అడిగాను. 'కాదు... రోజుకి పన్నెండు గంటలు నా పనిమీద శ్రద్ధ చూపిస్తున్నాననీ, భగవంతుడి పూజను ఎంత భక్తిగా, శ్రద్ధగా, నిష్ఠగా చేస్తానో అంతే నా వృత్తిగా కూడా వుంటాను. అంతెందుకు రోజుకి నాలుగుగంటలు పనిమీద శ్రద్ధ పెడితే తినటానికీ, ఉండటానికి జరిగిపోతుంది. ఎనిమిది గంటలు పనిచేస్తే నాకూ, నా భార్యాపిల్లలకి సకల సుఖాలు. అదే పన్నెండు గంటలు అయితే కీర్తి, గౌరవం, పుణ్యం, పురుషార్థం. ఇంకా చెప్పాలంటే స్వర్గసుఖాలు. చాలా మంది నాలుగంటలు, ఎనిమిది గంటలు పనిచేసి చెయ్యలేకపోతున్నామని బాధపడతారు. కలిసిరావటం లేదు, సంపాదించింది నెలకి సరిపోతుందని అంటారు. ఎంతసేపు ఎన్నిగంటలు పనిచేస్తున్నారు అని ఆలోచించరు. ఎవరైనా చేసే పనిమీద శ్రద్ధపెడితే ఎవ్వరైనా ఏదైనా సాధించగలరని' చెప్పాడు.

నిజమే.... 'నేను అనుకున్నాను. ఇకపై నేనూ పన్నెండు గంటలు పనిచేయాలని. '

ఇల్లాలి మాటే నెగ్గాలి - అప్పుడే నీలనిధి

గృహంలో ఇంటి ఇల్లాలి మాట వినాలి. ఎందుకంటే స్త్రీ కట్టుకొయ్యలాంటిది. ఆ కర్ర అనే సంసారం చుట్టూతానే ఆమె ఆలోచనలు, పని వుంటుంది. అందుకే గృహస్థుడు భార్య మాటనే వినాలి. అప్పుడే సుఖం, సంతోషం. కీచక రావణాది హిరణ్యకశ్యపులు ఇల్లాలి మాటలు వినకపోవటం వల్లే సర్వం, సకలం పోగొట్టుకున్నారు. అయిన వార్ని అనాథలని చేశారు.



చెడు వైపు వుంటే సమయం వచ్చినప్పుడు వచ్చెయ్యాలి అప్పుడే కుందనిధి మిమ్మల్ని వరించదు

దుర్మార్గుల పక్కనుంటే తాత్కాలిక సుఖాలు. అదే ధర్మం వైపు వుంటే తాత్కాలిక కష్టాలు. ఒక్కోసారి మన ప్రమేయం లేకుండానే అధర్మం వైపు ఉండాల్సి వస్తుంది. అలాంటప్పుడు ధృతరాష్ట్ర పుత్రుడైన యుయుత్సుడిలా ధర్మం వైపు వెళ్ళాలి. కురుపాండవుల యుద్ధంలో కౌరవుల యందు మిగిలింది కరణ అనే వైశ్యపత్నియందు కలిగిన యుయుత్సుడు ఒక్కడే. క్షేత్ర ప్రారంభంలో ధర్మరాజు కౌరవసేన నుద్దేశించి ఎవరైనా పాండవపక్షం చేరాలంటే ఇప్పటికైనా మించిపోయింది లేదు. రావచ్చు అంటాడు. అప్పుడు యుయుత్సుడు ఒక్కడే వస్తాడు. ఆ ఒక్కడే మిగులుతాడు. పాండవులతో పాటు సకల నవనిధులను అనుభవించాడు.

సమస్యలు లేని మానవ జీవితం ఉండదు

వాటి గురించి వ్యసనాలవైపు, కోప తాపాల వైపు వెళితే పోయేది ఆరోగ్యమే. ఎంత ధనమున్నా దగ్గుతూ, ఆయాసపడుతూంటే నీ ధనంతో సుఖించే స్నేహితుడు కూడా నిన్ను కలవటానికి ఇష్టపడడు. అనారోగ్యం వుంటే మదవతిని బంగారంతో ముంచెత్తినా మీద చెయ్యి వెయ్యనీయదు. నడవలేకపోతే బ్రహ్మోత్సవాలు సంగతి అటుంచి వీధి బైట గుడికి కూడా వెళ్ళలేరు. ఆయుత చండీహోమం చేయటం అటుంచి ఏకాదశి రోజున ఈశ్వరునికి అభిషేకం కూడా చేయలేరు. ఆరోగ్యం ధనం కన్నా కొన్ని లక్షల రెట్లు గొప్పది. పాండవులు అన్నేళ్ళు అరణ్యవాసం చేశారు. కురుక్షేత్రంలో గెలిచారు. భూమికంతటికీ రాజులయ్యారు. ఆ తర్వాతేమన్నా సుఖంగా వున్నారా? సమస్యలు లేవా? ఆపై ఎన్నో సమస్యలు. సమస్యలు మానవ జీవితంలో భాగం. వాటి గురించి అనారోగ్యం చేకూర్చే పనుల వైపు వెళ్ళవద్దు. ముఖ్యంగా ఆడవారు సమస్యల గురించి ఎక్కువ మదనపడితే వందకోట్లిచ్చినా తిరిగిరాని మీ అందం, తేజస్సు, వన్నెలు తగ్గుతాయి. ఆ తర్వాత ఎంత ధనం వచ్చినా, ఏమి వచ్చినా వృధా. నవనిధుల్లో మొదటిది పద్మనిధికన్నా ముఖ్యమైనది ఆరోగ్యమే. ధనం కాదు సుమా...

డబ్బుకి కటకటనా?

ఒక్క విషయం బాగా గమనించండి. రాబోయే డబ్బు కోసం చూస్తున్నారంటే మీరు ఖర్చుకి తగ్గ సంపాదన సంపాదించడం లేదని. డబ్బుకి కటకట పడుతున్నారంటే వడ్డీలకే మీ సంపాదన అయిపోతుందని. ధనం కోసం ఆలోచిస్తున్నారంటే చాలా దారులు మూసుకుపోయాయన్నమాట. అలాంటప్పుడు ధన శనిస్తోత్రం చదివినా, శుక్రుడికి సువర్ణ రేఖ మామిడి పండ్లను సమర్పించినా ఫలితం కన్పించదు. మీరు చెయ్యాల్సిందల్లా ఆర్థిక పరిస్థితిని గాడిలోకి పెట్టడానికి ముందుకన్నా రెండింతల శ్రమ చేయాలి. అనవసర ఖర్చులు, అధికంగా వున్న వడ్డీల విషయంలో జాగ్రత్త పడాలి. అప్పుడే మీ

శ్రమ, దైవం అనుకూలించి మీకు పూర్తి వైభవాన్ని తెస్తాయి. శత్రుత్వం వల్ల ధనం నష్టపోతుంటే శాంతి మంత్రం పఠించండి. పరిస్థితులు చక్కబడ్డాక వారి సంగతి చూసుకోవచ్చు. ముఖ్యంగా ఇవ్వాల్సిన వారందరికీ ఎక్కువ సమయం చెప్పి మరింత ఎక్కువగా పనిచేయండి. మళ్ళీ పూర్వ వైభవం వస్తుంది.

డబ్బు సంపాదించటం అంత కష్టమేం కాదు

ప్రొద్దున్నుంచి పనిచేస్తే అయిదొందలు లేదా వెయ్యి. అంతకుమించి ఎదుగుదల వుండదు. ఒక జీవితానికి సరిపోయే ధనం చాలామంది కేవలం నెలల్లోనే సంపాదిస్తున్నారు. ఎవరిదో స్థలం. డెవలెప్‌మెంట్‌కి అడగటం. వారికిన్ని, నాకిన్ని. ప్రారంభించడం. జనం డబ్బులతో పూర్తి చెయ్యటం. చూశారా ఎంత తేలికో. కానీ అందులో నమ్మకం వుంది. నేను ఉదాహరణ చెప్తాను. నమ్మకం వుంటే ఏదైనా చెయ్యచ్చు. ధనం సంపాదించాలంటే మీ చుట్టూ వున్నవారికి మీరంటే నమ్మకం ఉండాలి. మీ ఆర్థిక పరిస్థితిని గుంభనంగా ఉంచాలి. మీకు ధనం అవసరం అని పక్కవారికి తెలిస్తే వెయ్యి రూపాయిలది వందకు కూడా కొనరు. ఆ వంద కూడా మీ చేతికి రాదు. యాభై వస్తుంది. ఇది చదివి ఎక్కడ స్థలం ఉందో, ఎవరికి ఉందో అని ఆలోచిస్తే నేను చెయ్యగలిగిందేమీ లేదు.

ధనం పోగొట్టుకున్నారంటే మానంతో పాటు పద్మనిధి కూడా పోయినట్టే

ఆడవారికున్న పరిజ్ఞానం కూడా మనకి లేకపోతే ఎలా? ఎంతమంది మధ్యలో తిరిగినా, ఎంత స్థాయికి ఎదిగినా తన మాన రక్షణ ప్రాణం కన్నా ఎక్కువగా చూసుకుంటుంది ఆడది. చిన్నపిల్లకి సహితం తనేంటో, తన జాగ్రత్త ఏంటో తెలుసు. పులిలా మీద పడుతుంది తేడా వస్తే. చంపటానికి కూడా వెనుకాడదు. అంత పవిత్రంగా రక్షించుకుంటుంది తన శీలాన్ని. మరి పురుషుడు తన శీలసౌశీల్యాన్ని రక్షించి కాపాడాల్సినవాడు. అంత బాధ్యత వుంది. అలాంటప్పుడు ఎదుట వాడ్ని నమ్మటం ద్వారా... మిమ్మల్నేదో పొగుడుతారని, చేతులు కట్టుకుని వుంటాడని, స్నేహం అని, జాలి అని .... ఇలాంటి తలచి ధనాన్ని పోగొట్టుకోవటం ఎంతవరకు సబబు. నమ్మినివారికి అన్నీ చేసి ఆ తర్వాత ఎవరికైనా, ఏదైనా చేయాలి. ధనం పోగొట్టుకోవటం తప్పే... కానీ ఆ తప్పు మరోసారి చెయ్యకుండా సరిదిద్దుకుంటే మళ్ళీ మీ ఇంట నవనిధిలలో ముఖ్యమైనది... సుఖాలనిచ్చే పద్మనిధి ఉంటుంది. మీరు దాన్ని అంది పుచ్చుకున్నట్టే.....

నిద్రపట్టకపోవటం దోషమే... అది కుందనిధి దోషం

శ్రీకృష్ణుడు సంధికొచ్చినప్పుడు ఆ రాత్రి ధృతరాష్ట్రుడికి నిద్రపట్టలేదు. కారణం సంధి పొసిగితే రాజ్యం ఇవ్వాల్సి వస్తుంది. సంధి కుదరక పోతే యుద్ధం చెయ్యాల్సి వస్తుంది. రెండూ ఇబ్బందే. అందుకే నిద్రపట్టలేదు. అదే తమ్ముడి కొడుకులకి రాజ్యం ఇవ్వాలి అనుకుని వుంటే హాయిగా నిద్రపట్టేది. అధర్మ

ఆలోచనల వల్ల ముందు నిద్ర తర్వాత ఆయుష్షు, సుఖాలు తగ్గుతాయి. అలాగే పాండవులు జూదంలో ఓడిపోయినప్పుడు దుర్యోధనుడికి నిద్రపట్టలేదు. అధర్మంగా ఓడించాము.. అది పాండవులకి పగగా మారి తన వారికి చుట్టుకుంటుందేమోనని కలత నిద్రతోనే గడిపాడు. పాండవుల వనవాసం చేసినంత కాలం అందే ధ్యాసతో గడిపాడు. కారణం అధర్మం. అధర్మం అన్ని సుఖాలను దూరం చేస్తుంది. అదే పాండవులు కూడా హాయిగా నిద్రపోయారు.

ఆంజనేయస్వామికి చేయించే ఆకుపూజలోని ఆకులలో

◆ తమలపాకులకి రంధ్రాలు ఉండకూడదు.

◆ తొడిమలుండాలి.

◆ 108 అప్పాల మాల వెయ్యాలి.

◆ శ్రీలలితా, విష్ణుసహస్రనామాల్లా సామూహికంగా వందమంది చదివితే వందసార్లు చదివిన ఫలం హనుమాన్ చాలీసా చదవటం వల్ల రాదు. ఎవరు ఎన్ని చదివితే అంతే ఫలం.

◆ పదకొండు సార్లు కాగానే హారతినిచ్చి తమలపాకు మధ్యన సింధూరం రాసిన ఆకులో అరటిపండు పెట్టి హారతిచ్చి నైవేద్యం పెట్టాలి.

నవగ్రహాల వద్ద ఇలా చెయ్యకండి... మిశ్రనిధి అందుతుంది

◆ చాలా మంది నవగ్రహ మండపం శనీశ్వరుని వద్ద నుంచి ప్రదక్షిణ ప్రారంభం చేసి తొమ్మిది ప్రదక్షిణలను పూర్తి చేస్తారు. అలా కాదు. సూర్యుని వద్ద నుంచి ప్రారంభించి తొమ్మిది ప్రదక్షిణలను సూర్యుని వద్ద వరకు వెళ్ళి ముగించాలి.

◆ దోసిలితో నీళ్ళని నెత్తిన పోయకూడదు. అలా పోస్తే ఇంటిముందు ముగ్గు వెయ్యని దోషం కలుగుతుంది.

◆ నవగ్రహాల వద్ద దీపాలను నవగ్రహాల కాళ్ళకి దూరంగా పెట్టాలి. లేదంటే నవగ్రహాల వద్ద చేసిన దోషాలు. దాంతో పాటు ఆవుకి మితిమీరిన ఆహారం పెట్టిన దోషం కూడా కలుగుతుంది.

భగవంతుడ్ని నమ్మండి... అప్పుడే మహాపద్మనిధి

అప్పు కోసం పదిసార్లు తిరుగుతారు. సమస్యలు తీర్చమని చాలాసార్లు తిరుగుతారు. వ్యాపార వ్యవహారాల్లో ప్రయత్నిస్తూనే వుంటారు. కానీ భగవంతుడి దగ్గరికెళ్ళి ఒక్కసారి దండం పెట్టుకుని ఏం చెయ్యలేదు... జరగలేదంటూ భగవంతుడ్ని నిందిస్తారు. నిత్యం వెళ్ళండి. అప్పుడు ఏ కోరికైనా తీరుతుంది. ఇరవై ఒక్కరోజులు అయిదు, ఆరు వారాలు లేదా ఏడు శనివారాలు ఇలా పెద్దలు పెట్టింది అందుకనే. అప్పుడే ఏ నిధి అయినా లభిస్తుంది.


यजुर्वेद
सामवेद
अथर्वेद

అసలు సిసలు సుఖాన్ని వదులుకోవద్దు

ధనం అనేది సుఖానికి అడ్డం. అదే పెట్టని కోట. ధన సమస్యలు శృంగార జీవితానికి వస్తాయి. అందుకే వాత్సాయనుడు స్పష్టంగా చెబుతాడు. అర్థం విడిచి కామాన్ని, కామాన్ని విడిచి అర్థం కోసం వెళితే శాశ్వతానందం దక్కదు. అర్థం బాగా సంపాదించాలి... తద్వారా సుఖాన్ని కావలిసినంత సరైన వయసులో దొరుకుతుంది. అర్థం పోగొట్టుకుంటే అత్యంత విలువైన సుకాన్ని అనగా కామాన్ని పోగొట్టుకున్నట్టే. తలకాయ బొప్పి కట్టి పండిపోయిన తర్వాత ధనం సంపాదించినా, వున్నా, లేకపోయినా ఒక్కటే. తేడా ఉండదు. వివాహ సమయానికే ధనం సమృద్ధిగా వుంచుకుంటే జీవితం సుఖవంతమవుతుంది. చంద్రగుప్త విక్రమాదిత్య కాలంలో నవగ్రహాలు అనే పండితులున్నారు. వారిలో వరాహమిళితుడొకడు. జ్యోతిష్య శాస్త్ర విషయం పక్కనపెట్టి ఆయన రాసిన కామ శాస్త్రాన్ని చదవండి. భార్యాభర్తలు శృంగారంలో పరమానందాన్ని, ఉత్సాహాన్ని పొందవచ్చో వివరించారు. లక్షకోట్ల బంగారం ఉన్న వాళ్ళలో ఎంతమంది ఆ సుఖం అనుభవిస్తున్నారన్నాడు.

సుఖాలనిచ్చే నవనిధులను మీ సంతానం పొందాలంటే

గృహేతవిద్యంః ప్రతిగ్రహాయ
క్రయ విర్వేశాధి గతైః ఉభయోర్వా
గార్హ స్థ్యమధి గమ్య
నాగరిక వృత్తం వర్తేతః

ముందు విద్యని పొందాలి. ఆపై ధనాన్ని పొందాలి. ఆపై ఇల్లాలిని పొందాలి. ఆ ఇంటి ఇల్లాలినందే కామ సుఖాలని పొందాలి. అదీ వరుస. వరస తప్పితే నవనిధుల్లో బాధించే నిధులు వారి వశమవుతాయి. నవనిధుల్లో సుఖాలనిచే నందనిధిని తనూ, తన వారూ పొందేలా... అనగా పురుషుడు సాగించేలా తల్లి, తండ్రి జాగ్రత్తగా పెంచాలి.

లేదంటే... వరుస తప్పితే ఆ తల్లి, తండ్రికి కష్టాలు తప్పవు.

ఈ రెండూ శాశ్వతమైనవి కావు

స్త్రీ ణాంచ చిత్తం పురుష భాగ్యం
దేవోనజా నాతికుతో మనుష్యం ॥

స్త్రీ చిత్తం ఎప్పుడు ఒకేలాగా వుండదెలాగో, పురుషుని సంపదలు కూడా ఎప్పుడెలా మారతాయో చెప్పలేము.

పెద్ద లాభం లేకుండా ఎవ్వరూ ఏమీ చెయ్యరు

నా మిత్రుడు నా దగ్గరకొచ్చాడు. తొమ్మిది లక్షల చీటి ఉంది.. ఆరు నెలల వరకు సీలింగ్. ఏడు నుంచి అందుబాటులో వుంటుంది. పాడుకుంటే... అవసరం అయితే ఆరో చీటి తర్వాత రెండు మూడు లక్షలు తక్కువ వడ్డీకి ఇస్తారు అని చెప్పాడు. ష్యూరిటీలు కూడా అక్కరలేదు అన్నాడు. నేనే నీకు ష్యూరిటీ అన్నాడు. ఇందులో మీకు ఎక్కడైనా తేడా కన్పిస్తోందా? కానీ ఉంది. ఆరో నెల తర్వాత డ్రా అంటే చివరి అయిదు నెలల వరకూ డ్రా వుంటుంది. మధ్యలో ఇచ్చే డబ్బులకి వడ్డీ ఎంత తక్కువైనా అయిదువేలుంటుంది. చీటి పాడటానికి వుండదు. ఎందుకంటే డ్రానే జరుగుతుంది. చివరి వరకూ అలా కట్టుకుంటూనే పోవాలి. మొత్తం లెక్కవేస్తే మన డబ్బులు మనకే ఇచ్చి వడ్డీ వసూలు చేస్తారు. ఇవన్నింటికంటే మరో విషయం ఏంటంటే చీటి వేయించిన వారికి అనగా ఓ చీటికి కమీషన్ ఎంతో తెలుసా? భార్యాభర్తలిద్దరూ సింగపూర్ వెళ్ళి రావచ్చు. అందుకే ప్రైవేట్ చీటీలు వేయవద్దని మొత్తుకునేది. వినటానికి చాలా బాగుంటాయి. కాబట్టి అవతల వాళ్ళు చెప్పగానే నమ్మి దిగితే నెలలు నెలలు బాధపడాలి.

ఈ రోజుల్లో బాగా డబ్బున్న వాడు తన పక్కనున్న వాడ్ని బానిసలా తిప్పుకుంటాడు. ఎప్పుడు అవకాశం వస్తుందా అని వాడు చూస్తాడు. మంచిగా ఉంటే దొరికాడు కదా అని మోసం చేస్తారు. లోకం అలా తయారయ్యింది.

ధర్మకాలం కాదు ఇది. ద్వాపర, త్రేతాయుగ, సత్యయుగాల్లో ఇన్ని రక్షక భట నిలయాలు లేవు. ఇన్ని న్యాయస్థానాలు లేవు. ఇంతమంది పంచాయితీ చేసేవారు లేరు. ఇంకా పెద్ద భీభత్సాలు చేసే వాళ్ళు కూడా లేరు. డబ్బులు అప్పు ఇచ్చి పదిరెట్లు లాగి, వీలయితే.. కుదరితే నయానో భయానో బెదిరించి లోబరుచుకొనే వాళ్ళు లేరు. ధనం కోసం ఏమైనా చేసే వారి మధ్యన మనం ఉన్నాం. జాగ్రత్త. జాలిపడితే... బాగుపడతారనుకుంటే ఒక్కోసారి మనకే ఒకరు సాయం చేసే పరిస్థితి వస్తుంది. చేతనైతే దూరంగా వుండి సాయం చెయ్యండి. మీరు దేవుడవుతారు. లేదంటే కుంద, మిశ్ర, కచ్ఛప నిధులు దరిద్రాలు మీకు చుట్టుకుంటాయి.

పక్కవాడికొచ్చే ధనం గురించి అస్సలాలోచించద్దు కుంద, కచ్ఛప దరిద్ర నిధులు తగులుకుంటాయి

డబ్బు సంపాదనలో మొట్ట మొదటి సూత్రం మీ వృత్తిలో అవతల వారు బాగా చేస్తుంటే ఆ విషయం ఆలోచించద్దు. మీరలా వాళ్ళకెంతో వస్తుందని ఆలోచిస్తూ కూర్చుంటే ఏమీ చెయ్యలేరు. మీ పని మీరు చేసుకుపోండి. అలాగే వాళ్ళకేదో వస్తుందని, వాళ్ళకి రానీయకుండా మరో పోటీ దారుడికి ఆ దారి చూపిస్తే వాళ్ళిద్దరూ బాగానే వుంటారు... మధ్యలో నష్టపోయేది మీరే. వాడూ బాగానే వున్నాడు. నేను చెప్పినవాడూ బాగానే సంపాదిస్తున్నాడు. ఏమిటిరా నాకు ఈ ఖర్మ అని పాడుకోవాల్సి వస్తుంది. ఎప్పుడూ మీ పని మీరు చూసుకుంటూ కదులుతూ వేరే వాళ్ళ ఆలోచనలు లేకుండా సాగిపోతుంటే మంచి ఆలోచనలే మిమ్మల్ని కుబేరులని చేస్తాయి. వ్యాపారమంటే ఎదుటివారికొచ్చేదాన్ని చెడగొట్టడం కాదు. అంతకు మించి అద్భుతం చెయ్యాలనుకోవటమే. ఎప్పుడూ మొండిగా వుండాలంటే.. ఒకటి నుంచి వంద వరకూ మీరే వుండాలి. ఎవ్వరొచ్చినా నూట ఒక్కటే. అప్పుడే మీరు సంపూర్ణంగా సాధించినట్టు.

ప్రభవ నామ సంవత్సర ఫలము

సర్వవస్తు పరిసంగ్రహేరతః
పుత్ర సంతతిరతీవ సన్మతిః ।
సర్వభోగయుతదీర్ఘ జీవితో
జాయతే ప్రభవసంభవఃపుమాన్ ॥

ఈ సంవత్సరంలో జన్మించిన వారు ఏం చెయ్యాటానికైనా సిద్ధపడే మనస్తత్వాన్ని కలిగి ఉంటారు. సుఖాలను బాగా అనుభవిస్తారు. వాళ్ళు, వీళ్ళు అని తేడా లేకుండా ధనం ఇస్తారు. అయినా ధనం పొందుతారు. సంతోషాలని పంచుతారు. సంతానానికీ, సౌఖ్యానికీ దిగులు ఉండదు. ఆరోగ్యవంతులుగా ఉంటారు. ప్రక్కదారి పడితే అన్నీ కష్టాలే. కుందనిధి, మిశ్రనిధులు కలిసి వచ్చి మహా బాధలు పెడతాయి అని భావం.

విభవ సంవత్సర ఫలము

ఉత్పన్నభోక్తా ప్రయదర్శనశ్చ
బలావిశాలీచతురః కళాజ్ఞః ।
రాజా భవేదాత్మకులే
విద్వాన్మనుష్యో విభవాబ్దజన్మా ॥

సుఖాల మీద అమితమైన ప్రేమ కలవారు. సౌందర్యంపైన అపారప్రేమ. మంచి మాటకారులు అయివుంటారు. సమయానుకూలంగా మెలుగుతారు. పెట్టాలనిపిస్తే ఎంతయినా ఆలోచించరు. ఇవ్వకూడదనుకుంటే పైసా కూడా విదల్చరు. మంచి కళారాధన గలవారు. సరయిన ప్రోత్సాహం ఇస్తే మంచి ఉన్నతస్థితిని చేరుకుంటారు. ఎవరో ఒకరు వెనకుండాలి. లేదంటే కష్టాలు, నష్టాలే. భార్య లేదా తల్లి, తండ్రి మాటలు వినటం వల్ల నవనిధులలోని సుఖాలనిచ్చే పద్మనిధి మీ స్వంతమవుతుంది.

శుక్ల సంవత్సర ఫలము

సదా సహర్ష్యోతి తరాముదారః
సత్పుత్రదారో విభవైః సమేతః ।
సద్భాగ్య విద్యా వినయోపపన్నో
న్నానంపుమాన్ శుక్ల సముద్భః స్యాత్ ॥

ఎల్లప్పుడూ పరమానందంతో జీవించాలనుకుంటారు. సంసార సౌఖ్యం అధికం. పూర్వీకుల సంపదలు పొందినవారు అవుతారు. వీరి ఉదార స్వభావం వల్ల కష్టాలు కలగుతాయి. మహాపద్మనిధి పోయి కుందనిధి, మిశ్రనిధులు వచ్చే అవకాశం మెండుగా ఉంటుంది. అందం మీద, అతి అలంకారాల మీద ప్రీతిని తగ్గించుకుంటే మంచిది. వీరు విద్యలో బాగా రాణిస్తారు.



ప్రమోద సంవత్సర ఫలము

దాతాసుతానందయుతో కిలికాంతః
సత్యేననిత్యం సహితో గుణేస్యాత్ ।
దక్షశ్చధూర్తః పరకార్య కర్తా
ప్రమోరజన్మామనుజోభిమానీ ॥

అడిగితే కాదనలేని మనస్తత్వం. సంసార సౌఖ్యంపై మక్కువ ఎక్కువ. కుటుంబంపై ప్రేమ, వాత్సల్యం అధికం. ధర్మబద్ధమైన జీవనాన్ని ఇష్టపడతారు. అయితే ఒక్కోసారి తేడావస్తే ఎంత సాహసానికైనా వెనుకాడరు. పదిమందికీ సాయం చెయ్యాలకునే మనస్తత్వం. తన చరిష్మా కూడా తగ్గించుకోవాల్సి వస్తుంది. మహాపద్మనిధితో సుఖాంగా ఉన్నవారు ముకుందనిధి పొందిన వారిలా అవుతారు. దాతృత్వం, అతి సహాయం తగ్గించుకుంటే మంచిదని భావం.

ప్రజాపతి సంవత్సర జన్మఫలము

దారాభిమానీ సుతరాందయాళుః
కులానువృత్తః కిలాచారుశీలః ।
దేవాద్విజార్చాకభిరతో వినీతో
మర్త్యః ప్రజాధీనసముద్భవః స్యాత్ ॥

దైవభక్తి ఎక్కువ. కుటుంబంపై జాగ్రత్త, ప్రేమలు అధికం. ఎవ్వరితోనైనా అభిమానంగా ఉంటారు. ఎదుట వారి నుంచి ఏమీ ఆశించని మనస్తత్వం. ధనవంతులై ఉంటారు. అప్పు ఇవ్వరు, తీసుకోరు. ఈ విషయంలో వారు మారితే కష్టాలు తప్పవు. వంశాచారాలు పాటించటం వల్ల వీరికి మహాపద్మనిధి ద్వారా కలిగే సుఖాలు, సౌఖ్యాలు కలుగుతాయి.

ఆంగీరస నామసంవత్సర ఫలము

కాంతఃసుఖీ భాగ్యయుతశ్చమానీ
ప్రియప్రవక్తా బహుపుత్రయుక్తాత్తః ।
సుగుప్త బుద్ధిఃఖిలు దీర్ఘజీవీ
నణ్యానిర్గోవత్సర సంభవః స్యాత్ ॥

వీరి మనసులో ఏముందో జీవిత భాగస్వామికి కూడా తెలియనివ్వరు. పుట్టుకతోనే ధన సంపదలుటాయి. అయిన దానికీ, కాని దానికి చేయి చాపే అవసరం ఉండదు. చక్కటి మాటకారులయి వుంటారు. వీరి మాటలకే పడిపోతారెవరైనా. సుఖాలకి అలవాటు పడే మనస్తత్వం. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. తొందరపడి తన రహస్యాలను చెప్పటం వల్ల నవనిధుల్లోని కష్టాలొచ్చే నిధులొచ్చి పడతాయి. రహస్యాలు విన్న వారు రహస్యాలని చెప్పిన వారికి నష్టం వచ్చేలా చేసి వారు లాభాన్ని పొందుతారు.

శ్రీముఖ నామ సంవత్సర జన్ములు

శ్రీమాన్ ప్రతాపీ బహుశాస్త్రవేత్తా
సుహృత్ప్రియశ్చారుతతిబలీయాన్ ।
సత్కీర్తి యుక్తో నితరాముదారో
భవేన్నరః శ్రీముఖక్షసంవోऽ స్యా॥

దేన్నయినా ఎదుర్కొనే మనస్తత్వం. ప్రతి రంగంలోనూ వారికి ఎంతో కొంత ప్రవేశం లేదా పరిజ్ఞానం ఉంటుంది. ఐశ్వర్యానికి లోటు ఉండదు. అలా అని విపరీతంగా కూడా వుండదు. అవసరానికి వచ్చి పోతుంటుంది. అతి బలమైన అహం వల్ల ఒక్కోసారి సమస్యలు చుట్టుముడతాయి. ఏటికి ఎదురెళ్ళే మనస్తత్వం వల్ల ధన నష్టం, సుఖ నష్టం సంభవించవచ్చు.

భావనామ సంవత్సర ఫలము

ప్రశస్తచేతాః సుతారాం యశశ్వీ
గుణాన్వితో దానరతో వినీతః ।
సదాసహారోऽభిమతౌ బహూనాం
భావాభిధానో ధృవ మానవః స్యాత్ ॥

ఎంతమందైనా మెచ్చుకునే ప్రవర్తన కలవారు. ఆలోచనలు సామాన్యంగా వుండవు. దాన ధర్మాలు, గుప్తదానాలు చేస్తారు. చేతిలో ధనం వుంటే ఖర్చు అయ్యేదాకా నిద్రపట్టదు. పెద్దల ఎడల గౌరవమర్యాదలుంటాయి. ఇష్టమైన వారు చెబితే ఎదరు చెప్పని మనస్తత్వం. అయితే కోర్కెలకి అంతు ఉండదు. ఆ విపరీత కోర్కెలను అదుపులో పెట్టుకుంటే నవనిధులలోని సుఖాలనిచ్చే మూడు నిధులు దూరం కాకుండా ఉంటాయి.

యువనామ సంవత్సర ఫలము

ప్రసన్నమూర్తిర్గుణ వాన్ వినీతః
శాంతశ్చదానాభిరతో నితాన్తమ్।
సుధీశ్చిరాము ర్ద్రుడదేవాశాలీ
జాలోయువాబ్దేపురలషః సతోషః

కోప స్వభావ మనస్తత్వం తక్కువ. వస్తే ఆపటం ఎవరి వల్ల కాదు. చూసేవాళ్ళకి వీరికి అసలు కోపం వస్తుందా అన్నట్టు వుంటారు. నిజాయితీ, నీతి తప్పితే ఎవరినైనా దగ్గరకు కూడా రానీయరు. దాన స్వభావం ఎక్కువ. దాని వల్ల అనగా నమ్మి అపాత్రదానం చెయ్యటం వల్ల సమస్యలు, గొడవలు. ధనం వున్నా లేకపోయినా ఒకే స్వభావంతో ఉంటారు. అందరి పట్ల గౌరవం ఉంటుంది. కోప స్వభావాన్ని కొంచెం అదుపులో పెట్టుకుంటే సుఖాలనిచ్చే నందనిధి వారి స్వంతమవుతుంది.

(ధాత) ధాతృనామ సంవత్సర ఫలము

సర్వలోక గుణగౌరయుక్తః
సుందరోఽప్యతి తరాంగురుభక్తః ।
శిల్పశాస్త్రకుశలశ్చ సుశీలో
ధాతువత్సరభవో హినరఃస్యాత్ ॥

అన్ని రకాల సద్గుణాలు వుంటాయి. గురువులు, పెద్దల ఎడల అపారమైన గౌరవభావాలుంటాయి. శాస్త్రముల పట్ల మక్కువ ఎక్కువ. అందరూ తనలాగే ఉంటారనుకుంటారు. తన ముందు ప్రవర్తించేదే అసలు సిసలైన మనస్తత్వం అనుకుంటారు. అక్కడే ఘోరంగా దెబ్బ తింటారు. మనుష్యుల్ని బాగా పరీక్షించి నమ్మితే నవనిధులలో సుఖాలనిచ్చే నిధులు వారికి దూరం కాకుండా వుంటాయి.

ఈశ్వర నామ సంవత్సర ఫలము

తత్కాల సంజాతమహాప్రకోపో
హర్షాభియుక్తో గుణవాన్ప్రతాపీ ।
దక్షః కాలకౌశలశీలశాలీ
మర్త్యో భవేదీశ్వర జాతజన్మా ॥

వీరికి కోపం ఎక్కువ. ఆఁ అంటే వూఁ అంటే కోపం. మనసులో ఏమీ ఉండదు. దేన్నయినా ఎదుర్కొనే మనస్తత్వం. మంచి గుణ సంపదలు కలవారు. ఏదైనా అనుకుంటే సాధించేదాకా నిద్రపోరు. ముందు చూపు బాగా ఎక్కువ. అన్నిటి పట్ల జాగ్రత్త వహించి వుంటారు. ఒక్కోసారి అతిగా ఆలోచించటం వల్ల సమస్యలను పెంచుకుంటారు. అది లేకపోతే సంపదలనిచ్చే మహాపద్మనిధి వీరి సొంతం.

బహుధాన్య సంవత్సర ఫలము

వ్యాపార దక్షః క్షితిపాలమానీ
దానాభిమానీ నను శాస్త్రవేత్తా ।
బహుప్రకారై బహుధాన్య విత్త :
స్యాన్మానవైౖ బహుధాన్య జన్మా ॥

ఒకరి దగ్గర పని చెయ్యటం కన్నా సొంతంగా చెయ్యాలనుకునే సంకల్పము. పదిమందికీ ఉపాధి కల్పించాలనే తత్వం. వస్తే అన్నీ దగ్గరికే వస్తాయి, పోతే ఒకేసారి పోతాయి. బలవంతులు, శౌర్యవంతుల ప్రశంసలు పొందుతారు. దానగుణం కూడా ఉన్న వీరికి సమస్యలు తెలిసీ, తెలియక దగ్గరివాళ్ళు అనగా నమ్మిని వారివల్లే వస్తాయి. జాగ్రత్తపడితే సుఖాలనిచ్చే నీలనిధి దగ్గరవుతుంది.



ప్రమాధీనామ సంవత్సర ఫలితము

రథధ్వజచ్ఛత్ర తురంగ మాద్యైః
యుతశ్చ శాస్త్రా భిరతోఽ రిహంతా ।
మంత్రీనరేంద్రస్యనరః శృతిజ్ఞః
ప్రమాధిసంవత్సర సంభవః స్యాత్ ॥

వీరితో పెట్టుకుంటే ఎప్పటికైనా అవతల వారికే నష్టం. కొన్ని ప్రత్యేక లక్షణములు వుంటాయి వీరికి. జ్ఞానసిద్ధులవుతారు. అనేక విషయాలపై ఆసక్తి కలిగి వుంటారు. మంచికీ, చెడుకి తేడా తెలిసిన వారు. అది చెప్పటం వల్ల, శత్రువులు పుట్టుకు వస్తారు. స్నేహానికీ , సన్నిహిత్యానికి విలువనిచ్చే వాళ్ళు. సంపదలనిచ్చే నిధులు వీరి సొంతమని సారాంశము.

విక్రమ నామ సంవత్సర ఫలితము

అత్యుగ్రఖర్యాభిరతోనితాంతమ్
ఆరాతిచక్రా క్రమణఽ తి దక్ష ః ।
శూరశ్చధీరోతితరాముదారః
పరాక్రమో విక్రమవర్షజాతః ।

అందరి పనులు తన స్వంత పనులలా నెత్తిన వేసుకుంటారు. దేంట్లోకయినా దూసుకెళ్ళే మనస్తత్వం. దీని వల్ల పద్మనిధి వీరి వెత్తుక్కుంటూ వచ్చి వరిస్తుంది. తేడా వచ్చిందంటే సాధించే వరకూ నిద్రపోరు. ఏ పనైనా నేర్పు, దక్షతతో చేస్తారు. వీరికున్న ఉదార గుణం వల్లనే మంచి పేరయినా, చెడ్డ పేరయినా, సమస్యలయినా –

వృషనామ సంవత్సర జాతకులు

కార్యప్రలాపేకిల నింద్య శీలః
ఖిలానుయా తఃపరకర్మకర్తా ।
భర్తాబహునాం మలినోకిలసశ్చ
జాతోవృషాబ్దేమను జోఽ తిలుబ్దః ॥

తన పనుల మీదకన్నా పక్కవారి పనులపై శ్రద్ధ ఎక్కువ. వారి పనుల చెయ్యటం ఇష్టం. మనసులో ఏం పెట్టుకోకుండా మాట్లాడటం వల్ల అతని నిజాయితీని అర్థం చేసుకోకుండా తేలికగా చూస్తారు, మాట్లాడతారు. ప్రతివార్ని నమ్మి చేరదీయటం వల్ల సకల కష్టాలు వచ్చి మీద పడతాయి. చెడ్డవారిని దగ్గరకు రానీయకుండా ఆచి తూచి వ్యవహరిస్తే, మాట్లాడితే సుఖాలను ఇచ్చే నిధులు స్వంతమవుతాయి.

చిత్రభాను సంవత్సర జాతకులు

చిత్రవస్తు కుసుమైక మానసో
మానసోద్భవ చయాన్వితః సదా।
చారుశీల విలసత్కశాన్వితః
చిత్రభాను సంవత్సరజోనరఃస్యాత్ ॥

వీరికి సామాన్యంగా వేటి మీదా కోరికలు కలుగవు. కలిగితే తీర్చుకునే దాకా పట్టు వదలరు. శుభ్రతకి, అలంకరణకి ప్రాధాన్యత ఇస్తారు. మనఃశ్శాంతినిచ్చే ధనం అనగా నీలనిధి వంటివి వస్తాయి. మంచి కళాకారులయ్యే లక్షణాలు ఎక్కువ. పరిధి తప్పి కోరికలు కలగటం వల్ల నీలనిధి మిశ్రనిధిగా మారి నానా ఇబ్బందులు పడతారు.

స్వభాను నామ సంవత్సర జాతకులు

అరాళకేశః సరళఃసుకాంతిః
జితారిపక్షో మతిమాన్వినీతః ।
ప్రసన్నమూర్తిర్విలాసద్విభూతిః
స్వభాను సంవత్సరజోనరఃస్యాత్ ॥

మంచి మనస్తత్వము. పక్కనున్న వారు చెడు వైపు తీసుకెళితే ఆకర్షణకు లోనయ్యే మనస్తత్వము. రక్తసంబంధీకులని తప్ప ఎవ్వర్ని నమ్మినా కష్టాలెదురయితే ఆలోచన కోల్పోకుండా ముందుకు సాగితే మళ్ళీ కుందనిధి నీలనిధిగా మారి పూర్వ వైభవం తెచ్చుకుంటారని భావం.

తారణనామ సంవత్సర జాతకులు

ధూర్తశ్చ శూరశ్చఫలః కలాజ్ఞ
సునిష్ఠ రోగర్వితకర్మకర్తా ।
ఉత్పన్న భోక్తా ద్రవిణేనయుక్త :
స్యాత్తారణాబ్దోద్భవమానవోయః ॥

ధనం విషయంలో లోటు వుండదు. అతిగా ఆశించినప్పుడే సమస్యలు వస్తాయి. నానారకములైన విషయాలపై ఆసక్తి. కోపం ఎక్కువ. తెగించే తత్వమూ ఎక్కువే. ఇప్పుడున్న ఆలోచన మరోసారి వుండదు. మంచో, చెడో నిలకడగా వుండటం వల్లే కష్టాలు, సుఖాలు. కాబట్టి ఏ నిధిని పొందాల్లో వీరి చేతులోనే ఉంటుంది.

పార్థివ నామ సంవత్సర జాతకులు

స్వధర్మకర్మాభిరతో నితాంతః
సచ్ఛాస్త్రపారంగమతాముపేతః ।
కళాకళాపేకుశలో విలాసః
యః పార్థివాబ్దే కులపార్థివఃస్యాత్ ॥

పరువుకి ప్రాధాన్యతను ఇస్తారు. పెద్దల ఆచారాలని, ఆలోచనలనీ వంశ సాంప్రదాయాలను పాటిస్తారు. అవంటే మక్కువ చూపుతారు. దేనిమీదయినా పాండిత్యాన్ని తేలికగా ఆకళింపు చేసుకుంటారు. దాని వల్లనే కీర్తినీ, సంపదనీ ఇచ్చే మూడు నిధులు వీరి వద్దనే ఉంటాయి. అయితే విలాసాల మీద అమితమైన ఆసక్తి. ఆ ఆసక్తి వల్లే అనగా అవి అధికమైనప్పుడు సర్వం తిరగబడుతుంది. వీరికి కళాభిమానం ఎక్కువగా ఉంటుంది.

వ్యయనామ సంవత్సర జాతకులు

సేఖ్యేతిరక్తో వ్యసనాభిభూతో
భీతో నలింలించిద్గ్రహణాద్ధనీస్యాత్।
జాతః పుమానస్థిర చిత్తవృత్తిః
వ్యయాభిధానే వ్యయకర్మశీలః ॥

స్థిరమైన ఆలోచన కలవారు. మంచి పేరు, ధనం వచ్చే ఆలోచనలు చేస్తారు. దాని వల్లే సుఖాలు. వ్యసనముల వైపు వెళితే వారి శూరత్వమూ, ధనం తరిగిపోతాయి. కచ్ఛపనిధి కష్టాలు పడాల్సి వస్తుంది. భయాన్ని వదలివెయ్యాలి. ధనం విషయంలో లెక్కచూసుకోవటం గూర్చి జాగ్రత్త తీసుకోకపోతే చాలా ధన కష్టాలు పడాల్సివస్తుంది.

సర్వజిన్నామ సంవత్సర జాతకులు

రాజగౌరవము హోత్సవః సుఖిః
మానవః పృధుతనుర్మహీపతిః ।
వైరివర్గవిజయోద్యతఃసదా
సర్వజిచ్ఛరది యస్యసంభ్రవః ॥

ద్వేషించే వాళ్ళని కూడా పొగిడే ప్రవర్తన కలవారు. వివిధ రంగాలకి చెందిన వారితో ప్రశంసలు పొందేవారు అయి వుంటారు. పలు కార్యక్రమాల పట్ల ఆసక్తి కలవారు. ఎక్కువ విజయాలనే చవి చూస్తారు. పరిశుభ్రతకి ప్రాధాన్యత ఇస్తారు. అయితే గిట్టని వారితో సమస్యలు వస్తాయి. ప్రతివార్నీ చేరదీయటం వల్ల ఉదాత్త గుణాలు అడుగున పడి వుండేలా చేసి అపకీర్తి తెస్తారు. వారి విషయంలో జాగ్రత్త.


जय
श्रीराम

సర్వధారీ నామ సంవత్సర జాతకులు

భూరిభృత్య బహుభోగసంయుతః
సుందరశ్చ మధురాన్నభుక్ సదా ।
ధీరయాగుణయుతోతిధారణః
సర్వధారిణీ చయస్య సంభవః ॥

పనిచేయటం కన్నా చేయించుకోవటం అత్యంత ప్రీతి. అలాగే మధుర పానీయాలపై మక్కువ. మంచి మాటకారి, ధైర్యం, తెగువ, తెగింపు వుంటాయి. అందగాళ్లయి వుంటారు. అయితే బలహీనతలనే లక్షణాల వల్ల ధన సంపదలు కనుమరుగయ్యే ప్రమాదం ఎప్పుడూ పొంచి ఉంటుంది. పద్మనిధి, కచ్ఛప నిధులు వస్తూ పోతూ ఉంటాయి. ఏవీ నిలకడగా ఉండవు ఆ బలహీనతల వల్ల.

విరోధి నామ సంవత్సర ఫలము

వక్తావిద్లేశాటనతాం ప్రసన్నః
కుటుంబసౌఖ్యా పచయోఽతి ధూర్తః ।
జనేన సాకంగత సఖ్యవృత్తిః
విరోధివర్షప్రభవో నరః స్యాత్ ॥

వీరితో తగాదా పెట్టుకుంటే అంత తేలికగా గొడవ సమసిపోదు. అది పెరిగి మహావిషయం అయిపోతుంది. సాధ్యమైనంత వరకు వీరితో గొడవలకి దూరంగా ఉండాలి. అలాగే దేశసంచారమన్న ప్రీతి. కుటుంబ విషయంలో ఎక్కువ ఖర్చు. నేర ప్రవృత్తి, చెడునడత గల మనస్తత్వం గలవారితో కోటిలాభం చేకూరుతున్నా దూరంగానే ఉండాలి. అప్పుడే వీరికి అన్నీ సుఖాలే.

వికృతి నామ సంవత్సర ఫలము

నిర్దనః కిలకరాళతే గతో
దీర్ఘపర్ధబహుగర్వసంయుతః ।
చారుబుద్ధిరహితో వ్యసౌ
మానవో వికృతి వర్షసంభవః ॥

కోపం ఎక్కువ. ఎండాకాల వర్షంలా ఎప్పుడొస్తుందో తెలీదు. అహం ఎక్కువే. తేడావస్తే ఆపటం ఎవరి వల్ల కాదు. గర్వము, అహంతో మాట్లాడినా ఎవరికీ హానిచేసే మనస్తత్వం ఉండదు. వీరితో నిజాయితీగా వుండటం చాలా అవసరం. లేదంటే ఇబ్బందులు తప్పవు. వారి కోపతాపాల వల్లే ధన నిధి తగ్గుతుంది. అవి మానేస్తే మహా పద్మనిధి వీరి వశం అవుతుంది.

ఖర నామ సంవత్సర జాతకులు

కామాతురో ధూసర కాయకాంతిః
కఠోరదీర్ఘస్వరఫల్గువాక్యః ।
క్లేశీచలజ్జావిధివర్జితః
స్యాన్నరఃఖరాబ్దప్రభవోలిదీర్ఘః ॥

మాట బాగా పెళుసు. మనసులో ఏం ఉంచుకోరు. మొహమాటం అస్సలు ఉండదు. వీరి మాటలు సూదుల్లా గుచ్చుకుంటాయి. ఆ తర్వాత మర్చిపోతారు. మామూలుగా వుంటారు. నిజాయితీ మనస్తత్వం. వీరి అతికోపం, మాటల వల్లే సమస్యలు, నష్టాలు. కోపం, ఆవేశం తగ్గించుకుంటే పద్మనిధి వశమవుతుంది. నీలనిధి సుఖాలను కూడా పొందుతారు.

నందన నామ సంవత్సర జాతకులు

తడాగవాసేగృహ కూపకర్తా
సదాన్న దానాభిరంచిరి సుబిఃస్యాత్ ॥
విలాసినీ నందన జాతహర్షో
నరోభవేన్నన్దన వర్షజన్మా ॥

చక్కటి జీవితభాగస్వామిని పొందుతారు. వారివల్లే సమస్త సుఖములు పొందుతారు. ధర్మ పరమైన కార్యాలపై ఆసక్తి. దాన ధర్మములు చేయటానికి వెనుకాడరు. ప్రశాంత జీవితాన్ని ఇష్టపడతారు. చరిత్రలో నిలిచిపొయ్యే పనులు చేయగలరు. కుటుంబంలో గొడవలు, మనఃస్పర్థలు వస్తే మొత్తం జీవితమే తలకిందులవుతుంది.

జయనామసంవత్సర జాతకులు

శాస్త్రప్రసంగో విదుషాంవివాదీ
మాన్యోవదాన్యోరిపుగరవ్వహన్తా ।
జయాభిలాషీ విషయానుర్మక్తో
జాతో జయాన్దేమనుజో మహజః ॥

ఏ విషయములోనైనా మంచి పరిజ్ఞానం ఉంటుంది. కోపమొస్తే మహా చెడ్డవారు. అవతలి వారి సంగతి... వారి అంతు చూసే దాకా వదలరు. వాదన వస్తే తమ పంతం నెగ్గించుకునే దాకా వదలరు. దాన గుణం వుంది. ఓడిపోవటం అంటే ఏంటో తెలియదు. ఓడినా మళ్ళీ గెలిచే దాకా నిద్రపోరు. పదిమందిలో గౌరవాన్ని పొందుతారు. తప్పుడు దారిలో వెళితే సర్వమూ తలక్రిందలవుతుంది. నీలనిధి కాస్తా కుందనిధిగా మారుతుంది.

విజయనామ సంవత్సర జాతకులు

సంగ్రామధీరః సుతరాం సుశాలా
భూపాలమాన్యో వదతాం వరేణ్యః ।
దాతాదయాళుః కిలవైరి హన్తా
యస్యప్రసూతి ర్విజయాభిధానే ॥

పదిమంది మెప్పునూ, గౌరవాన్ని పొందే వారై ఉంటారు. చెడు సావాసాల పట్టకపోతే ఆ పేరు శాశ్వతమౌతుంది. పక్కనున్న వారితో జాగ్రత్త. గొడవకి సిద్ధపడే మనస్తత్వాన్ని తగ్గించుకోవాలి. చాకచక్యంతో, లౌక్యంతో పనులను ముగించుకొనేలా చూసుకోవాలి. గొడవలు పడి పద్మనిధిని కోల్పోయేలా చేసుకోకుండా జాగ్రత్త వహించాలి.

మన్మథ నామ సంవత్సర జాతకులు

భూషావిశేషైః సహితశ్చ
మోషావిలాసశీలోఽమృతవాక్కలా జ్ఞః ।
సద్గీత నృత్యాభిరతశ్చభోక్తా
యోమన్మదాబ్దేజననం ప్రసన్నం ॥

కళారాధన ఎక్కువ. అందం పట్ల ఆసక్తి. ఎప్పుడూ సుఖంగా గడపాలని కోరుకుంటారు. ధనం ఎక్కువగా ఖర్చు చేస్తారు. అలాగే వృధా ఖర్చులు కూడా ఎక్కువే. సమయాన్ని సగం సుఖాలకీ, సగం పనికి కేటాయిస్తూ తిరుగుతుంటారు. కాస్త ఆ యావ తగ్గించుకోవాలి. లేదంటే నీలనిధి కందనిధిలా మారి కష్టాలు దరిచేరతాయి.

దుర్ముఖి నామ సంవత్సర జాతకులు

క్రూరోద్ధతో నింద్యమతిశ్చలుబ్ధా
వక్రాస్య బహ్వాం ఘ్రిరద్రప్రియస్యాత్ ।
విరుద్ధభావో బహుదుష్టచేష్టో
మోహోయనే దుర్ముఖినామ్ని జాతః ॥

వీరికి నచ్చే విధంగా వుంటే సకల సుఖాలు అందుతాయి. వీరికి వ్యతిరేకంగా చేస్తే చెయ్యాల్సిన అన్ని ఆలోచనలు చేస్తారు. దేనికైనా వెనుకాడరు. మాట తేడా వస్తే ఏ మాట అనడానికైనా సిద్ధమే. వెనుకాడని మనస్తత్వం. మొండితనాన్ని తగ్గించుకుంటే మంచిది. ఆధ్యాత్మిక కార్యక్రమాల వైపు వెళితే మంచి సుఖవంతమైన జీవితం ఇచ్చే మహా పద్మనిధి సొంతం అవుతుంది.

హేవిలంబి నామ సంవత్సర జాతకులు

తురంగ హేమాంబరధాన్యరత్నైః
యుతో నితాంతమ్ సుతదారసౌఖ్యః ।
సరుస్తవస్తుగ్రహణైకబుద్ధిః
యఃహేవలంచే పురుషోభిజాతః ॥

మహామహులు అనుభవించే సౌఖ్యాలు, కనకాంబర రత్నాలు ధరించే రాత గలవారు. సకల బంధుమిత్రులు కలిగి సుఖంగా ఉంటారు. అయితే ధనం వల్ల వచ్చే భయభీతులను తొలగించుకుని ధీరత్వంతో ఉండాలి. ధనం విషయంలో అతి భయము, అతి జాగ్రత్త, అతి పొదుపే వీరి సుఖనిధి కాస్తా ముకుంద నిధి అవుతుంది.

విలంబి నామ సంవత్సరజాతకులు

ధూర్తోవిలుబ్దోఽల సతాం ప్రసన్న :
శ్లేష్మాధికః సత్యవివర్జితశ్చ ।
ప్రారబ్దకార్యోనితరాంప్రలాపీ
విలంబసంవత్సరసంభవః స్యాత్॥

దూకుడు స్వభావం ఎక్కువ. సౌందర్య ఆరాధన కలవారు. తన మీద తనకి అపార నమ్మకంతో ముందుకు సాగే తత్వం. కానీ మధ్యలో తను చెయ్యలేను అన్న మీమాంస, శంకే వీరికి పరాజయాలని తెస్తుంది. ముందుకు సాగితే పేరుప్రతిష్ఠలు సొంతం అవుతాయి. అన్నింటికీ ఒకటే మంత్రం పాటించడం వల్ల ఆర్థిక నష్టాలు. దూకుడు స్వభావం తగ్గించుకుంటే తిరుగు లేని మహాపద్మనిధి వచ్చి చేరుతుంది.

వికారీ నామసంవత్సర జాతకులు

దురాగ్రహీ సర్వకళాప్రవీణాః
సుసంగ్రహే చంచధీశ్చ ధూర్తః ।
అనల్ప జల్పః ససుహృద్వికల్పో
వికారి సంవత్సరజో నరః స్యాత్ ॥

వీరి కోపం వల్ల పచ్చిగడ్డి వేసినా భగ్గుమంటుంది. అనేక కళల పట్ల ఆదరాభిమానాలు, ఇష్టం కలవారు. చుట్టూ వున్న వారి వల్ల అతి సమస్యలు వస్తాయి. మంచి మనసు గలవారు. తమ నిర్ణయాలపై నిలకడ లేకపోవటం వల్ల చంచల స్వభావం వల్ల సుఖనిధి కూడా భారనిధి అవుతుంది. అనగా నందనిధి అవుతుంది.

శార్వరీ నామ సంవత్సర జాతకులు

వణిక్క్రియాయాంకుశలో విలాసీ
నైవాను కూలశ్చ సుహృజ్జనానామ్ ।
అనేకవిద్యా భాసనాను రక్తః
సంవత్సరే శార్వరినామ్ని జాతః ॥

ఒకరి దగ్గర పనిచేయటం కన్నా స్వంతంగా పని చేసుకోవటాన్ని ఇష్టపడతారు. చిన్నదయినా, పెద్దదైనా వీరి స్వభావం, మనస్తత్వం వల్ల వీరికి వ్యాపారంలో పద్మనిధి కలిసి వస్తుంది. అనేక విషయాలపట్ల అవగాహన వుంటుంది. గొడవలకి దూరంగా మిత్రులతో మంచిగా వుండటం వల్ల వీరి పక్కనున్న వారు సుఖంగా ఉంటారు. ముఖ్యంగా చుట్టూ ఉన్న వారితో గొడవలొద్దు. నచ్చకపోతే దూరంగా ఉండటం వల్ల శుభకరం, ఆనందకరం అని భావం.

పవనామ సంవత్సర ఫలితము

కామిప్రకామం ధనవాంశ్చ
శశ్వత్సేవాధరోదారతయానుతప్తః ।
సుగప్తబుద్ధిశ్చ పలస్వభావః
ప్లవాభిదానాబ్దబో నరః స్యాత్ ॥

ధనానికి లోటు ఉండదు. అవసరానికి మించి ఉంటుంది. తనని నమ్మినవారికి మంచి చెయ్యాలంటే ముందు ఉంటారు. వీరి మనస్సులో ఏముందో ఎవ్వరికీ అర్థంకాదు. కొంచెం గుంభనంగా ఉంటారు. అయితే తీసుకున్న నిర్ణయాలని పదే పదే మార్చుకోకుండా ఉంటే కష్టమో, నష్టమో , లాభమో దేనికయినా సిద్ధపడి ముందుకెళితే పద్మనిధి దరిచేరుతుంది.

శుభకృత్సంవత్సర జాతకులు

సౌభాగ్య విద్యావినయైః సమేతః
పుణ్యైరగ్ర్యైఽరపి దీర్ఘ జీవీ ।
స్యన్మానవః సూనుధ నోరు
సంద్యస్య ప్రసూలిః శుభకృత్సమాసు ॥

సంస్కారవంతమైన నడవడికతో అందరినీ ఆకట్టుకునే మనస్తత్వం. పదిమందీ చూసి నేర్చుకునే నడవడిక. సంపదకి లోటు ఉండదు. ఆధ్యాత్మిక, భక్తి ఎక్కువే. ధర్మపరులు. కానీ అహం దరిచేరితే నవనిధులలో సుఖాలనిచ్చే నిధులు తలకిందులవుతాయి.



శోభకృత్సంవత్సర జాతకులు

సర్వోన్నతశ్చారలగుణౌ దయాళుః
సత్కర్మకర్తా విజయూవిశేషాత్ ।
కాంతోవినీతఃశుభదృక్ప్రవీణో
యఃశోభకృద్వత్సర సంభవః స్యాత్ ॥

మంచి ప్రమాణాలతో ముందుకు సాగుతారు. దయా గుణం ఎక్కువ. చేస్తానంటే చేస్తారు. నీతి, నిజాయితీ, ధర్మం, న్యాయం వీరికి ఉంటాయి. దేన్నయినా ఇష్టపడితే అనగా ఏ రంగంలోనైనా మంచి ప్రావీణ్యం సాధిస్తారు. మంచి వ్యాపార దక్షత కలిగి సంపదలనిచ్చే మహాపద్మనిధి సిద్ధిని పొందుతారు.

క్రోధి వత్సర జాతకులు

క్రూరేక్షణః క్రూరతరస్వభావః
స్త్రీ వల్ల భఃపర్వత తుల్య గర్వః ।
స్యాదన్తరాయః పరకార్యకాలే
క్రోధీ భవేక్రోధీశరప్రసూతః ॥

పరుల విషయాలపై ఆసక్తి, కోరిక. అలా వారిని రెచ్చగొడతారు చుట్టూ ఉన్న వాళ్ళు. దాన్ని అధిగమించి, అనవసర విషయాలు వదిలి ముందుకెళితే తిరుగుండదు. తెల్లవారుజాము దైవప్రార్థన వీరికి మహామేలు చేస్తుంది. వీరు ఎదుట వారికి ఏం ఇస్తే అనగా మంచిగాని, చెడుగాని... అదే తిరిగి వీరిని చేరుతుంది. కాకపోతే చాలా ఎక్కువగా– కాన నవనిధులలోని ఏ నిధిని పొందాలనే విషయం వీరి చేతుల్లోనే ఉంటుంది.

విశ్వావసు సంవత్సరజాతకులు

సుపుత్ర దారః సుతరాముదారో
నర్మఃసదాచారరతోఽతి ధీరః ।
మిష్టన్నభుక్ సర్వగుణాభిరామో
విశ్వావసౌయస్య భవే త్ప్ర సూతిః ॥

మంచి శుభలక్షణములు. వీరిలో చూసి నేర్చుకునే ఎన్నో గొప్ప లక్షణాలు ఉంటాయి. అలాగే ఉదారస్వభావం ఎక్కువ. దానివల్లే మహా కష్టాలు. నచ్చని వారికంటే మంచి వారితో సత్ ప్రవర్తన కలిగిన వారితో మెలగటం వల్ల వీరికి పద్మనిధులు లభిస్తాయి. వారి లక్షణముల వల్ల వచ్చిన కీర్తిని చూసి ఓర్వలేని వారిని గుర్తించకపోతే కష్టాలే.

పరాభవ సంవత్సర జాతకులు

ధనస్య ధాన్యస్యచనైవ కించిత్
సుసంగ్రహోఽత్యన్త కఠోరవాక్యం: ।
ఆచారహీనత్వ శఠత్వయుక్తః
పరాభవో యస్యభవే త్ప్రసూతిః ॥

ధనధాన్యములకు లోటు ఉండదు. కోప, కఠిన మనస్తత్వం. భగవంతుని ఆరాధనను నిత్యం చెయ్యటం ద్వారా మంచి ఫలితాలను పొందుతారు. కఠిన స్వభావం, కోప తత్వం తగ్గించుకుంటే పద్మ, మహాపద్మనిధుల మహాసుఖాలు వారికీ, వారి వారికి.

ప్లవంగనామ సంవత్సర జాతకులు

భవేదలం చంచల చిత్తవృత్తిర్న
స్యాత్ప్రవృత్తఃఖిలు సాదం కార్యే ।
ధూర్తఃసదాచారవిబార హీనం:
ప్లవంగజోనైమనుజఃకృశాంగః ॥

చాలా మంచి ఆలోచన చేస్తారు. చేస్తే తిరుగుండదు. పక్కవారి ఆలోచనను స్వీకరించక తమ ఆలోచనను ఆచరణలో పెడితే సత్ఫలితాలను ఇస్తుంది. మంచి కార్యాల పట్ల ఆసక్తి కలవారై ఉంటారు. వీరికి సుఖాలు ఎంత మోతాదులో వస్తాయో, కష్టాలు అంతే మోతాదులో వస్తాయి. రెండింటి సమయంలో దైవాన్ని నమ్ముకుంటే నవనిధులలో కష్టాలని తెచ్చే కచ్ఛపనిధిని సునాయాసంగా గట్టెక్కగలరు.

కీలక సంవత్సర సంజాతులు

రూపుణ మధ్యఃప్రియ వాక్
దయాళుర్జలాభిలాషే త్వనువేలమేవ ।
స్థూలాంఘిసన్మావిరలం నలీయాన్
కిలారికోలః కీలకే ప్రసూతః ॥

పక్కవారిని బాధపెట్టని మనస్తత్వం. వారు బాధపడినా పరులని బాధపెట్టరు. జల సంబంధమైన అభిషేకాలును భగవంతునికి చేయిస్తే మంచి ఫలితాలు కలుగుతాయి. దయాగుణం మితిమీరటం వల్ల కష్టాలు. శత్రువులైనా కోపంతో వీరి వద్దకు వస్తే మిత్రులవుతారు. చూడటానికి సామాన్యంగా వుంటారు. పైకి కనిపించరు. అందువల్లే వీరికి సమస్యలు తక్కువ. నీలనిధి వీరిని అంటిపెట్టుకునే ఉంటుంది.

సౌమ్య నామ సంజాతులు

పండితోహిధనవాన్ బహుభోగీ
దేవతా విధరుబిః శుభిరుబ్జైః ।
సాత్వికః కృశకలే వరయష్టిః
సౌమ్యవత్సర భవ్రో హినరః స్యాత్॥

పదిమందితో సఖ్యత వల్ల వీరికి ఎనలేని ఉపయోగాలు. మంచి పాండిత్య అభిలాష కలవారు. ధనం విషయంలో లోటు ఉండదు. భోగభాగ్యములన్న మహా ఆసక్తి. అవి మితిమీరి లేక్కలేకపోతే ఆరునిధులు తెచ్చే కష్టాలు తప్పవు. కానీ అంత త్వరగా ఐశ్వర్యం వీరి నుంచి దూరం అవదు. వీరి దైవభక్తే వీర్ని కాపాడుతుంది.

సాధారణ సంవత్సర జాతకులు

ఇతస్తతః సంచలనానురక్తో ।
లిపిక్రియా యాంకుశలో వివేకే।
క్రోధీశుచిర్భోగనివృత్రచేతాః
ప్రాణీలే సాధారణజః ప్రణీతం ॥

ఎంతవున్నా ఒదిగే వుంటారు. ప్రయాణాలన్న బహు ఆసక్తి. వివేకవంతమైన మనస్తత్వము. క్రోధం వల్ల తేడా వస్తుంది. కోపక్రోధాలు తగ్గించుకుంటే ధనం వృద్ధి అవుతుంది. అందరితో మైత్రి వీరికి మంచిది. తెల్లవారుజామున గుడికెళ్ళటం వీరికి చాలా మంచిది. పద్మనిధి లాభం... సుఖం.

విరోధి కృన్నామ సంవత్సర జాతకులు

మహేశ్వరారధన తత్పరః
స్యాత్క్రోధీః విరోధీసతతః బహునామ్ ।
పరాంగుమ్ముఖస్తాతవచస్యతేవ
విరోధకృన్నామ్ని చయస్మజన్మ ॥

మహా భక్తి తత్వము కలిగి ఉంటారు. అయితే ఆ ఫలం కోపం, మూర్ఖత్వ స్వభావాల వల్ల నీరు కారిపోతుంది. కోపం వస్తే పెద్దా, చిన్నా తేడా ఉండదు. పెద్దల మాటలు విని, పెద్దల ఆశీర్వాదాన్ని పొందితే మంచిది. తల్లి, తండ్రి దీవెనలు వీరికి బాగా ధనాన్ని, శక్తినీ ఇస్తాయి. అవే సుఖాలనిచ్చే నిధులుగా వీరిని దరిచేరతాయి. కుటుంబంలోని వారి మాటలు వినటం వల్ల శుభాలు. పక్కవారి మాటలు విని ముందుకెళితే కష్టాలే. ముఖ్యంగా గుమ్మడి పులుసంత కమ్మతా ఎవరైనా మాటలు చెబుతుంటే ఆలోచించకపోతే కష్టాలే.

పరీధావీ నామ సంవత్సర జాతకులు

విద్వాన్సుశీలశ్చకళా ప్రవీణాః
సుధీశ్చమాన్యోవసుధాధిపానామ్ ।
వ్యాపార సంప్రాప్తమహాప్రతిష్ఠః
పుమాన్ భవేద్వై పరిధారిజన్మః ॥

ఆత్మాభిమానం ఎక్కువ. సొంత వ్యాపారం వైపే మొగ్గు చూపుతారు. దీని వల్ల మంచే జరుగుతుంది. నెమ్మదిగా ఆలోచించే ఏ పనినైనా చేసే మనస్తత్వం ఉంటుంది వీరికి. దూకుడుగా ఉండరు. ఒక్కోసారి ఇదే వారికి సమస్యలను తెచ్చిపెడుతుంది. సాహసంతో ఉంటారు. నేర్పుగా ఉండటం వల్ల మహా పద్మనిధి ద్వారా కలిగే ధనం కుప్పలు తెప్పలుగా వచ్చిపడుతుంది. సత్ప్రవర్తన మీరితే మహాకష్టాలే.

ప్రమాదీ నామసంవత్సర జాతకులు

దుష్టోఽభిమానీ కలహానురక్తో
లుబ్ధః కుటుంబాభిరతశ్చ దీనః ।
స్యాదల్ప దీర్ఘహిత కర్మకర్తా
ప్రమాదిజన్మామనుజః ప్రమాదీ ॥

కుటుంబమన్న అపరిమిత ప్రేమాభిమానాలు. వీరి ఆలోచనలు కొంచెం విపరీతంగా ఉంటాయి. కోప స్వభావం వల్ల కష్టాలు. జాలి, దయలు ఎక్కువే. ఏ రోజుకారోజు, ఏ నెలకి ఆ నెలన్నట్టు వ్యాపార ఆలోచనలు చెయ్యకుండా శాశ్వత ఆలోచన చెయ్యటం వల్ల నీలనిధి ద్వారా కలిగే ధన సంపదలు వృద్ధి అవుతాయి.

ఆనందనామ సంవత్సర ఫలం

స్యాద్ భూరిదారశ్చతురోకి తిదక్షః
శశ్వత్సుతానంద భవప్రపూర్ణః ।
ప్రాజ్ఞః కృతజ్ఞః సుతరాం
వినీతోఽప్యానానందజాతో మనుజోవదాన్య ॥

భార్య వల్ల అపార సుఖ సంతోషాలు. భర్త వల్ల అపరితమైన ప్రేమను పొందుతారు. వీరికి కృతజ్ఞతా భావం ఎక్కువ. చిన్న సహాయం పొందినా వారికి చాలా చెయ్యాలనుకుంటారు. తమ చుట్టూ ఉన్న వారు ఆనందంగా సుఖంగా వుండాలని కోరుకుంటారు. ధర్మంగా వుంటారు. లౌక్యం తెలీదు. దాని వల్లే ఊహించని కష్టాలు. కాస్త చుట్టూ గమనించి అడుగులు వేస్తే రావాల్సిన కచ్ఛపనిధి కష్టాలు దూరం నుంచే పోతాయి.

రాక్షసనామ సంవత్సరజాతకులు

క్రూరస్త్వకర్మాకలహానురక్తః
సంత్యక్త సద్ధర్మ విచారసారః ।
దయావిహీనశ్చ ససాహసోఽపి
భవేన్నరోరాక్షస జాతజన్మా ॥

సాహస ప్రవృత్తి బాగా ఎక్కువ. తేడా వస్తే వీరంత వారు లేరు. తట్టుకోవడం కష్టం. చెడు నడత, చెడు కార్యాల గలవారితో సన్నిహితం, స్నేహం వల్ల కుందనిధి వచ్చి చేరి వీరి కొంప ముంచుతుంది. సత్‌సాంగత్యమే వీరికి రక్ష... సుఖం... ధనం.

నలనామ సంవత్సర జాతకులు

సద్బుద్ధిశాలీ జలసస్య సంపత్
వస్యాను వృత్తౌకుశలః సుశీలః ।
స్యాద్యదల్పవితో బహుపాలకశ్చ
జాతో నలాబ్దే చపలో మనుష్యః ॥

ధనం విషయంలో ఎలా వున్నా రాజసానికి ఢోకా ఉండదు. 'ఆఁ' అంటే పదిమంది వస్తారు. వీరిలో పనిచేయించుకునే నేర్పరితం వుంది. మంచి చెయ్యాలనే చూస్తారు. సద్బుద్ధితో మెలుగుతారు. ధనం విషయంలో ఇసుకలా నిత్యం ధనం పోతుంటుంది. దాన్ని నియంత్రిస్తే మంచి జరుగుతుంది. నీలనిధి తెచ్చే సుఖాలు, ప్రశాంతత చేకూరుతాయని భావం.

పింగళనామ సంవత్సర జాతకులు

పింగేక్షణో గర్హిత కర్మకర్తా
స్యాదుద్వతశ్చంచలవైభవాఢ్యః ।
త్యాగీ శఠోత్యనకఠోరవాక్యో
జాతోనరఃపింగళనామధేయే ॥

మొదట అనుకున్న పనిని చెయ్యటమే ఎప్పుడూ కలసి వస్తుంది. ఏదో ఆలోచనలతో వాళ్ళు చెప్పారు. వీళ్ళు సాధించారని నిర్ణయాన్ని మార్చుకోవటం వల్లే అపజయాలు. కోప స్వభావం తగ్గించుకోవాలి. ఎదుటవారిని కష్టపెట్టకుండా మాట్లాడటం వల్ల వీరికి ధన సుఖాలు వస్తాయి. లౌక్యంతో మెలగటం వల్ల సుఖాలనిచ్చే నిధులు స్వంతం అవుతాయి. ముక్కుసూటి తత్త్వం వీరికి సరిపడదు.



కాళయుక్తి నామ సంవత్సర జాతకులు

అనల్ప జల్పప్రియతాము పేత
స్త్వసాధు బుద్ధిర్విధినావియుక్తః ।
కిలప్రసంగే కిలకాలరూపే యః
కాతయుక్తప్రభః కృశాంగః ॥

అనుకున్నది చేద్దామనుకుంటారు. ఆలస్యం చేయటం, అసలు చెయ్యకపోవటం వల్లే కష్టాలు. చుట్టూ ఉండే వారి మాటలు వీరిపై బాగా ప్రభావం చూపిస్తాయి. తేడా రాగానే ఉగ్రస్వరూపులవుతారు. దాంతో సమస్యలు. మంచి చెడులు విశ్లేషించుకుని నిర్ణయం తీసుకుని అనుకున్న దారిలో ముందుకెళితే పద్మనిధి వల్ల కలిగే మంచి ఫలితాలు కలుగుతాయి.

సిద్ధార్థీ నామ సంవత్సర జాతకులు

ఉదారచేతా విలసత్ప్రసాదో
రణాంగణేప్రాప్తయశాః సువేషః ।
నరేంద్రమంత్రి బహుపూజితార్థీ
సిద్ధార్థిజాతో మనుజైఃసమర్థైః॥

వీరిని పక్కనుంచుకుంటే వారికి మహా భోగములే. ఎంతటి సమస్యనైనా పారద్రోలే తెలివితేటలు. ఎత్తువేశారంటే విజయమే. ఉన్నా లేకపోయినా శోభాయమానంగా వుంటారు. వీరు ఎక్కడ ఉంటే అక్కడ కళ ఉట్టి పడుతుంది. తన సంగతి కూడా ఆలోచించుకుంటేనే వీరికి శాశ్వత సుఖాలు. అందరి మధ్య గౌరవమర్యాదలు ఉంటాయి. కొన్నిసార్లయినా సొంత లాభం చూసుకోకపోతే కుందనిధి కష్టాలు దరిచేరతాయి.

రౌద్రి నామ సంవత్సర జాతకులు

భయంకరః పాలయితా పాశూనాం
శాశ్వత్సరీవాద పరోஉతి ధూర్తః
జాతాపకీర్తిః ఖిలచిత్తవృత్తిః
నరోతిశౌద్రఃఖలు రౌద్రజన్మా ॥

వీరికి కోప, అసహనాలు ఎక్కువ. నిత్యపూజ వల్ల ఎంతో స్వాంతన చేకూర్చుకోవచ్చు. దూకుడు స్వభావం, జంతుప్రేమ అధికం. ఏ విషయంలోనైనా అపకీర్తి తెచ్చుకోకుండా అడుగులు వేస్తే వీరికి ఎదురుండదు. ముఖ్యంగా ప్రశాంతతని, మంచి అలవాట్లు గలవారిని దగ్గరుంచుకుంటే పద్మ, నీలనిధుల ద్వారా సుఖ ప్రాప్తి, ధనం ప్రాప్తి అని అర్థం.

దుర్మతి నామ సంవత్సర ఫలము

స్వవాక్యనిర్వాహమహాభిమానః
ప్రసన్నతాహీనతరోనరఃస్యాత్।
కామీ ప్రకారం దురితవృత్తిః
యః దుర్మతి వర్షజాతః ॥

కామక్రోధాలెక్కువ. తన మాటలే అందరూ వినాలనే తత్వము. చెడు సావాసం చేస్తే వచ్చే కష్టాల నుంచి ఫాలాక్షుడు కూడా రక్షించలేడు. నీలనిధి, పద్మనిధులు కూడా కరిగిపోతాయి. కుచేలుడు అవ్వాల్సి వస్తుంది. రక్షించటానికి, ఆదరించటానికి శ్రీకృష్ణుడి లాంటి స్నేహితులు లేని కలికాలం ఇది. ముప్పూటలా తినేవాళ్ళతో అనగా పనితక్కువ, ఎక్కువ సుఖాలను అనుభవించే వారితో పరిచయం సాన్నిహిత్యం ధననష్టాన్ని తెస్తుంది.

దుందుభి సంవత్సర ఫలము

నిత్యం నరేంద్రార్పిత గౌరవః
స్యాద్గణాశద భూహమసమన్వితశ్చ
తౌర్యత్రిక ప్రీతికరతేవ
జ్యాతశ్చేన్మానవోదుందుభినామ ధేయ

కీర్తి కండూతి ఎక్కువ. ఆ దిశగానే కార్యాలు చెయ్యాలన్న మనస్తత్వం ఉంటుంది. యజ్ఞయాగాదులు అన్న ఆసక్తి. చెయ్యాలనే తలంపు. దాన్ని ఆచరణలో పెడితే మహా యోగం. ప్రశంసలకి లొంగటం వల్లే ఇబ్బందులు, కష్టాలు. కొంచెం జాగ్రత్తగా ఉంటే మహాపద్మని తెచ్చే ఐశ్వర్యానికి లోటు ఉండదు. సమస్యలు దరిచేరవు. పనసకాయని కొన్న రోజు పెద్దలకి తద్దినం అనే మనస్తత్వం గల స్వార్థపరునికి దూరంగా ఉండండి.

రుధిరోద్గారీ సంవత్సర జాతకులు

ఆరక్తా క్షఃక్వచిదపి మహాక్షామలాధ్యామ యానాం
ప్రాదుర్భావాదలిక్సశతనుర్జాయతేఽత్యన్తరోషః ।
పాదద్వన్ద్వే భవతికునఖో హస్తయుగ్మే ధవాస్యా
శాస్త్రాద్ దుఃఖం వ్రజతి రుధిరోద్గారి జన్మామనుష్యః ॥

చక్కటి శుభ్రతతో ఉంటారు. పదిమందితో మంచి అనిపించుకోవటం ద్వారా మంచి ఉన్నతి కలుగుతుంది. పక్కవారి మాటల వల్ల చెడు నడతవైపు, చెడు కార్యాల వైపు వెళితే అన్నీ కష్టాలే. మహాపద్మనిధి కూడా కచ్ఛప నిధి అయి కష్టాలనీ, చికాకులనీ తెచ్చిపెడుతుంది.

రక్తాక్షినామ సంవత్సర ఫలము

ఆచార ధర్మభిరతో నితాతమ్
మనోభవోత్కర్షతరోనరః స్యాత్
అన్యాధికత్వం సహితేన
కించద్రక్తాక్షిజాతోక్షిరుజాన్వితశ్చ ॥

ధర్మకార్యాల్లో పాలుపంచుకోవటానికి సిద్ధహస్తులు. వంశ ఆచారాలు, సాంప్రదాయాలు పాటిస్తే నీలనిధి అందుతుంది. రోజూ భగవద్ధ్యానం చెయ్యటం ద్వారా చాలా మంచి జరుగుతుంది. ఎదుటి వారి ఆధికృత విషయంలో విజ్ఞత లేకపోతే అనగా చూసీ చూడనట్టుగా వుండకపోతే కోరి కష్టాలు తెచ్చుకున్నట్టే. మౌనంతో, సౌమ్యంతో ఎంతో స్థాయి ఎదగగలరని భావం.

క్రోధన నామ సంవత్సర జాతకులు

స్యాదన్తరాయో హిరస్యకార్యే
తమోగుణాధిక్యభయంకరాశ్చ ।
పరస్యవృద్ధిం ప్రహరే త్ర్వకామం
యోహాయనే క్రోధన నామ్ని జాతః ॥

తామస గుణం ప్రధానంగా వుంటుంది. పక్కవారి విషయాల పట్ల ఆసక్తి వారిని ఎదగనీయకుండా చేస్తుంది. వారికి ఎదుటవారికి మంచి చేస్తే మంచి, చెడు చేస్తే చెడు తిరిగి వస్తుంది. కాన శాంత చిత్తులై వుండి సరైన ఆలోచనతో అడుగు వేయటం వల్ల నీలనిధి సుఖం దరిచేరుతుంది. ఆవకాయ పచ్చడి, గోంగూర మనవే అన్నట్టు ప్రతివాడ్ని మనవాడే అనుకుంటే గోతిలో పడ్డట్టే.

క్షయనామ సంవత్సర ఫలము

ఉపార్జితార్థవ్యయకృన్నితాంతం
సేవారతో నిష్ఠం, రచిత్తవృత్తిః ।
సత్కర్మమార్గేల్పమనః ప్రవృత్తిః
క్షయాభిధానే జననంహియస్య॥

వీరికి పెద్దలిచ్చిన ధనంకన్నా స్వంతంగా సంపాదించిన ధనమే మిగులుతుంది. అసహనం ఎక్కువ. ఎవరికైనా సమస్య వస్తే తనకే వచ్చినట్టుగా తిరుగుతారు వారితో. అంత చేసినా వీరికి గుర్తింపు ఉండదు. గుర్తించే వారితోనూ, తనని అర్థం చేసుకునే వారితో మెలగటం వల్ల వీరికి సుఖాలనిచ్చే నిధులు స్వంతం అవుతాయి.

ఏకాదశీతిథి సంభవులు

దేవద్విజాబాన్నృత దానశీలః
సునిర్మలాంతః కరణః ప్రవీణః ।
పుణ్యైకచిత్తోత్తమ కర్మకృత్
స్యాదేకదశీజో మనుజః ప్రసన్నః ॥

ఈ తిథినాడు జన్మించిన వారు సుఖంగా వుంటారు. వాళ్ళేమన్నా అంటే జరిగి తీరుతుంది. వీరితో శాపనార్థాలు పెట్టించుకోకుండా ఉండటం మంచిది. దానగుణంతో ప్రశాంతంగా ఉండాలనుకుంటారు. కోపం వచ్చినా, తేడా వచ్చినా తొణకకుండా వుంటే మంచి భవిష్యత్తు. జ్ఞానం తెలిసి వుంటుంది. ధర్మకార్యాయందు అసహనం, కోపం అదుపులో పెట్టుకుంటే నవనిధులలోని సుఖాలనిచ్చే నిధులు సొంతమై వీరికి జీవితంలో తిరుగుండదు.

అన్నం పెట్టే వాడికే ఎసరు పెట్టద్దు... కుందనిధి ప్రాప్తిస్తుంది

పూర్వము ఓ గురుకులంలో గురువు తన ప్రియ శిష్యుడికి సమస్త విద్యలు నేర్పించాడు. తనంతటి వాడిని చేశానని హాయగా బ్రతకమని చెప్పాడు. ఆ శిష్యుడు అహంతో గురువు గారికి సంబంధించిన జీవన ధనాన్ని కూడా పొందటానికి ప్రయత్నించాడు. దాంతో గురువు శిష్యుడి తాట తీసి..."ఓరి నికృష్టుడా..! ఎంత విద్యనేర్పినా నాకంటూ ఒకటి ఉంచుకున్నానురా... అది నా కోసం.. నా కుటుంబం కోసమని" చెప్పాడు. కాన అన్నం తినే దారి చూపించిన వారి మీదకు వెళితే ఆ శిష్యుడికి పట్టిన గతే పడుతుంది. చివరికి నవనిధుల్లో రాకూడని కుంద మరియు కచ్ఛప నిధులను పొంది దుర్భర జీవితాన్ని పొందాల్సి వస్తుంది.

ప్రతి గొడవా మహాపద్మనిధికే ముడి పడి వుంటుంది

చిన్న గొడవ.. చిన్న వర్షం పెనుతుఫానుగా మారదు. కానీ చిన్న గొడవని మహా భీకర యుద్ధానికి తెర తీసేలా చేస్తారు చుట్టూ ఉండే వాళ్ళు. కేవలం ఎవరి స్వార్థం వారిది. గొడవ ప్రారంభమయితే ఆదిలోనే తుంచెయ్యండి. వీలు కాకపోతే వదిలెయ్యండి. అస్సలు ఆ విషయం మాట్లాడొద్దు. వైరానికి పోకపోయినా పర్వాలేదు. పెరగకుండా చూసుకోండి. పెంచే వారికి అవకాశం ఇవ్వకండి. శ్రీమహాభారతంలో జూదం తర్వాత అటూ ఇటూ, ఆ మాటా, ఈ మాటా ప్రవహించకుండా ఉండి ఉంటే భారతం యుద్ధం దాకా వెళ్ళి ఉండేది కాదు. తమ్ముడు తమ్ముడే, పేకాట పేకాటే.. అన్న సామెతలో మహా రహస్యం దాగి వుంది. గొడవకి కారణమైన ఇద్దర్నీ వంచించో, రెచ్చగొట్టో పబ్బం గడుపుకునే వారే ఎక్కువ. గొడవ పడిన ఇద్దరికీ కష్టాలనిచ్చే మిశ్రనిధి, ముకుందనిధులు, మధ్యలో వారికే నీల, పద్మనిధులు కల్గుతాయి. కానీ అవి తాత్కాలికంగానే వరిస్తాయి.

మిశ్రనిధి నుంచి మహాపద్మనిధికి సాగండి

ధనం, పరువు పోయాయని కృంగిపోవద్దు. ప్రశాంత చిత్తులవ్వండి. మహాత్ములు, మహాపురుషులు, పురాణ పురుషులు అవసరం లేదు. మీ చుట్టూ ఎంతో మందిని కదిలించి చూడండి. వాళ్ళెంత కింది స్థాయికి వెళ్ళి మళ్ళీ ఎలా ఎదిగారో. అన్నీ పోయాయని కృంగిపోతే ఇక సాధించలేమనుకునే ఆశ వదిలేయద్దు. ధనం పోవటం ఎంత వేగంగా పోతుందో, వచ్చేటప్పుడు కూడా రెట్టింపు వేగంగా వస్తుంది. దెబ్బ తగిలిన తర్వాత మళ్ళీ పుంజుకున్న తర్వాత వచ్చే ధనం లెక్కలు వెయ్యటానికి కూడా సమయం ఉండదు. మనసుని, గృహాన్ని, పరిసరాలని ప్రక్షాళణం చెయ్యటానికి మీ శ్రీమతి చేత శ్రీలలితా సహస్రనామాన్ని చదివించండి. చదివేటప్పుడు పసుపు, కుంకుమ కలిపిన నీటిని దగ్గర ఉంచుకుని పారాయణం చేయండి. పారాయణం పూర్తి అయిన తర్వాత నీటిని గృహంలో, పరిసరాల్లో చల్లిమనండి. దోషాలు పోతాయి.

ఆడపిల్ల పెళ్ళికి.. అడ్డంకులు,సమస్యలు పోవాలంటే మహాపద్మనిధిని పొందినవాడు రావాలంటే

దోషాలూ, పాపాలూ తెలిసీ తెలియక, ఇంకా అహంతోనూ మన ఆడవారు కాదుగా అని నోటికిష్టం వచ్చినట్టు మాట్లాడటం ద్వారా గృహంలో వివాహ కార్య దోషం ఏర్పడుతుంది. వివాహం ఆలస్యం అవుతుందంటే అష్టమినాడు ఉపవాసం ఉండి శ్రీకృష్ణునికి బెల్లం, అటుకులు, వడపప్పు, పాయసాలను నైవేద్యంగా పెట్టి పూజించి, విష్ణు ఆలయంలో పొర్లు దండాలు చెయ్యాలి. అలా పొర్లి దండాలు చెయ్యటం వలన శరీరంలోని మలినాలు, దోషాలు సమసిపోతాయి. అందుకే మన పూర్వీకులు పొర్లి దండాలు పెడతామని మొక్కించి చేయించేవారు. పొర్లు దండాలు చెయ్యటం వల్ల శరీరం ఆరోగ్యవంతమవుతుంది, ప్రకాశవంతమవుతుందని, తేజస్సు కలుగుతుందని ఆయుర్వేద శాస్త్రం కూడా శెలవిస్తోంది. పొర్లి దండాలు చెయ్యటం వల్ల ఓర్పు కలుగుతుంది. నేర్పు కలుగుతుంది. ఏ సమస్యనైనా ఎదుర్కొనే ఆలోచన ఆ శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికిచ్చినట్టు మనకీ కలిగిస్తాడు. గృహంలో రెండు నిమిషాలు చేసి చూడండి. అందులోని అమృతం అవగతమవుతుంది. అదే తడి బట్టలతో భక్తితో తెల్లవారుజామున, సుప్రభాత సమయంలో చేస్తే... అది అనుభవించాలే కాని చెప్తే తెలియదు. తన్మయం చెందాలి.. శరీరంలోని ప్రతి అణువణువు పులకరించాలి. ప్రక్షాళనమవ్వాలి.

ఇంకా ఆడపిల్లలు బరువు తగ్గటమే కాకుండా నెలకు రెండు సార్లయినా ఈ పొర్లి దండాలు పెట్టడం వలన శరీరంలో తేజస్సు, ఏకాగ్రతలతో పాటు సాత్వికమైన ఆలోచనలు కలిగి ఆందోళన దరి చేరదు. శరీరంలో ఈ విధమైన మార్పులు రావటం జరుగుతుంది. వీలయినంత వరకు కాలికి చెప్పులు లేకుండా దేవాలయానికి వెళ్ళండి. చలికాలం అయితే వద్దు. ఈశ్వరుని కృప వలన నవనిధులకి అధిపతి అయిన వాడే వరిస్తాడు.

మౌనవ్రతం ఆయుష్షును పెంచుతుంది

డెబ్బయి దశకంలో కూడా పరిపూర్ణ యవ్వనవంతుడిగా వుండాలంటే మౌనవ్రతం చెయ్యండి. ఉదయం లేవగానే ఎంత సమయం వరకు చెయ్యగలుగుతారో అంతవరకు సమయపాలన పెట్టుకుని చెయ్యండి. శరీరంలోని దోషాలు పోతాయి. ఆయుష్షు, యవ్వనం పెరుగుతుంది. మహా మహా యజ్ఞాలు నిర్వహించే వారు సహితం తమవంతు యజ్ఞంగా మౌనవ్రత యజ్ఞాన్ని నిత్యం చేస్తుంటారు. మౌనవ్రత ఫలం యజ్ఞ సమానమే.

సుఖాలు కావాలంటే.. మహాపద్మనిధి కావాలంటే పని చెయ్యాల్సిందే

కోరికలు తీర్చుకోలేని జీవితం మానవ జీవితమే కాదు. ధనం దేనికైనా ముఖ్యం. భగవంతుడ్ని సేవించాలన్నా ధనం కావాలి. అమర్‌నాథ్ వెళ్ళి మంచు లింగాన్ని చూడాలన్నా, మానస సరోవరంలో స్నానం చెయ్యాలన్నా, సకల దోషాలు పోవాలన్నా, సంతానం కలగాలన్నా, పిల్లల చదువులకైనా, భార్య నగలకైనా, మీ విలాసాలకైనా, హిమాలయాల పైనుంచి చూడాలన్నా, పద్మనిధిని పొందాలన్నా దేనికైనా ధనం కావాలి. ఆ ధనం పని చెయ్యటం ద్వారానే వస్తుంది.

- రోజూ మూడు గంటలు పనిచేస్తే మీకూ, మీ కుటుంబానికి భోజనం దొరుకుతుంది.
- రోజూ ఆరుగంటలు పని చెయ్యటం ద్వారా మంచి వసతి, నాణ్యమైన ఆహారం దొరుకుతుంది.
- రోజూ తొమ్మిది గంటలు పని చెయ్యటం ద్వారా వారానికి ఒక్కరోజు విలాసంగా గడపగలరు.
- రోజుకి పన్నెండు గంటలు పని చెయ్యటం ద్వారా భార్యకి నగలు, ఇల్లు నిర్మించుకోవచ్చు.
- రోజుకి పదిహేను గంటలు (ఎదిగేవారకు) చెయ్యగలిగితే నగలు, కీర్తి, రాజసం లభిస్తాయి.

మీరెంతపని చేస్తున్నారు అని మీరే లెక్క వేసుకోకుండా గెలవాలంటే పరుగు తియ్యాల్సిందే.

సంపాదన గురించి శ్రీభగవద్గీత

సంపాదించాలి.. ముఖ్యంగా ధనం. ధనం సంపాదిస్తేనే మిత్రులు, హితులు, బంధువులు, సుఖాలు, భోగాలు... లేదంటే మీ ఇంట్లోనే మీరు పరాయి వారవుతారు.

సర్వకార్య సిద్ధి మంత్రము

మూలమంత్రము : ఓం హ్రీం సకల కార్యసిద్ధికరాయ శ్రీ వర్ధమానాయనమః.

విధానము : ఈ మంత్రమును ప్రతినిత్యము ఉదయము నూట ఎనిమిదిసార్లు, సాయంత్రం నూట ఎనిమిదిసార్లు జపించుట వల్ల ధనము, కీర్తి కలుగును.

త్రిఫల వృక్ష ప్రదక్షిణ చెయ్యండి.. పద్మ, నీలనిధులు లభిస్తాయి

రావి, వేప, మేడి మూడు కలిపి వున్న వృక్షమే త్రిఫల వృక్షం. స్వర్గానికి దారి ఆ వృక్షం ఆకుల నుంచి వుంటుంది. ఆ వృక్షానికి ప్రదక్షిణం మూడుసార్లు చేసి ఆ వృక్షనీడలో దానం చెయ్యండి. పరమేశ్వరుడ్ని జ్ఞాన చక్రం వద్ద నిలిపి నిఠారుగా వెన్నెముకను వుంచి ఒత్తిడి లేకుండా కనులు మూసుకుని తపస్సు ముద్ర వేసుకుని ధ్యానం చెయ్యండి. మనసులోని కోరికను ఆజ్ఞాచక్రం వద్ద నిలిపి వృక్షం వద్ద దృఢ మనస్సుతో స్మరించకోండి. మీ కోరిక స్వర్గానికి చేరుతుంది. శుభం చేకూరుతుంది. పద్మనిధి, నీలనిధులైనా సరే అందుతాయి.

ఓడిపోయారని తెలిసింది నీ ఒక్కడికే...
ఇంకా మహాపద్మనిధి నీ వద్దే ఉంది

ఏదో జరిగిందని, జరగబోతుందని భయభీతులకు లోనయితే ఓటమి శరీరాన్ని ఆవహిస్తుంది. ఓడిపాయాయని తెలిసేది నీ వక్కడికే. చుట్టూ ఎవరికి తెలీదు. అందరికీ తెలిసిందని, ఎవరూ సహకరించటం లేదని అనుకుంటారు. అంతా భ్రమ... బాగుంటే చూసి ఏడ్చే లోకం... చెడిపోతే అందరూ ఏడ్వదు. మంచివారు కూడా ఉంటారు. లేకపోతే ఈ భూమి శూన్యంలో తిరగదు. నిలవదు. ఒకటే గుర్తుపెట్టుకోండి. గాలి, నీరు ఆకాశం, అగ్ని, భూమి తోడున్నాయి. ఆ అయిదు సహకరించపోయినిప్పుడే అసలు సిసలు ఓటమి. మరణం మాత్రమే ఓటమి. గెలిచిన వారంతా, కాలర్ ఎగరేసిన వారంతా ఒకప్పుడు దుర్భరంగా ఓడిపోయిన వారే. ఓడిపోతే మొదట చెయ్యాల్సింది.. తెల్లవారు జామునే లేచి పనులన్నీ ముగించుకుని దేవాలయాన్ని దర్శించండి. ఆ భగవంతుడే దారి ఏర్పరుస్తాడు. ఎప్పుడైనా సరే ఒక్కటే గుర్తుపెట్టుకోండి. ఓటమి తాలూకు ప్రభావం మీరు ధరించే దుస్తులు మీద, మీ ముఖం మీద కనపడకూడదు. కనపడిందా.. కుమ్మేస్తుందీ లోకం. కచ్ఛప నిధి ద్వారా ధనం సంపాదించిన వారు, నాశనం అయిన వారు కూడా దగ్గరకి రానీయరు.

డబ్బులెక్కువిస్తే నిర్దాక్షిణ్యంగా వెనక్కి ఇచ్చేయండి
ఆ ఒక్క విషయమే మిమ్మల్ని నీలనిధికి వారసుడిగా చేస్తుంది

వ్యాపారసంస్థల్లో అధిక జీతం ఇచ్చేవారిని నిరంతరం యాజమాన్యం పరిశీలిస్తుంటుంది. వారికి కావాల్సింది నమ్మకం. ఆ తర్వాత మీ పనితనం. ఒక్కోసారి కావాలని ధనం ఎక్కువిస్తుంటారు. అది బైటకెళ్ళి చూసుకొని ఎక్కువిచ్చారని కక్కుర్తి పడి తిరిగి ఇవ్వకపోతే అసలుకే ప్రమాదం. కష్టపడి పని చేస్తే వచ్చేది వంద. పనితనం చూపిస్తే వచ్చేది రెండు వందలు. అదే రెంటితో పాటు నమ్మకం కూడా చూపిస్తే వచ్చేది వెయ్యి.

కచ్ఛప నిధి దరిద్రం పోగొట్టే దేవతార్చన

గృహస్థ ధర్మంగా అతిథి భోజనం పెట్టడం గృహస్థ విధి. అలా కాకుండా మహాత్ములని దేవతార్చనికి పిలిచి కాళ్ళు కడుక్కోవటానికి నీళ్ళు ఇచ్చి ఆపై సంతృప్తిగా భోజనం పెట్టి ఆపై చేతులు, కాళ్ళు కడుక్కోవటానికి స్థలం చూపిస్తే గృహంలో దరిద్రం తీరుతుంది. చాలా మంది పదిమంది చేతులు ఇంటిలో కడుక్కుంటే మంచి జరుగుతుందంటారు. కానీ పదిమంది కాళ్ళు కడుక్కుంటే అని అసలు అర్థం. అలా దేవతార్చనకి పిలిచి పెట్టే భోజనం యజ్ఞం కన్నా గొప్ప పవిత్రతను ఇస్తుంది.

ఋణవిమోచన మహామంత్రము

మూలమంత్రము : క్షం ఆం హ్రీం క్రోం శ్రీం శ్రియై నమః మమా-లక్ష్మీం నాశయ నాశయ మామృణోత్తీర్ణం కురు కురు సంపదం వర్ధయ వర్ధయ స్వాహా.

విధానము : ఈ మంత్రమును యిరవై ఎనిమిదిసార్లు చొప్పున నలభై మూడురోజులు జపించి నలభై నాల్గవరోజున దర్భవేళ్ళు, మారేడు చెట్టు యొక్క ఆకులు, పువ్వులు, గింజలు, సమిధలు, వేపిళ్ళు, గంగసింధూరం ఈ వస్తువులన్నింటినీ సమభాగములుగా కలిపి చూర్ణించి, ఈ చూర్ణముతో మంచిగంధపు చెక్క పీటపైన పై లక్ష్మీ మంత్రమును వ్రాసి, పూజించవలెను. ప్రతినిత్యము పై మంత్రము చదువుతూ ఆవునేతితో హోమము చేయవలయును. నలభై ఐదవ రోజున పై మంత్రమునుచ్ఛరించుతూ ఆవునేతితో నూట ఎనిమిది పర్యాయములు హోమము చేయవలెను. దారిద్ర్యము తొలగిపోయి ధనము అభివృద్ధి చెందుతుంది. సమస్యలు తొలగిపోతాయి. మంచి ఆలోచన కలిగి శక్తివంతంగా పనిచేసి అనుకున్నది సాధిస్తారు.

ఓం శాంతి... శాంతి.. శాంతి. ప్రకృతి శాంతించుగాక.. పంచభూతాలు శాంతించుగాక. పక్కన తిరిగే నీచులు, నికృష్టుల బుద్ధి మారుగాక. స్నేహం పేరుతో నీచం చేసే వెధవలు ఇకనైనా మారుగాక. పక్కవాడిని వైట్‌కాలర్ నేరంతో కడుపు కొట్టి తన పెళ్ళాంబిడ్డలకి పెట్టేవాడి బుద్ధి మారుగాక. తన పక్కన తిరిగే వాడు ఎప్పుడూ అలాగే చేతులు కట్టుకుని ఉండాలని కోరుకునేవాడు మారుగాక. నమ్మినవాడికే ఎసరుపెట్టు వెధవలు మారుగాక.. పక్కనోడు ఏమైనా పర్వాలేదు అనే మనస్తత్వం గలవారు మారుగాక.

ఓం శాంతి... శాంతి.. శాంతి